# నేటి సాక్షి


తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

07.12.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 159 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana











వివరాలు 5వ పేజీలో..

- ఇసుంటోళ్లను.. ఎంతమందిని చూడలేదు! ఆఫ్టాల్ వీళ్లెంతరా?
- ఎందరో 'బిచ్చగాళ్ల'లో.. వీళ్లో 'కొత్త బిచ్చగాళ్లు' అంతే!
- ఎమ్మెల్యేలు, ఎంపీలు, మినిస్టర్లు, కమిషనర్లు, కలెక్టర్లే మన దగ్గర 'క్యూ' కడతారు!
- అధికారులు చెబితే మనం వినడం కాదు.. మనం చెబితే అధికారులు వినాలి!
- ఇవీ.. 'సీఎంఆర్ మాఫియా' తలపొగరు డైలాగులు
- రూ.1000 కోట్లలో రూపాయి తిరిగిచ్చే ప్రసక్తే లేదంట.!
- వానకు నానిపోయినై.. ఎలుకలు బుక్కినై.. రంగుమారినై.. మా దగ్గర ఎక్కడున్నై.. ఇదీ 'ఎగ్గొట్టె-ఎస్కేపింగ్' స్క్రిప్ట్ రెడీ!
- ఇక ఇంకెక్కడి 'సీఎంఆర్ బియ్యం బకాయిల రికవరీ? 'హాం-ఫట్టే.!

'వడ్డించే వాడు మనోడైతే.. ఏ మూలన కూర్చున్నా కడుపునిండా తినొచ్చటన్నది'.. పల్లెటూరి సామెత.! సరిగ్గా ఇలానే ఉంది.. 'బాయిల్డ్ రైస్ మిల్లర్ల' ప్రవర్తన. జగిత్యాల జిల్లాలోని రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి తిరిగి చెల్లించాల్సిన రూ.1000 కోట్ల 'సిఎంఆర్' బకాయిలను 'ఎగ్గొట్టేందుకు.. ఎస్కేపింగ్' స్క్రిప్ట్ రెడీ చేసుకుంటున్నారు.! తాము 'నొక్కేసిన' సొమ్మును తిరిగి ఇవ్వొద్దంటే.. తమను ముక్కుపిండి వసూలు చేసే అధికారులకూ కడుపునిండా 'మెక్కిస్తే'.? 'ఆ-బియ్యం' డబ్బులతో 'బిఎండబ్ల్యూ' కొనుక్కుని.. 'బినామీ'ల ఖాతాలకు మళ్లించే 'మాస్టర్ ప్లాన్' గీసేసుకున్నారు.! ప్రభుత్వ తప్పిదనాన్ని.. తమకు అనుకూలంగా మార్చుకుని సివిల్ సప్లై అధికారులను.. తనిఖీల పేరిట వచ్చే ఆఫీసర్లను.. స్థానిక నాయకులను.. ఎమ్మెల్యే.. ఎంపీ.. మినిస్టర్ లనూ 'మచ్చిక' చేసుకుని.. తాము 'నొక్కేసిన' డబ్బులతో.. 'పచ్చిక' కార్పెట్ వేసుకున్నారు.తమ బండారాన్ని బయటపెట్టకుండా కొందరు కీలకమనుకుంటున్న 'పాత్రికేయులనూ' కట్టప్పలనూ చేసేసుకున్నారు.! ఇక వారు ఆడింది ఆటగా పాడింది పాటగా మార్చేసుకున్నారు.! ఇదిగో ఇక్కడే తాము ప్రయాణిస్తున్న 'సీఎంఆర్-టైటానిక్'కు ఓ రంధ్రం పడి సముద్రంలో మునిగి'పోయినట్టు'.. ఇప్పుడు 'సీఎంఆర్-మాఫియా' పుట్టి కూడా త్వరలో మునిగిపోబోతుంది.! దీంతో నరనరాన 'డబ్బు పొగరు'.. 'అహంకారం' నింపుకున్న కొందరు 'రైస్ మిల్లర్లు' తమపై వార్తాకథనాలు రాస్తున్న జర్నలిస్టులపై నోరుపారేసుకుంటున్నట్టు తెలియవచ్చింది.!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)


---



## హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

- హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట

02



## పురుషుడిపై లైంగిక దాడి

- మత్తు మందు ఇచ్చి మహిళా అఘాయిత్యం
- మహారాష్ట్రలో ఘటన

02



## ఉగ్రవాదుల చెరలో భువనగిరి యువకుడు

- ఆఫ్రికాలోని మాలిలో ఘటన

02

---



# దోచుకున్నది చాలదా!

## మళ్లీ దోచుకుందామనా?

- గతంలో ఎవరినైనా దగ్గరకు రానిచ్చావా కేసీఆర్?
- ఇప్పుడేమో సర్పంచ్‌లు, వార్డు మెంబర్లపై ప్రేమ
- బీఆర్‌ఎస్‌కు అతి పెద్ద శత్రువు కేటీఆర్
- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ఎస్‌ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండకు నీరందిస్తాం
- దేవరకొండ సభలో సీఎం రేవంత్

"జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్‌ను బండకేసి కొట్టారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్‌ఎస్‌కు మీ కొడుకు కేటీఆరే గుదిబండ అని.. కేటీఆర్ ఉన్నంత కాలం బీఆర్‌ఎస్‌ను బొందపెడుతూనే ఉంటారని కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం అన్నారు. దేవరకొండ బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్.. ఇద్దరు సర్పంచులను, వార్డు మెంబర్లను కేసీఆర్ పిలిపించుకుని మాట్లాడారని.. గతంలో కేసీఆర్ ఎవరితోనైనా మాట్లాడేవారా అని ప్రశ్నించారు. మళ్లీ మనదే రాజ్యం అంటున్నారని, ఇప్పటిదాకా దోచుకున్నది చాలలేదా కెసిఆర్ అని విమర్శించారు. పదేళ్లలో గడీలు కట్టుకుని ప్రజలకు దూరంగా ఉన్నారని మండిపడ్డారు."

**నల్లగొండ, డిసెంబరు 6:** పదేళ్లలో గడీలు కట్టుకుని ప్రజలకు కేసీఆర్ దూరంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాప్రతినిధులకు కూడా అపాయింట్ మెంట్ ఇవ్వని కేసీఆర్.. ఇపుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను పిలిచి మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఒకప్పుడు కేసీఆర్ ఎంతో ఘనంగా బతికారని.. వాళ్ల ఎమ్మెల్యేలకు కూడా అపాయింట్ మెంట్ ఇచ్చేవాడు కాదన్నారు.. మంత్రులను గేట్ దగ్గరి నుంచే పంపించేవారని చెప్పారు. పదేండ్లలో కేసీఆర్ ఎవరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని.. ఇందిరమ్మ ఇండ్ల కోసం 22500 కోట్ల ఖర్చుచేస్తున్నామని తెలిపారు. 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వడంతో పేదల ఇంట్లో వెలుగులు నిండాయన్నారు. పేదవాళ్ల పట్ల కేసీఆర్‌కు అభిమానం లేదన్నారు.

మిగతా 2 లో



హైదరాబాద్‌లో ఇండియన్ సూపర్ క్రాస్ రేసింగ్ లీగ్ సీజన్ 2 ప్రారంభోత్సవ కార్యక్రమం జరగగా ఈ ఈవెంట్‌కి బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ హాజరయ్యారు. ఈ ఈవెంట్‌కి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయి సల్మాన్‌ఖాన్‌తో కూర్చొని వీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి - సల్మాన్‌ఖాన్‌తో ఉన్న ఫొటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

## రూ.1000 కోట్లతో ఓయూ అభివృద్ధి

- అధికారులతో సీఎం సమీక్ష

02

---

# భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్శిస్తాం
- 8న గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు



**హైదరాబాద్, డిసెంబరు 6:** గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్‌కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటి గంటకు గ్లోబల్ సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

మిగతా 2 లో

## సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా పంపిణీ!

- కీలక నిర్ణయం దిశగా తెలంగాణ ప్రభుత్వం!
- సాగు లెక్కల కోసం ప్రత్యేక యాప్ అభివృద్ధి



03



# హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

**హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట**

**హైదరాబాద్, డిసెంబర్ 6:** హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్‌ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను "గ్రీన్ సిటీ"గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్‌ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

# ఆదిలాబాద్ జిల్లాల కౌటాలలో పులి అడుగులు

**గుర్తించి అటవీ అధికారులకు సమాచారం**



**ఆదిలాబాద్, డిసెంబరు 6:** తెలంగాణ– మహారాష్ట్ర సరిహద్దులోని వార్ధా నదిలో పులి అడుగులను స్థానికులు గుర్తించారు. మండలంలోని తాటిపల్లి గ్రామ సమీపంలోని మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా ధరూర్ గ్రామ సమీపంలోని వార్ధ నదిలో పులి అడుగులను స్థానికులు గుర్తించి మహారాష్ట్ర అటవీ అధికారులకు సమాచారం అందించారు. మహారాష్ట్ర అటవీ అధికారులు పులి అడుగులను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేశారు. అడుగుల వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో స్పందించి కౌటాల సెక్షన్ అటవీ అధికారులు తులసీరాం, శ్రీదేవిలు వార్ధా నది పరిసరాలను పరిశీలించారు. తెలంగాణ వైపు పులి అడుగులు లేనప్పటికీ ప్రజలను అప్రమత్తం చేశారు. తాటిపల్లి గ్రామంలో చాటింపు వేయించారు.రైతులు చేన్లలో వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పులి అనవాళ్లు కనిపించినట్లయితే వెంటనే తమకు సమాచారం అందించాలని తెలిపారు.

# ఉగ్రవాదుల చెరలో భువనగిరి యువకుడు

**ఆఫ్రికాలోని మాలిలో ఘటన**

**హైదరాబాద్, డిసెంబర్ 6:** ఉపాధి కోసం ఆఫ్రికాలోని మాలి దేశానికి వెళ్లిన యాదాద్రి భువనగిరి జిల్లా యువకుడు ప్రవీణ్ ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. గత నెల 23న విధులు ముగించుకుని వస్తుండగా JNIM ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు కిడ్నాప్ చేశారు. దీంతో అతడి తల్లిదండ్రులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.ఉపాధి కోసం జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టిన ఊరును వదిలి విదేశాలకు వెళ్లిన ఓ యువకుడు ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా బండసోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడిని ఆఫ్రికాలో ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఆందోళనను సృష్టించింది. తమ బిడ్డ ఎలా ఉన్నాడోనని తల్లి మహేశ్వరి, తండ్రి జంగయ్య తల్లడిల్లుతున్నారు.వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన నల్లమాస జంగయ్య, మహేశ్వరి దంపతుల రెండో కుమారుడు ప్రవీణ్ ఉపాధి కోసం గతేడాది నవంబరులో ఒక బోర్‌వెల్ కంపెనీ తరఫున ఆఫ్రికాలోని మాలి దేశంలోని కోబ్రి ప్రాంతానికి వెళ్లారు. ఎంత పనిలో ఉన్నా.. ప్రవీణ్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల సమయంలో తప్పనిసరిగా తల్లిదండ్రులతో మాట్లాడేవాడు. గత నెల 22న చివరిసారిగా ఇంటికి కాల్ చేసిన ప్రవీణ్.. మరుసటి రోజు నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ప్రవీణ్ కిడ్నాప్ అయిన విషయాన్ని బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు డిసెంబర్ 4 అతని తల్లిదండ్రులకు ఫోన్ చేసి ధ్రువీకరించారు. గత నెల 23న ప్రవీణ్ విధులు ముగించుకుని తాను ఉంటున్న గది వద్దకు వెళ్తుండగా.. జేఎన్ఐఎం (JNIM) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు అతడిని కిడ్నాప్ చేశారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అంతకుముందు కూడా అదే ప్రాంతంలో ఆ సంస్థ కొంతమంది విదేశీయులను కిడ్నాప్ చేసినట్లు సమాచారం. ఈ ఘటన గురించి తెలుసుకున్న బండసోమారం గ్రామ ప్రజలు, ప్రవీణ్ కుటుంబ సభ్యులకు కన్నీటి పర్యంతమవుతున్నారు. అతని క్షేమం గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం ప్రవీణ్ ఆచూకీ కోసం బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు ఢిల్లీలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రవీణ్‌ను సురక్షితంగా విడిపించేందుకు భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ విజ్ఞప్తి చేస్తున్నారు. విదేశీ గడ్డపై ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్న తమ బిడ్డను త్వరగా స్వదేశానికి తీసుకురావాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటున్నారు.

# దోచుకున్నది చాలదా.. మళ్లీ దోచుకుందామనా?

**దేవరకొండ, డిసెంబరు 6:** గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే



రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం' అని సీఎం అన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయిన.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

**ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్**



**హైదరాబాద్, డిసెంబరు 6:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం ఏరియల్ వ్యూ ద్వారా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించారు. రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 వ తేదీల్లో రైజింగ్ గ్లోబల్ సమిట్ జరగనుంది. తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పెంచడమే లక్ష్యంగా ఈ సదస్సును తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటి గంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయి. మొత్తం 27 సెషన్లు ఉంటాయి. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయి. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుంది. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుంది. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుంది. డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ ప్రారంభం అవుతుంది. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది.

# రూ.1000 కోట్లతో ఓయూ అభివృద్ధి

**అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

**హైదరాబాద్, డిసెంబర్ 6:** చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) రూపురేఖలను మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. కార్పొరేట్ వర్సిటీలకు దీటుగా, అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో ఓయూను అభివృద్ధి చేసేందుకు రూ.1000 కోట్లకు పైగా వెచ్చించాలని నిర్ణయించింది. ఈ బృహత్ ప్రణాళిక అమలుపై సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రణాళికలో భాగంగా వర్సిటీలో ప్రపంచస్థాయి పరిశోధనా కేంద్రాలు, మెగా హాస్టళ్లు, హైటెక్ అకడమిక్ బ్లాకులు నిర్మించనున్నారు. వీటితో పాటు సైకిల్, వాకింగ్ ట్రాక్‌లు, క్రీడా సదుపాయాలు, హెల్త్ కేర్ సెంటర్, కన్వెన్షన్ హాల్ వంటి ఆధునిక హంగులను కల్పించనున్నారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో విద్యార్థులు, ప్రొఫెసర్ల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు సిద్ధం చేసిన డిజైన్ నమూనాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, వారి సలహాలు స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటు డ్రాప్ బాక్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓయూ పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా చిహ్నాలు ఏర్పాటు చేయాలన్నారు. వర్సిటీలోని చారిత్రక, వారసత్వ కట్టడాలను సంరక్షించాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఓయూ అభివృద్ధికి ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ నెల10న తాను ఓయూను సందర్శిస్తానని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్శించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్శిస్తాం
- 8న గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు



మొదటి పేజీ తరువాయి

ప్రారంభిస్తారని చెప్పారు. తొలిరోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్‌పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు' అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రెండ్రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. 8, 9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 'ఫ్యూచర్ సిటీ'లో 100 ఎకరాల విస్తీర్ణంలో సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు హాజరు కానుండడంతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. 9న సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గునీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు.

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

- ఇక్కడి పరిస్థితులు వేరు కదా
- కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో కేటీఆర్




**హైదరాబాద్, డిసెంబరు 6:** ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదన్నారు.కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్ పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయన్నారు. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగో వల్ల జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని, ఇప్పుడు ఏ ఎన్నికలు లేవని, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని వివరించారు. లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందన్నారు. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని పిలుపునిచ్చారు. వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు

# సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా

**కీలక నిర్ణయం దిశగా తెలంగాణ ప్రభుత్వం!**

**సాగు లెక్కల కోసం ప్రత్యేక యాప్ అభివృద్ధి**



**హైదరాబాద్, డిసెంబర్ 6:** వానాకాలం సాగు సమయంలో తెలంగాణలో యూరియా కోసం రైతుల ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బస్తా యూరియా కోసం గంటల కొద్ది కిలోమీటర్ల మేర క్యూలైన్లలో నిల్చున్నారు. యూరియా కొరతపై ఇటు విపక్షాల నుంచే కాక ప్రజలు కూడా ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. ఇక విపక్షాలు అయితే ప్రభుత్వ అసమర్థత వల్లే కేంద్రం రాష్ట్రానికి సరిపడా యూరియాను సరఫరా చేయలేదని దుమ్మెత్తిపోశాయి. ఈ క్రమంలో యాసంగి సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి యూరియా కొరత లేకుండా, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు గాను తెలంగాణ వ్యవసాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవడానికి రెడీ అవుతోంది. దీనిలో భాగంగా ఈ సారి నుంచి సాగు విస్తీర్ణం ప్రకరమే యూరియా పంపిణీ చేయనున్నారు. అంటే రైతులు ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు అనే వివరాల ఆధారంగానే యూరియా పంపిణీ జరగబోతుంది. దీనికోసం రైతుల పట్టాదారు పాస్‌బుక్కుల నుంచి వివరాలు సేకరించి.. ఎంత యూరియా అవసరమో లెక్కలు తేల్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రైతులు తాము సాగు చేసే పొలం విస్తీర్ణం కంటే ఎక్కువ యూరియా తీసుకోకుండా ప్రత్యేక యాప్‌ని అభివృద్ధి చేస్తున్నారు. గత నెల నుంచి ఆధార్ లింకుతో ఈ-పాస్ యంత్రాల ద్వారా యూరియా, ఇతర మందుల అమ్మకాలు జరుగుతున్నాయి. రైతుకు ఉన్న భూమికి ఎంత యూరియా అవసరమో అంతే తీసుకునేలా చర్యలు చేపట్టారు. దీని వల్ల.. అధికారులను తప్పుదోవ పట్టించి బ్లాక్‌లో అమ్మడం కోసం.. ఎక్కువ యూరియా తీసుకుంటే దొరికిపోతారు. దీని వల్ల బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయవచ్చని భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్‌కు 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అవసరమని కేంద్రానికి లేఖ రాసింది. ఈ నెలాఖరు వరకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని కోరింది. అయితే, ఇప్పటివరకు రెండు నెలలకు సంబంధించిన యూరియా నిల్వల్లో సగం మాత్రమే రాష్ట్రానికి వచ్చిందని వ్యవసాయ శాఖ తెలిపింది. అక్టోబర్‌కు సంబంధించి 37 వేల మెట్రిక్ టన్నులు, నవంబర్ నెలకు సంబంధించిన 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరింది. రాష్ట్రంలో అక్టోబర్ నుండి ఇప్పటివరకు 3.10 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా జరిగింది. ఇప్పటికే మండల వ్యవసాయ శాఖ అధికారులు పంటలు వేసిన రైతులు ఏమేరకు యూరియా వాడకం చేస్తారో పట్టాపాసు బుక్ వివరాలు ఇచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు అధికారులు వివరాల ప్రకారం 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచనా వేశారు. కేంద్రం మిగతా యూరియా కోటాను త్వరగా పంపాలని కోరుతున్నారు.

# రెండేళ్లుగా మా మీద ఏడ్వడం తప్ప చేసిందేమిటి?

- అసమర్థ పాలనతో ఎగిరెగిరి పడుతున్నావ్ రేవంత్
- సీఎం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, డిసెంబరు 6:** రెండేళ్లుగా కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిలదీశారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవని అన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్ధమా అని ప్రశ్నించారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్ధమా అని నిలదీశారు. నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలో మీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా? ఈ లెక్కలు మీ ప్రభుత్వం దగ్గర లేవా? పదేపదే ఎందుకు అబద్ధాలు చెబుతున్నారు అని నిలదీశారు. అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం, దుందుడుకు చర్యలతో ఇవాళ ఎస్‌ఎల్‌బీసీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్‌లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడని విమర్శించారు. కనీసం ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని మండిపడ్డారు. పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ నీకు ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. భ్రమల నుంచి బయటికి వచ్చి చూడు రేవంత్ రెడ్డి అని హితవు పలికారు. నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు.. నీ చేతగాని పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నరు.. నీ స్కాంల పాలనను ప్రతి ఒక్కరూ ఛీ కొడుతున్నరని అన్నారు. అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవ డం ఇదే కదా మీరు చేసిందని ప్రశ్నించారు. మూటలు, వాటాలు, కమిషన్లు ఇదే కదా మీకున్న విజన్ అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. నలుదిక్కులా గద్దల్లా మారి భూములను ఖతం పట్టిస్తున్నరరని.. ముఖ్యమంత్రి, మంత్రులు కలిసి అందిన కాడికి దండుకుంటున్నరని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని సర్కారు మీది అని విమర్శించారు. కూట్లో రాయి తీయని రేవంత్ రెడ్డి మాట్లాడితే ప్రపంచ స్థాయి అంటుండటం హాస్యాస్పదమని అన్నారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ అంటూ.. ఎవరిని మభ్య పెడుతున్నవని ప్రశ్నించారు. ఇందులో ఎన్ని కోట్ల స్కాంకు ప్లాన్ వేసినవు. ఇందులో ఎవరి వాటా ఎంత అని నిలదీశారు. గాల్లో మేడలు కట్టడం, అబద్ధాలు చెప్పి రంగుల ప్రపంచం చూపడం మానేసి.. పాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు. చిల్లర మాటలు, వెకిలి చేష్టలతో రాష్ట్రం అభివృద్ధి చెందదు, ప్రజల సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు.

# పెరుగుతున్న చలి

**పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**హైదరాబాద్, డిసెంబర్ 6:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. హైదరాబాద్‌లో రాత్రి చలి పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ చలిగుప్పిట్లోకి వెళుతున్నది. అటు విశాఖ మన్యంలో కూడా చలి పెరిగింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి చలి తీవ్రత ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. ఇప్పుడే చలి తీవ్రత ఇలా ఉంటే.. రాబోయే జనవరి మాసంలో ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. గత పక్షం రోజులుగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు పెరిగిపోయి రాత్రి వేళల్లో చలి తీవ్రత కనిపిస్తుంది. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 11.5గా నమోదైంది. ఆదిలాబాద్ రూరల్ పిప్పల్‌ధరిలో 11.1, తలమడుగులో 11.2, బేల మండలం చప్రాలలో 11.7, మావల మండలంలో 11.8, గాదిగూడలో కారికెలో 12.0, తాంసిలో 12.3, ఇంద్రవెల్లిలో 12.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాలను దట్టమైన పొగమంచు కప్పేస్తుంది. ఉదయం 9గంటల వరకు బయటకు వెళ్లేందుకే ప్రజలు భయపడుతున్నారు. సాయంత్రం 5వరకే పనులను ముగించుకుని ఇళ్లలోకి వెళ్లి పోతున్నారు. రాత్రీపగలు అనే తేడా లేకుండా వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు. చలి తీవ్రతకు చలి మంటలు వేసుకుంటు వెచ్చదనం పొందుతున్నారు. ఏపీలోని అల్లూరి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. అల్లూరి జిల్లాలోని జి.మాడుగులలో 10 డిగ్రీలు, అరకులో 11 డిగ్రీలు, పాడేరులో 12 డిగ్రీలు, చింతపల్లిలో 12.5 , గూడెంకొత్తవీధి: 5.5, జి.మాడుగుల: 10డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరుతోంది.



# ఉప ముఖ్యమంత్రితో సినీ ప్రముఖుల భేటీ

**తెలంగాణ రైజింగ్‌పై చిరు,నాగ్‌లతో చర్చ**

**హైదరాబాద్, డిసెంబరు 6:** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో సినీ నటులు చిరంజీవి, నాగార్జునలతో పాటు పలువురు ప్రముఖులు శనివారం ప్రజాభవన్‌లో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై భట్టితో చర్చించారు. ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని వారిని భట్టి విక్రమార్క ఆహ్వానించారు. తప్పకుండా వస్తామని చిరంజీవి, నాగార్జున చెప్పినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో సినీ రంగంపై ప్రత్యేక చర్చ జరగనుంది. సినీ రంగంలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో తెలంగాణను మొదటి స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం.. ఈ నెల 9న జరిగే సదస్సులో 'వన్ కంట్రీ – మెనీ సినిమాస్' పేరుతో ప్యానల్ డిస్కషన్స్ చేయాలని నిర్ణయించింది. ఈ చర్చలో ప్రముఖ దర్శకుడు సుకుమార్‌తో పాటు బాలీవుడ్ నటీనటులు జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్ దంపతులు, అర్జున్ కపూర్, అనిరుధ్ రాయ్, పార్వతీ గోయెల్, అసిఫ్ అలీ, ప్రియదర్శన్‌లు పాల్గొంటారు. పలువురు నిర్మాతలు, దర్శకులు, ఓటీటీ సంస్థల ప్రతినిధులు, ఇతర సినీ ప్రముఖులు హాజరై తమ అనుభవాలను, అభిప్రాయాలను పంచుకుంటారు. ఫిల్మ్ ఇన్ తెలంగాణ పేరుతో సినిమాల నిర్మాణం, చిత్రీకరణ లొకేషన్లు సహా సదుపాయల కల్పనపై చర్చించనున్నారు.అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్ అనేది ఒక ఎకానిమిక్ సమ్మిట్ అని వివరించారు. ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైసింగ్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ అంత కలిసి కూర్చొని విజన్ డాక్యుమెంట్ రూపొందించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని సాధించడానికి ఈ విజన్ డాక్యుమెంట్ తయారు చేశామని వెల్లడించారు. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 1:30 నిమిషాలకు తెలంగాణ రైసింగ్ సమ్మిట్ ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌లో వివిధ దేశాల నుంచి వచ్చే ప్రముఖ ఎకానమిస్టులు ప్రసంగిస్తారని తెలిపారు.అలాగే తనతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం అనేక ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సెషన్స్ ఉంటాయని వివరించారు. ఆయా డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన కార్యక్రమాలను మంత్రులు చూసుకుంటారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌లో అనేక మంది ఎక్స్‌పర్ట్స్ పాల్గొంటారని వివరించారు. 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు క్లోసింగ్ సెర్మనీ ఉంటుందని తెలిపారు. ఈ సెర్మనీలో ఎవరెవరు పాల్గొంటారనే విషయాన్ని ఓ ప్రకటన ద్వారా మళ్లీ తెలియచేస్తామని తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 డెలిగేట్స్ వస్తున్నారని వివరించారు. అమెరికా నుంచే 46మంది ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌కు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. స్వయంగా అధికారులు వెళ్లి ఆఫీషియల్‌గా పిలుస్తారని

# మహానటి సావిత్రికి మరణం లేదు

**మంచి సినిమాలు తీస్తే అంతా ఆదరిస్తారు**

**సావిత్రి మహోత్సవంలో వెంకయ్యనాయుడు**



**హైదరాబాద్, డిసెంబరు 6 :** మహానటి సావిత్రికి మరణం లేదని, ఆమె చరిత్ర అజరామరమని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. చిత్రపరిశ్రమ ఉన్నంత వరకు ఆమె జీవిస్తూనే ఉంటుందని అన్నారు. 'మహానటి' సావిత్రి 90వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆయన అనేక విషయాలపై మాట్లాడారు. మహానటిగా ప్రేక్షకాభిమానం సొంతం చేసుకున్న సావిత్రి 90వ జయంతి సందర్భంగా ఆమెకు నివాళి అర్పిస్తున్నా. 'సావిత్రి మహోత్సవం' అని ఈ కార్యక్రమానికి మంచి పేరు పెట్టారు. సావిత్రి జీవితం నుంచి ఎన్నో విషయాలు నేటితరం నేర్చుకోవచ్చు. నటిగా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సు కోసం ఆమె పాటుపడ్డారు. నేటి సినిమాల్లో కథానాయికకు ప్రాధాన్యం తగ్గిపోతోంది. కుటుంబ విలువలు ఉన్న సినిమాలు రావడం లేదు. అభినయం ప్రదర్శించే కథానాయికలను వేళ్ల మీద లెక్క పెట్టి చెప్పవచ్చు. ప్రస్తుతం ఒకరిద్దరు అలాంటి నటీమణులు ఉన్నా, వారికి తగిన అవకాశాలు రావడం లేదు. సినీ ప్రముఖులు ఈ దిశగా ఆలోచించాలని వెంకయ్యనాయుడు సూచించారు. తెలుగు సాహిత్యంలో ఉన్న ఎన్నో కథలను దర్శక-నిర్మాతలు ధారావాహికల రూపంలో నేటి తరానికి అందించాలని కోరారు. ఈటీవీ విన్ 'కథాసుధ' పేరుతో చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సినిమా వ్యాపారమే అయినా, అది కళాత్మకమని నిర్మాతలు గుర్తు పెట్టుకోవాలన్నారు.. 'మహానటి' మూవీని అద్భుతంగా తీశారు. అశ్వనీదత్ కుమార్తెలు, ఆయన అల్లుడు నాగ్ అశ్విన్‌కు నా అభినందనలు. మంచి సినిమా ఉంటే నాతో సహా అందరూ చూస్తారు. దగ్గుబాటి రానా నిర్మించిన '35: చిన్న కథ కాదు', దిల్‌రాజు కుమార్తె హన్షిత నిర్మించిన 'బలగం', కొణిదెల నిహారిక 'కమిటీ కుర్రాళ్ళు', సుకుమార్ కుమార్తె సుప్రీతి 'గాంధీతాత చెట్టు' ఇలా ఎన్నో చిత్రాలు ప్రేక్షకుల అభిమానం సొంతం చేసుకోవడంతో పాటు, అవార్డులు సొంతం చేసుకున్నాయన్నారు.మన జీవనంలో అత్యంత చౌకగా లభించే వినోదం సినిమా. అప్పటి సినిమాల్లో హీరో-హీరోయిన్ ఒకరినొకరు తాకకుండా శృంగారాన్ని పండించేవారు. ఇప్పుడు తాకిన, గోకినా ఏం జరగడం లేదు. అంత తేడా వచ్చేసింది. సావిత్రిలాంటి నటికి మరణం లేదు. ఆమె మంచితనం కూడా చిరయశస్సు అందించింది. సినిమా వినోదం పాటు, సందేశానికీ ప్రాముఖ్యత ఇవ్వాలి. సందేశాత్మక సినిమాలు ఎవరు చూస్తారని అందరూ అనుకుంటున్నారు. రామోజీరావుగారు తీసిన సందేశాత్మక సినిమాలు ఆడలేదా? నేటి దర్శక-నిర్మాతలు ఆ అభిప్రాయాన్ని మార్చుకుని, కళాత్మక సినిమా తీయాలని కోరుకుంటున్నాఅని వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో తనికెళ్ల భరణి తదితర నటులు, సావిత్రి కూతురు విజయచాముండేశ్వరి పాల్గొన్నారు.



సంపాదకీయం

# పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ నేతలు!

అసమర్థ రాజకీయాల వల్ల ప్రజా సమస్యలపై పోరాడడంలో కాంగ్రెస్ విఫలం అవుతూనే ఉంది. కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టాక రాహుల్ వైఫల్యం చూశాం. ఆయన ఓ రకంగా పారిపోయాడనే చెప్పాలి. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన లేదు. అందుకే రాహుల్ ఎప్పుడూ విఫల నాయకుడిగానే ఉంటున్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఓ ఎజెండా ఉండాలి. కానీ రాహుల్‌కు అలాంటిదేమీ లేదని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఓట్ చోరీ, గద్దీ చోడ్ అంటూ నినాదాలు, పార్లమెంట్ సమయాన్ని వృథా చేయడం, పేరుకు ఖర్గేను అధ్యక్షుడిని చేయడం వంటివన్నీ పనిచేయవని గుర్తిచడం లేదు. వంశపారంపర్య రాజకీయాలు చేయడం మానుకోవడం లేదు. వారి ఇంటినుంచే ముగ్గురు ఎంపిలో ఉన్నారు. తల్లీకొడుకు, కూతురు ఎంపిలు. అల్లుడు రాబర్ట్ వాద్రా కూడా రెడీగా ఉన్నాడు. పాదయాత్ర తప్ప రాహుల్ చేసింది, దేశానికి ఒరగబెట్టిందీ ఏమీ లేదు. గత పదేళ్ల యూపిఏ పాపాలను ప్రజల మరచిపోలేదు. మోడీ పాలనను, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. అయితే సమస్యలను ఎండగట్టే ప్రయత్నం చేయకుండా కేవలం..రచ్చ చేయడం ద్వారా మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తోంది. అలా చేసి గత ఎన్నికల్లో ఢమాల్ మంది. మరో నాలుగేళ్ల వరకు ఆ అవకాశం లేదు. ఈ లోగా కాంగ్రెస్ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోవడం, ప్రజా సమస్యలపై దీర్ఘకాలిక పోరాటం చేయడం విపక్ష నేతగా రాహుల్ పనిచేయాలి. కర్నాటకలో సిఎం కుర్చీ కోసం కుమ్ములాటలు సాగుతున్నాయి. దీనిని సమర్థంగా పరిష్కరించే ధైర్యం రాహుల్‌కు లేదు. ఎందుకంటే కరవమంటే కప్పకు..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా కర్నాటక వ్యవహారం ఉంది. రెండున్నరేళ్లు అయ్యింది కనుక డికె శివకుమార్‌కు ఒప్పందం ప్రకారం సిఎం సీటు అప్పగించాలి. దీనిని కూడా సమర్థంగా నిర్వహించలేక పోతున్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆశిస్తున్న డీకే శివకుమార్ మధ్య ఇటీవల బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లు జరిగాయి. అయినంత మాత్రాన సమస్య సమిసిపోదు. ఏం చేయాలో కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఉన్న కార్నాటక నేత ఖర్గేకే తెలియదు. సమస్యను పరిష్కరించే సత్తా ఖర్గేకు లేదు. ఇంటిపోరునే పరిష్కరించుకోలేని నేతలు బిజెపిపై వేలెత్తి చూపడం ప్రజలు గమనించడం లేదనుకుంటే ఎలా? వీరి సమర్థత ఎలాంటిదో దీనిని బట్టి తెలుసుకోవచ్చు. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గాడిన పెట్టేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి పార్టీ హై కమాండ్ సుముఖంగా లేదు. అంతెందుకు శశిథరూర్ లాంటి వారిని కంట్రోల్ చేసుకునే ధైర్యం లేదు. అంతకుమించి రాజకీయ నైపుణ్యం రాహుల్‌కు లేదు. వందిమాగధులు చెప్పింది విని తలూపే రాహుల్‌కు రాజకీయ నాయకత్వ లక్షణాలు అస్సలు లేవు. అందుకే విఫల విపక్షంగా ఉండడం వల్లనే మోడీ ఓ రకంగా నిరంకుశ నేతగా ఎదిగారని చెప్పాలి. పార్టీలో సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకోగల తెగువ, సత్తా పార్టీ నాయకత్వానికి లేవని చెప్పాలి. గత సార్వత్రక ఎన్నికలలో కాంగ్రెస్ బతికి బట్టకట్టింది. అది కేవలం మోడీపై వ్యతిరేకత కారణంగానే అని చెప్పాలి. ఈ పరిస్థితి కారణంగా రాహుల్‌గాంధీ నాయకత్వం పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని చెప్పడానికి లేదు. సొంత పార్టీ నేతల నుంచి ఆదరాభిమా నాలు కూడా ఇప్పుడు పెద్దగా దక్కడం లేదు. కర్నాటక, తెలంగాణల్లో స్థానిక పరిస్థితులు, స్థానిక నేతల వ్యూహాలే కాంగ్రెస్‌ను గెలిపించగలిగాయి. భారత రాజ్యాంగ ప్రతిని వెళ్లిన ప్రతిచోటా ఎత్తిచూపుతూ జాతి నిర్మాణానికి అంటూ ఆయన నినాదాలను వల్లె వేసినంత మాత్రాన కాంగ్రెస్ బతికి బట్టకట్టడం జరగదు. అనివార్యంగానే నెహ్రూ కుటుంబంపై ఉన్న ఆదరణతో కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ నాయకత్వాన్ని అంగీకరించాయి. కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడుగా ఆయన ఆవిర్భవించారు. మరి పార్టీపై మరింత పట్టు సాధించేందుకు ఆయన పూనుకున్నారా.. అంటే లేదనే చెప్పాలి. పార్టీ కార్యకలాపాలు అన్నిటినీ స్వయంగా పర్యవేక్షిస్తున్న దాఖలాలు లేవు. పార్టీ సంస్థాగత వ్యవహారాలను చాలావరకు తన విధేయులకు, మరీ ముఖ్యంగా కేసీ వేణుగోపాల్ లాంటి వరికి అప్పగించారు. ఆయన సూచనల మేరకే కర్నాటకలో మొన్న డికె శివకుమార్, సిద్దరమాయ్యలు పరస్పరం అల్పాహార విందు ఇచ్చుకున్నారు. ఇది చల్లారదని తెలుసు. సీటుకోసం పోటీలో సిద్దరామయ్య పట్టువీడడం లేదు. తనకు న్యాయంగా దక్కాల్సిన సిఎం సీటు దక్కలేదన్న ఆగ్రహంతో డికె ఉన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌లోని అంతర్గత సమస్యను గట్టిగా పరిష్కరించలేని నాయకుడు రాహుల్. ఇదే పరిస్థితి రేపు తెలంగాణలో కూడా వస్తుంది. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఒకరు, కైవసం చేసుకునేం దుకు మరొకరు కలహించుకుంటుండం అన్నది కాంగ్రెస్ నైజం. ఏ రాష్ట్రంలో అయినా ఇది పరిపాటిగా వస్తుంది. అందుకే కర్నాటక వ్యవహారంల పార్టీ హై కమాండ్ ఆ ఇద్దరినీ పిలిచి సమదుదాయించలేక పోతున్నది.దీనికి కారణం కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో లేకపోవడమే. కాంగ్రెస్ అధికారంలో ఉంటే రాష్ట్రాల్లో రాజకీయాలు నెరపడం సులువు. అటువంటి పరిస్థితులు ఇప్పుడు బొత్తిగా లేవు. అధికారం అన్నది కాంగ్రెస్‌కు చరిత్రగా మారింది. పార్టీలో నాయకుల మధ్య ఘర్షణలను సామరస్య పూర్వకంగా పరిష్కరించగల రాజకీయ సత్తా రాహుల్‌కు లేదు. నాయకత్వ తగాదాలకు పరిష్కారించగలిగే వ్యూహకర్తలు లేరు. గతంలో రాజస్థాన్‌లోనూ, ఛత్తీస్‌గఢ్‌లోనూ ఈ పద్ధతిని అనుసరించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పార్టీలో అంతర్గత కలహాలు పెరిగిపోయాయి. ఫలితంగా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. తాజాగా మితిమీరిన ఆత్మవిశ్వాసంతో బీహార్‌లో ఓటమి చవిచూసింది. ఓట్ చోరీ అని ప్రచారం చేసినా ఫలించలేదు. ప్రజల్లో ఉంటూ పోరాటాలు చేయడం నేర్చుకోవాలి. నినాదాలు కాకుండా విధానాలతో ముందుకు సాగాలి. అప్పుడే కాంగ్రెస్ బతికి బట్టకట్టగలదు.





# ముగిసిన పుతిన్ భారత పర్యటన

- కీలక మలుపు తిప్పిన పుతిన్ రాక

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండురోజుల భారత పర్యటన ముగిసింది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు హాజరయ్యారు. విందు ముగిసిన తర్వాత అక్కడి నుంచి పుతిన్ నేరుగా విమానాశ్రయానికి చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. 'కలిసి సాగుదాం, కలిసి ఎదుగుదాం'.. అన్న నినాదంతో పుతిన్ తన భారత పర్యటనకు ముగింపు పలకడం విశేషం. గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోడీ స్వయంగా ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలికిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం పుతిన్‌కు రాష్ట్రపతి ముర్ము అధికారికంగా స్వాగతం పలికారు. భారత్– రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత్ – రష్యా మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. రక్షణ, ఇంధనంసహా అనేక రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోడీ వివిధ బహుమతులు అందించారు. ఇందులో రష్యన్ ఎడిషన్ భగవద్గీత, కాశ్మీరీ కుంకుమ పువ్వు, అసోం బ్లాక్ టీ, బెంగాల్ ముర్షిదాబాద్‌కు చెందిన వెండి టీసెట్, మహారాష్ట్రలో చేతితో తయారు చేసిన వెండి గుర్రం, ఆగ్రా నుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్ వంటివి ఉన్నాయి. పుతిన్ పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ మరో కీలక ప్రకటన చేశారు. రష్యన్లకు 30 రోజులపాటు ఉచిత ఇ టూరిస్టు, గ్రూప్ టూరిస్టు ఉచిత వీసాలను త్వరలో ప్రారంభిస్తామని మోడీ ప్రకటించారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్‌తో కలిసి సంయుక్తంగా జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని మోడీ వెల్లడించారు. అందువల్ల రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతోపాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలూ బలపడతాయని ఆయన ఆకాంక్షించారు. భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 11 కీలక ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్యం, ఆహార భద్రత, నౌకాయానం, ఎరువులు, విద్య, భారత్ నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల వలస తదితర రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు ఇవి దోహదపడ నున్నాయి. మాస్కోతో వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో దిల్లీకి సాయపడనున్నాయి. భౌగోళిక రాజకీయాలు ఎన్నెన్నో కుదుపులకు లోనైనప్పటికీ.. భారత్–రష్యా స్నేహం ధ్రువతారలా నిరంతరం వెలుగులీనుతూనే ఉందని పుతిన్‌తో భేటీలో మోదీ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత మార్గాల్లో ముగింపు పలకాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. భారత్–రష్యా బిజినెస్ ఫోరమ్‌లోనూ మోదీ, పుతిన్ పాల్గొన్నారు. 8 దశాబ్దాల్లో ప్రపంచం ఎన్నో ఎత్తుపల్లాలను చూసింది. మానవాళి అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంది. వాటన్నింటినీ తట్టుకుంటూ భారత్–రష్యా మైత్రి ధ్రువతారలా నిలిచి ఉంది. పరస్పర గౌరవం, బలమైన విశ్వాసం అనే పునాదులపై ఈ బంధం నిర్మితమైంది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై పుతిన్, నేను చర్చించారు. భారత్, రష్యా మధ్య మానవ వనరుల రాకపోకలను సులభతరం చేసేలా రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.

## పురుషుడిపై మహిళ లైంగిక దాడి

మహారాష్ట్రలో విచిత్ర ఘటన



**పూణె, డిసెంబర్ 6:** మహారాష్ట్రలో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పురుషుడికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, తనను పెళ్లి చేసుకోకుంటే రేప్ కేసు పెడతానంటూ ఓ మహిళ బెదిరించిన ఘటన పూణెలోని కోత్రుడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ముంధ్వా ప్రాంతానికి చెందిన 37 ఏళ్ల వ్యక్తికి, కోత్రుడ్‌కు చెందిన 38 ఏళ్ల మహిళతో పరిచయం ఏర్పడింది. తాను హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నానని ఆమె నమ్మబలికింది. బాధితుడిపై అతని భార్య పెట్టిన కేసులో న్యాయసహాయం చేస్తానని చెప్పి అతనికి దగ్గరైంది. ఈ క్రమంలో, అతనికి మత్తుమందు ఇచ్చి వేర్వేరు ప్రదేశాలకు తీసుకెళ్లి మూడుసార్లు లైంగికదాడి చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో ఆరోపించాడు. ఆ తర్వాత, నిందితురాలు తనను వివాహం చేసుకోవాలని బాధితుడిపై ఒత్తిడి తెచ్చింది. అతను అందుకు నిరాకరించడంతో, "నన్ను పెళ్లి చేసుకో, లేదా రూ. 2 లక్షలు ఇవ్వు. లేకపోతే నీపై లైంగికదాడి కేసు పెట్టి జైలుకు పంపిస్తాను" అని బెదిరించినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## పుతిన్ గౌరవార్థం రాష్ట్రపతి భవన్ విందు

హాజరైన కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గౌరవార్థం నిన్న రాత్రి రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన విందుకు కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ హాజరుకావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. ఇదే కార్యక్రమానికి లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష నేతలైన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ఆహ్వానం అందకపోవడం ఈ చర్చకు మరింత ఆజ్యం పోసింది. ఈ పరిణామాలపై ఎన్డీటీవీతో మాట్లాడిన శశి థరూర్, తాను విందుకు ఎందుకు హాజరయ్యారో స్పష్టతనిచ్చారు. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా తన విధి నిర్వహణలో భాగంగానే తాను వచ్చానని తెలిపారు. ఇటీవల ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడుతున్న నేపథ్యంలో పార్టీ మారే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు ఆయన ఆచితూచి స్పందించారు. "నేను కాంగ్రెస్ పార్టీ ఎంపీని. ఎన్నికల్లో గెలవడానికి చాలా కష్టపడ్డాను. వేరే నిర్ణయం తీసుకోవాలంటే చాలా విషయాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజల కోసం పనిచేయడమే తన ప్రధాన బాధ్యత అని థరూర్ స్పష్టం చేశారు.




## వివాహ వయస్సు రాకున్నా సహజీవనం చేయొచ్చు

రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు

**రాజస్థాన్, డిసెంబర్ 6:** యువతీయువకుల సహజీవనం విషయంలో రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహ వయస్సు రాకున్నా సరే యువతీయువకులు మేజర్లయితే పరస్పర ఆమోదంతో సహజీవనం చేయొచ్చని స్పష్టం చేసింది. వివాహ వయస్సు రాలేదన్న కారణంగా రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కును కాదనలేమని పేర్కొంది. ఈ మేరకు 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడి సహజీవనం కేసులో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. యువకుడికి వివాహ వయస్సు రాలేదన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. యువతి కుటుంబ సభ్యుల నుంచి హాని ఉందన్న యువకుడి ఆందోళన నేపథ్యంలో ఆ జంటకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. రాజస్థాన్ హైకోర్టులో 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడు ఓ పిటిషన్ దాఖలు చేశారు. తామిద్దరమూ పరస్పర అంగీకారంతో సహజీవనం చేస్తున్నామని అందులో పేర్కొన్నారు. అయితే, యువతి కుటుంబం దీనిని వ్యతిరేకిస్తూ తమను చంపేస్తామని బెదిరిస్తోందని, తమకు రక్షణ కల్పించాలని యువకుడు కోర్టుకు విజ్ఞప్తి చేశాడు. ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆ జంట ఆరోపించింది. ఈ జంటలో యువకుడికి వివాహ వయస్సు (21 ఏళ్లు) రాలేదని, సహజీవనం కొనసాగించేందుకు అనుమతి ఇవ్వకూడదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు విన్నవించారు. అయితే పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు కొట్టివేసింది. పెళ్లి వయస్సు రాలేదనే కారణంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించిన స్వేచ్ఛా హక్కును హరించలేమని పేర్కొంది. భారతీయ చట్టాల ప్రకారం సహజీవనాన్ని నిషేధించలేమని.. దీనిని నేరంగా కూడా చూడలేమని జస్టిస్ అనూప్ ఢండ్ స్పష్టం చేశారు.

# విమానాల రద్దుపై సుప్రీంలో పిటిషన్

- మానవతా సంక్షోభం నెలకొందని పిల్
- తక్షణమే జోక్యం చేసుకోవాలని కోర్టుకు అభ్యర్థన






**న్యూఢిల్లీ,డిసెంబర్6:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. గత కొన్ని రోజులుగా 1,000కి పైగా విమానాలను ఇండిగో రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంలో తక్షణమే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ఇండిగో ఆల్ ప్యాసింజర్ అండ్ అనదర్' పేరుతో న్యాయవాది నరేంద్ర మిశ్రా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. విమానాల రద్దు, తీవ్ర జాప్యం కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో 'మానవతా సంక్షోభం' తలెత్తిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. వృద్ధులు, పసిపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారితో సహా వేలాది మంది ప్రయాణికులు ఆహారం, నీరు, విశ్రాంతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పౌరుల జీవించే హక్కు (ఆర్టికల్ 21)కు తీవ్ర విఘాతం కలిగించడమేనని తెలిపారు. పైలట్ల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన విమాన డ్యూటీ సమయ పరిమితి నిబంధనల అమలులో ప్రణాళిక లోపం వల్లే ఈ అంతరాయాలు ఏర్పడ్డాయని ఇండిగో బహిరంగంగా అంగీకరించింది. అయితే, ఈ మార్పులను ముందుగా అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవడంలో ఇండిగోతో పాటు డీజీసీఏ కూడా విఫలమయ్యాయని పిటిషన్‌లో ఆరోపించారు. ఈ సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని కీలక మార్గాల్లో టికెట్ ధరలను రూ.50,000 వరకు పెంచి ప్రయాణికులను బందీలుగా మార్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ అంశంపై అత్యవసరంగా విచారణ చేపట్టేందుకు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. విమానాల రద్దు వల్ల చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఇతర విమానాల్లో లేదా రైళ్లలో ఉచితంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా ఇండిగోను ఆదేశించాలని అభ్యర్థించారు. అలాగే డీజీసీఏ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సమగ్ర నివేదిక సమర్పించేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు.

# ఏం పీక్కుంటరు! పీక్కోమను?


ఎంత రాసుకుంటరో? రాసుకోనీయ్ రా!

ఏమైతది!? 'జా***ట్' ఐతదిరా.!?



## కుఛ్ నహీ ఫరాక్ పడ్తా!

- ఇసుంటోళ్లను.. ఎంతమందిని చూడలేదు! ఆఫ్టాల్ వీళ్లెంతరా?
- ఎందరో 'బిచ్చగాళ్ల'లో.. వీళ్లో 'కొత్త బిచ్చగాళ్లు' అంతే!
- ఎమ్మెల్యేలు, ఎంపీలు, మినిస్టర్లు, కమిషనర్లు, కలెక్టర్లే మన దగ్గర 'క్యూ' కడతారు!
- అధికారులు చెబితే మనం వినడం కాదు.. మనం చెబితే అధికారులు వినాలి!
- ఇవీ.. 'సీఎంఆర్ మాఫియా' తలపొగరు డైలాగులు
- రూ.1000 కోట్లలో రూపాయి తిరిగిచ్చే ప్రసక్తే లేదంట.!
- వానకు నానిపోయినై.. ఎలుకలు బుక్కినై.. రంగుమారినై.. మా దగ్గర ఎక్కడున్నై.. ఇదీ 'ఎగ్గొట్టె-ఎస్కేపింగ్' స్క్రిప్ట్ రెడీ!
- ఇక ఇంకెక్కడి 'సీఎంఆర్ బియ్యం బకాయిల రికవరీ? 'హాం-ఫట్టే.!




## క్యా.. ఉకాడేగారే? ఛల్.! సర్కారీయే హమారీ జేబ్'మే హై!

పేపర్లల్ల వార్తలొస్తే.. ఏమైతదిరా? 'జాలిలిలిట్' ఐతదా? ఎందుకు రా భయపడతారు? తెగినబొక్కెన్న నూతిలదాకా! ఏం పీక్కుంటరు? పీక్కోమను! ఇసుంటోళ్లను ఎంతమందిని చూడలేదు? అరె.. మన దగ్గర 'లంచాలు' దొబ్బితిన్న అధికారులే ఉన్నరు! ఇంకెన్ని సార్లు తనిఖీలు చేస్తరు? ఇక్కడ ఏముందని? ఏం రిపోర్ట్ ఇస్తారు? మనం ఎట్లజెప్తె అట్ల.. అది సివిల్ సప్లై అధికారులు గానీ.. జిల్లా కలెక్టర్ గానీ.. ఎమ్మెల్యే.. ఎంపీ.. మినిస్టర్ ఎవ్వడైనా.. బిస్కెట్టేత్తే కుక్కలా తోకూపుకుంట ఎంబడ తిరుగుతరు! ఆఫ్టాల్ వీళ్లెంతరా పిల్లబిత్తిరి నాయాళ్లు.. 'ప్రెస్ ఫీల్డ్'లో ఎందరో బిచ్చగాళ్లు.. అందులో వీళ్లు 'కొత్త బిచ్చగాళ్లు' అంతే.! ఏమైతదది? మనపని మనది.. మనల్నెవడ్రా ఆపేదీ.? ఔను! ధాన్యం తీసుకున్నం! వానకు నానిపోయినై.. ఎలుకలు బుక్కిపోయినై.. రంగుకూడా మారినై.. అసలు ధాన్యం మీ వల్లే ముక్కవట్టి మాయమైనై.. ఏంజేయుమంటరని 'ఉల్టా చోర్ – కొత్వాల్ కో డాంటే కతె.! అని రెడీమేడ్ స్క్రిప్ట్ ఉండనే ఉండే ఇంకేంగావాలె.! అని దార్కారీ రైస్ మిల్లర్లు కొందరు వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై నోరుపారేసుకుంటున్నట్టు తెలియవచ్చింది.



## ఇంత అహంకారమెందుకు?

తెలంగాణలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (జవీ=) మోసాలు, రైస్ మిల్లర్ల అక్రమార్జనలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సమస్యగా మారాయి. రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం నుంచి తీసుకొని మిల్లింగ్ చేసి తిరిగి జవీ= బియ్యం ఇవ్వాల్సి ఉన్నా, కొందరు మిల్లర్లు ఆ ధాన్యాన్ని బ్లాక్ మార్కెట్‌లకు, విదేశాలకు తరలించి కోట్లు దండుకుంటున్నారు. ఇది కేవలం మోసం కాదు.! డబ్బు శక్తి, రాజకీయ సంబంధాలతో కూడిన అహంకారం. సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ అధికారిక డేటా ప్రకారం, 1,868 మిల్లులు రూ.35,000 కోట్లకు పైగా జవీ= బకాయిలు చెల్లించలేదు. ఒక్క జగిత్యాల జిల్లాలోనే రూ.1002 కోట్ల మోసం బయటపడింది. అది కూడా సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఇది మిల్లర్ల 'బాయిల్డ్' (ఉడికించిన) బియ్యం వ్యాపారంలోని అంధకారాన్ని తెలియజేస్తోంది. ఈ మోసంలో బాయిల్డ్ రైస్ మిల్లర్లు పాలుపంచుకుని, ప్రభుత్వం నుంచి వచ్చిన డబ్బును తమ జేబులో నింపేసుకున్నారు. ఈ మిల్లర్లు డబ్బు శక్తితో అధికారులను 'మెప్పించి', రాజకీయ నాయకులతో



సంబంధాలు పెట్టుకుని అహంకారంగా తిరుగుతున్నారు. తాము చేసిన మోసాన్ని వార్తాకథనాలుగా ప్రచురితమవుతుండడంతో వాటిపై తమ అక్కసును వెళ్లగక్కుతున్నారు.



## అహంకారానికి ఇది పరాకాష్ట.!

అంటే.. రాజకీయ అండతో ఎన్ని సీజన్లైనా 'సీఎంఆర్' ధాన్యం కొంటూనే ఉంటాం.. ఇలా చేసిన మిల్లింగ్ రైస్‌ను మా ఇష్టం వచ్చినట్టు రాష్ట్రం దాటించుడు కాదు.. దేశమే దాటిస్తున్నట్టు పక్కాగా అందిస్తున్న తాజా సమాచారం. మీ దగ్గర సరైన 'గోదాములు' లేక మా రైస్ మిల్లర్లను అనాల్సిన అవసరం ఎందుకు ఉందని వీరి వితండవాదన.! మాకు వద్దన్నా వరి ధాన్యాన్ని ఇస్తున్నారు.రైతులను వద్దన్నా వరి పండిస్తూనే ఉన్నారు. అందుకే.. అందుకే మాకు వద్దు అంటే డబ్బులు వచ్చిపడుతున్నాయి. ఫలితంగా మమ్మల్నేం చేయంటారు? ఇసుంటోళ్లు ఎన్నిసార్లు వార్తలు రాసినా ఏం కాదు.! ఎందుకంటే.. వాళ్లు మేం విసిరితే అందుకునే 'బిస్కెట్' బాపతు కాబట్టి.! అని రైస్ మిల్లర్లు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్న వైనం వివాదాస్పదం అవుతోంది.!

## 35,000 కోట్ల బకాయిలు.. మిల్లర్లు మౌనం

సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ అధికారిక రిపోర్ట్ ప్రకారం, తెలంగాణలో 1,868 మిల్లులు CMR సరఫరాలో డిఫాల్ట్ చేసి రూ.35,000 కోట్లకు పైగా బకాయిలు చెల్లించలేదు. వీరిలో చాలామంది ధాన్యాన్ని బ్లాక్ మార్కెట్‌లకు తరలించి, ౯ణుూ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్) బియ్యాన్ని మధ్యవర్తుల ద్వారా అక్రమంగా అమ్ముతున్నారు. మిల్లర్లు రెవెన్యూ రికవరీ యాక్ట్‌ను తప్పించుకోవడానికి ఆస్తులను బినామీల పేర్లలోకి మార్చుకుంటూ, అధికారులకు 'మామూలు' పుష్కలంగా ఇస్తూ అహంకారాన్ని చూపుతున్నారు. డబ్బు శక్తితో వైన్ షాపులు, రియల్ ఎస్టేట్ వెంచర్లు.. కొత్తకొత్త ఫంక్షన్ హాల్స్ పెట్టుకుని మిల్లులను మూసివేస్తున్నారు. విజిలెన్స్ దాడులు, తనిఖీలు జరిగినా చర్యలు లేకపోవడం మిల్లర్ల అహంకారానికి మూలం. మాంచేరియల్‌లో జవీ= డైవర్షన్‌పై క్రిమినల్ కేసులు ఉన్నా, మిల్లర్లు సహజంగా కొనసాగుతున్నారు. జగిత్యాలలో అధికారులు మిల్లర్లకు 'ఆస్తులు కుటుంబ పేర్లలో మార్చుకోండ'ని సలహా ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయ పార్టీల నాయకులతో సంబంధాలు, మామూలు ద్వారా అధికారుల మౌనాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా, సామాన్య రైతు రూ.10 వేల అప్పు చేస్తే ఇంటి దర్వాజా జప్తు.. కానీ కోట్లు దోచుకున్న మిల్లర్లు మాత్రం హాయిగా తిరుగుతున్నారు. 2022-23 రబీ సీజన్‌లోనే లక్షల క్వింటాల్స్ ధాన్యం 'గల్లంతు' అయి, దాని విలువ వేల కోట్లకు చేరింది.తెలంగాణ ప్రభుత్వం డిఫాల్టర్ మిల్లర్లపై ఆస్తి ఆంక్షలు, రెవెన్యూ రికవరీ చట్టం అమలు చేస్తోంది, కానీ అమలు బలహీనంగా ఉంది.

ప్రజలు రాష్ట్రవ్యాప్త పూర్తి విచారణ, మిల్లర్ల అరెస్టులు, బకాయిల వసూలు డిమాండ్ చేస్తున్నారు. జగిత్యాల్లోని కోరుట్ల, సిరికొండ, కథలాపూర్ మేడిపల్లి, హుజూరాబాద్, జమ్మికుంట ప్రాంతాల్లో మిల్లర్ల మాఫియా డబ్బు శక్తితో అహంకారపు దండయాత్ర కొనసాగుతూనె ఉంది.!

## 'బియ్యం' డబ్బులు.. 'బిఎండబ్ల్యూ'కా.. బినామీ ఖాతాలకా?

బియ్యం అమ్ముకోగా వచ్చిన కోట్లాది రూపాయల సొమ్మును.. ప్రభుత్వానికి చెల్లించకుండా 'బిఎండబ్ల్యూ' కారుకొనడానికో.. 'బినామీ'ల పేరిట ఆస్తులు కొనుగోలు చేసి వెంచర్లు వేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.మరి కొందరు కోళ్లఫారాలు పెడుతున్నారు.కొత్త డూప్లెక్స్ ఇండ్లు.. విల్లాలు..ఖరీదైన నగలు..ఆభరణాలు.. మామిడితోటలు కొనుగోలు చేస్తూ సొమ్మొకడిది-సోకు మరొకడిదిగా ఎంజాయ్ చేస్తున్నారు ఈ డిఫాల్టర్ రైస్ మిల్లర్లు.! అందుకే వీరికింత అహంకారం అంటున్నారు పరిచయస్తులు.!

## కోర్టు నోటీసుల కోసమే ఎదురుచూపులు!

ఆశ్చర్యకరంగా.. కొందరు మిల్లర్లు 'ప్రభుత్వం నోటీసులు ఇస్తే బాగుండ'ని అనుకుంటున్నారట.! కోర్టు నోటీసు వస్తే.. కోర్టులోనే 10-15 ఏళ్లు సాగదీసి బకాయిలు చెల్లించకుండా తప్పించుకోవచ్చని వారి లెక్క. అందుకే అధికారులపై ఒత్తిడి తెచ్చి కోర్టుకు వెళ్లేలా చేస్తున్నారని సమాచారం. కాగా, ఓ సామాన్య రైతు రూ.10 వేల అప్పు చేస్తే ఇంటి దర్వాజా జప్తు చేసే ప్రభుత్వం.. వేల కోట్లు దోచుకున్న మిల్లర్ మాఫియాను ఎందుకు వదిలేస్తోంది? రెవెన్యూ రికవరీ యాక్ట్, విజిలెన్స్ దాడులు, తనిఖీలు.. అన్నీ నామమాత్రంగానే సాగుతున్నాయా? అనే ప్రశ్నలు రైతులు, ప్రజలు గట్టిగా లేవనెత్తుతున్నారు.రైస్ మిల్లర్ల అక్రమాలపై పూర్తిస్థాయి, రాష్ట్రవ్యాప్త విచారణ జరిపి.. బకాయిలు వసూలు చేయాలని.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే..'రైతు ధాన్యం.. మిల్లర్ జేబులో' అనే స్థితి యథాతథంగా కొనసాగుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది.!



## బినామీ చట్టం ఏమి చెబుతుంది?

బినామీ లావాదేవీల (నిషేధం) చట్టం, 1988 (ఇప్పుడు ప్రొహిబిషన్ ఆఫ్ బెనామీ ప్రాపర్టీ ట్రాన్సాక్షన్స్ యాక్ట్, 1988 అని పిలుస్తారు) భారతదేశంలో బ్లాక్ మనీని అరికట్టడానికి, పన్ను ఎగవేతకు తుది పెట్టడానికి రూపొందించబడింది. ఈ చట్టం ప్రకారం, ఒక వ్యక్తి తన సొంత డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తిని మరొకరి పేరుకు (బెనామీదార్) రిజిస్టర్ చేస్తే అది బినామీ లావాదేవీ అవుతుంది. ఇది ఆస్తి (మూవబుల్, ఇమ్మూవబుల్, టాంజిబుల్ లేదా ఇంటాంజిబుల్), డబ్బు, బ్యాంకు ఖాతాలు లేదా ఏ రకమైనా హక్కులపై వర్తిస్తుంది.

### ప్రధాన నిబంధనలు

**నిషేధం:** ఎవరూ బినామీ లావాదేవీలు చేయకూడదు. చేస్తే, 1 నుండి 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష, మరియు ఆస్తి విలువకు 25% వరకు జరిమానా విధించబడుతుంది.కుటుంబ సభ్యులు (భార్య/పితృవులు/సోదరీసోదరులు) పేరుకు కొనుగోలు చేస్తే, లేదా బిజినెస్ పార్ట్‌నర్ పేరుకు అయితే అది బినామీ కాదు.

### 2016 సవరణలు:

చట్టానికి బలం తగిలించారు. ఇనిషియేటింగ్ ఆఫీసర్ (ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్) ఆస్తిని తాత్కాలికంగా సీజ్ చేసి, అడ్జుడికేటింగ్ అథారిటీ ముందు విచారణ చేస్తారు. బినామీని నిర్ధారించగా, కేంద్ర ప్రభుత్వం ఆస్తిని జప్తీ చేసుకుంటుంది.ఎట్టి కాంపెన్సేషన్ లేకుండా. మొత్తం ఆస్తి హక్కులు ప్రభుత్వానికి చెందుతాయి.ఈ చట్టం బ్లాక్ మనీని ఆస్తుల్లో దాచడాన్ని, పన్ను ఎగవేతను, కుటుంబ ఆస్తులపై దాడి చేయడాన్ని అరికట్టుతుంది. 2016 తర్వాత, ₹800 కోట్లకు పైగా ఆస్తులు జప్తీ చేయబడ్డాయి.!

### ప్రభుత్వం ఎలా రికవరీ చేయగలదు?

రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన సబ్సిడీలు, CMR (కస్టమ్ మిల్డ్ రైస్) డ్యూస్ లేదా ప్యాడీ ప్రాసెసింగ్ కాంట్రాక్టుల నుండి లభించిన డబ్బును బినామీ ఖాతాలు/ఆస్తుల్లో దాచుతే, అది బినామీ ట్రాన్సాక్షన్స్ చట్టం కింద తీవ్రమైన అపరాధం. ఇది బ్లాక్ మనీ జనరేషన్, మనీ లాండరింగ్, పన్ను ఎగవేతలతో ముడిపడి ఉంటుంది.

**జప్తీ:** ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ లేదా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) బినామీ ఖాతాలు/ఆస్తులను తాత్కాలికంగా సీజ్ చేస్తారు. విచారణ తర్వాత, అడ్జుడికేటింగ్ అథారిటీ ఆమోదిస్తే, పూర్తిగా జప్తీ చేస్తారు – డబ్బు, ఆస్తులు, బ్యాంకు బ్యాలెన్స్‌లు ప్రభుత్వానికి వస్తాయి.

**శిక్షలు:** 7 సంవత్సరాల జైలు, ఆస్తి విలువకు 25% జరిమానా. మనీ లాండరింగ్ అయితే PMLA కింద మరిన్ని జరిమానాలు.

**ఇతర పరిణామాలు:** మిల్లర్ల లైసెన్సులు రద్దు, కాంట్రాక్టులు రద్దు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా డ్యూస్ రికవరీ కోర్టు ఆర్డర్ల ద్వారా.

### ప్రభుత్వం ఎలా రికవరీ చేయగలదు?

**ఇనిటీ ఆఫ్ ప్రొసీడింగ్స్:** ఇనిషియేటింగ్ ఆఫీసర్ (IT డిపార్ట్‌మెంట్) ఆస్తిని గుర్తించి, అప్రూవింగ్ అథారిటీ అనుమతితో నోటీసు జారీ చేస్తారు.

**తాత్కాలిక జప్తీ:** 90 రోజుల పాటు ఆస్తి ట్రాన్స్‌ఫర్/విక్రయాన్ని నిషేధిస్తారు.

**విచారణ:** బెనామీదార్, బెనిఫిషియల్ ఓనర్ల నుండి డాక్యుమెంట్లు

**సో.. ఇదండీ.! బహుపరాక్.. మై డియర్.. 'సీఎమ్మార్ రైస్ మిల్లర్స్!**

# ఎక్కువ శాతం మందికి బాత్ రూమ్‌లోనే ఎందుకు హార్ట్ ఎటాక్‌లు వస్తాయి..?

## అలా జరగకుండా ఉండాలంటే ఏం చేయాలి..?

నిత్యం ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా చాలా మంది రోజూ అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారు. ఈ కారణంగా చాలా మంది గుండె పోటుతో అకస్మాత్తుగా మృతి చెందుతున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మంది గుండె జబ్బుల కారణంగా మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఎక్కువ శాతం మందికి హార్ట్ ఎటాక్ వస్తుండగా, అది కూడా వారు బాత్ రూమ్‌లో ఉండగానే అలా జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. చాలా మందికి బాత్ రూమ్‌లలోనే హార్ట్ ఎటాక్ వస్తుందని అంటున్నారు. అయితే దీని వెనుక బలమైన కారణాలే ఉంటున్నాయని, వీటిని గమనించి జాగ్రత్తగా ఉంటే హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



**కారణాలు ఇవే..**

సాధారణంగా బాత్ రూమ్‌లో మల విసర్జన చేసినప్పుడు లేదా మూత్ర విసర్జన చేసినప్పుడు శరీరంపై కొన్నిసార్లు ఒత్తిడి బాగా పడుతుంది. అయితే అలాంటప్పుడు గుండె కొట్టుకునే వేగంలో మార్పులు వస్తాయి. దీని వల్ల ఒక్కసారిగా గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. దీంతో హార్ట్ ఎటాక్ వస్తుంది. బాత్‌రూమ్‌లో హార్ట్ ఎటాక్ వచ్చేందుకు ఇదొక కారణంగా చెప్పవచ్చు. అలాగే కొందరు మలం లేదా మూత్ర విసర్జన చేసేటప్పుడు శరీరంపై బాగా ఒత్తిడిని కలగజేస్తారు. మల విసర్జన చేసినప్పుడు బాగా ఒత్తిడితో చేస్తారు. అలాగే ఎక్కువ సేపు మూత్రాన్ని ఆపుకున్నా కూడా విసర్జించేటప్పుడు బాగా ఒత్తిడిని కలగజేస్తారు. దీని వల్ల వేగస్ నాడిపై ఒత్తిడి పడి భారం పెరుగుతుంది. ఇది గుండె కొట్టుకునే వేగాన్ని గణనీయంగా పెంచుతుంది. దీంతో హార్ట్ ఎటాక్ సంభవిస్తుంది.

**ఇవి కూడా కారణమవుతాయి..**

ఇక కొందరు మరీ చల్లగా లేదా మరీ వేడిగా ఉండే నీటితో స్నానం చేస్తుంటారు. ఇలా చేయడం మంచిది కాదు. దీనివల్ల శరీర ఉష్ణోగ్రతలో ఒక్కసారిగా భారీ మార్పులు వస్తాయి. దీని వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఇది హార్ట్ ఎటాక్‌కు కారణమవుతుంది. కనుక ఈ పరిస్థితి రాకుండా ఉండేందుకు గాను గోరు వెచ్చని నీటితో స్నానం చేయాలి. అలాగే కొందరు బెడ్ మీద నుంచి లేచి వెంటనే హడావిడిగా బాత్‌రూమ్‌కు పరుగెత్తుతారు. కానీ ఇలా చేయడం వల్ల ఒత్తిడి ఒక్కసారిగా పెరుగుతుంది. దీని వల్ల కూడా గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఫలితంగా అది హార్ట్ ఎటాక్ కు దారి తీస్తుంది. కనుక బెడ్ మీద నుంచి లేచిన తరువాత వెంటనే కిందకు దిగకూడదు. నెమ్మదిగా పనులు చేసుకోవాలి. దీంతో హార్ట్ ఎటాక్ లు రాకుండా నివారించవచ్చు.

**ఈ విధంగా చేయండి..**

బాత్ రూమ్‌లో మూత్రం లేదా మల విసర్జన చేసేటప్పుడు ఎక్కువ ఒత్తిడి కలగజేయకూడదు. అలాగే మలం, మూత్రాన్ని ఎక్కువ సేపు బంధించకూడదు. ఇది గుండెపై భారం పడేయడం మాత్రమే కాదు, కిడ్నీలపై కూడా భారం కలిగేలా చేస్తుంది. దీని వల్ల మూత్రాశయ వ్యవస్థ కూడా దెబ్బ తింటుంది. కనుక మలమూత్రాలను ఎక్కువ సమయంపాటు బంధించి ఉంచకూడదు. అలాగే స్నానం చేసేటప్పుడు కాస్త గోరు వెచ్చగా ఉన్న నీటితోనే స్నానం చేయాలి. మరీ చల్లగా లేదా మరీ వేడిగా ఉన్న నీళ్లను స్నానానికి ఉపయోగించకూడదు. అలాగే తలస్నానం చేసేటప్పుడు ముందుగా నీళ్లను తలపై కాకుండా కొన్ని నీళ్లను పాదాలపై పోసుకోవాలి. తరువాత నీళ్లను తలపై పోసుకుని స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల బాత్ రూమ్‌లో హార్ట్ ఎటాక్‌లు రాకుండా అడ్డుకోవచ్చు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# రాత్రి పూట నిద్రలో దంతాలను కొరుకుతున్నారా..?

## అయితే అలా ఎందుకు చేస్తారు..? దాన్ని ఎలా తగ్గించుకోవాలి..?



చాలా మంది నిద్రించేటప్పుడు వివిధ రకాల భంగిమల్లో బెడ్‌పై పడుకుంటారు. గాఢ నిద్రలో ఉన్నా కూడా రకరకాల భంగిమల్లో నిద్రిస్తుంటారు. ఎవరి సౌకర్యానికి తగినట్లు వారు అలా చేస్తారు. అయితే కొందరు నిద్రలో ఉన్నప్పుడు దంతాలను కొరుకుతారు. ముఖ్యంగా పిల్లలు ఈ విధంగా ఎక్కువగా చేస్తారు. దీని వల్ల వారు నిద్రించేటప్పుడు దంతాలను కొరికితే ఆ శబ్దం బయటకు వినిపిస్తుంది. కానీ పిల్లలు లేదా పెద్దలు ఎవరైనా సరే దంతాలను కొరికితే అలా చేస్తున్నట్లు వారికి తెలియదు. కానీ పక్కన ఉన్న వారికి మాత్రం ఆ శబ్దం స్పష్టంగా వినిపిస్తుంది. అయితే ఎవరైనా ఇలా ఎందుకు చేస్తారు.. అనే విషయంపై ఇప్పటికీ వైద్య నిపుణులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. కానీ ఇందుకు పలు కారణాలు ఉంటాయని మాత్రం వారు చెబుతున్నారు.

**పెద్దలు, పిల్లలు..**

సాధారణంగా పెద్దల్లో ప్రస్తుతం ఆందోళన, ఒత్తిడి, కోపం, నిరాశ, ఉద్రిక్తత అధికంగా ఉంటున్నాయి. అందుకు అనేక అంశాలు కారణం అవుతున్నాయి. అయితే ఇలాంటి సమస్యలు ఎక్కువగా ఉన్నవారు నిద్రలో దంతాలను అధికంగా కొరుకుతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే మానసిక సమస్యలు మరీ తీవ్రంగా ఉన్నవారు కూడా నిద్రలో ఇలాగే చేస్తారని అంటున్నారు. ఇక చిన్నారులు మాత్రం దంతాలను కొరికేందుకు వేరే కారణాలు ఉంటాయి. చిన్నారుల పేగులు లేదా జీర్ణాశయంలో పురుగులు ఎక్కువగా ఉన్నా, వారిలో క్యాల్షియం, మెగ్నిషియం వంటి లోపాలు ఉన్నా అలాంటి వారు నిద్రలో దంతాలను కొరుకుతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. కనుక చిన్నారులకు ఈ సమస్య తగ్గేందుకు గాను వారికి రోజూ పౌష్టికాహారం ఇస్తే సరిపోతుంది. అదే వారి జీర్ణవ్యవస్థలో పురుగులు ఉంటే మాత్రం వైద్యులను సంప్రదించాల్సి ఉంటుంది.

**వీటిని తినాలి..**

నిద్రలో దంతాలను కొరికే పెద్దలకు ప్రత్యేకంగా చికిత్స అంటూ ఏమీ ఉండదు. కానీ ఈ సమస్యకు కారణం అయ్యే అంశాల పట్ల దృష్టి సారించాల్సి ఉంటుంది. అంటే వారికి ఉండే ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. దీని వల్ల నిద్రలో దంతాలను కొరికే సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే మెగ్నిషియం అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. మెగ్నిషియం మనకు ఎక్కువగా పొద్దు తిరుగుడు విత్తనాలు, గుమ్మడి విత్తనాలు, అవిసె గింజలు, చియా సీడ్స్, బాదంపప్పు, నువ్వులు, ఓట్స్, జీడిపప్పు, పిస్తా, పల్లీలు, అరటి పండ్లు వంటి ఆహారాల్లో లభిస్తుంది. కనుక వీటిని తరచూ తింటే మెగ్నిషియం సమృద్ధిగా లభించి ఆ సమస్య తగ్గుతుంది.

**ఈ చిట్కాలు కూడా పనిచేస్తాయి..**

ఇక నిద్రలో దంతాలను కొరికే సమస్య ఉన్నవారు రాత్రి పూట పాలలో పసుపు లేదా మిరియాల పొడి కలిపి తాగుతుంటే ఉపయోగం ఉంటుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కొందరు రాత్రి పూట చలికి వణికినట్లు ఫీలవుతారు. అలాగే చలికాలంలోనూ అలాంటి వారికి రాత్రి పూట వణుకు ఉంటుంది. ఈ కారణంగా కూడా కొందరు నిద్రలో దంతాలను కొరుకుతారని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కనుక చుట్టూ ఉండే పరిసరాలను వేడిగా ఉంచుకోవాలి.

ఇందుకు అవసరం అయితే రూమ్ హీటర్లను వాడవచ్చు. లేదా శరీరాన్ని వెచ్చగా ఉంచే ఆహారాలను తినాలి. అలాగే రోజుకు 2 సార్లు ఏవైనా హెర్బల్ టీలను తాగుతున్నా ఉపయోగం ఉంటుంది. దీంతోపాటు యోగా, ధ్యానం వంటివి అనుసరించినా కూడా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.





# ఎస్ఆర్ డిజి స్కూల్‌లో ఫ్యాషన్ పరేడ్

**నేటి సాక్షి, కరీంనగర్:** స్థానిక అశోక్‌నగర్‌లోని ఎస్ఆర్ డిజి స్కూల్‌లో శనివారం ఫ్యాషన్‌పరేడ్ నిర్వహించారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ పిల్లలు ఉత్సాహంగా పాల్గొని, ప్రదర్శనలిచ్చారు. పిల్లలతో పాటు తల్లిద్రండులు ఇందులో పాలుపంచుకున్నారు. తమ పిల్లలతో వారు కూడా ర్యాంపుపై వాక్‌చేసి, అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌స్కూల్స్ జోనల్‌ఇన్‌చార్జి శశిధర్‌మాట్లాడుతూ ప్రతి శనివారం పిల్లల్లో ఉత్సాహాన్ని నింపడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇది విద్యార్థుల నైపుణ్యాలను పెంచడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను అన్ని విధాలుగా వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# సిరీస్ పట్టేసిన టీమిండియా..!

## శతక్కొట్టిన జైస్వాల్.. సఫారీలను చిత్తుగా ఓడించి ప్రతీకారం




టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంది. మూడో వన్డేలో దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించి 2-1తో సిరీస్ కైవసం చేసుకుంది. వైజాగ్ గడ్డపై ఓపెనర్ యశస్వీ జైస్వాల్(116 నాటౌట్) అజేయ శతకంతో కదంతొక్కగా.. రోహిత్ శర్మ(75), విరాట్ కోహ్లీ(65 నాటౌట్) మరో క్లాస్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. ప్రత్యర్థి నిర్దేశించిన 271 పరుగుల ఛేదనలో టాపార్డర్ దంచేయడంతో టీమిండియా 9 వికెట్లతో సఫారీలను మట్టికరిపించింది.

ఛాంపియన్స్ ట్రోఫీ విజేత టీమిండియా స్వదేశంలో తొలి వన్డే సిరీస్ పట్టేసింది. టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా చేతిలో క్లీన్‌స్వీప్ అయిన భారత జట్టు వన్డే సిరీస్‌లో తడాఖా చూపించింది. సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే వైజాగ్ వన్డేలో అత్యుత్తమ ఆటతో సఫారీలకు చెక్ పెట్టింది రాహుల్ సేన. ఈ ఫార్మాట్లో శతకంతో మెరిసిన యశస్వీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికవ్వగా.. రెండు సెంచరీలు, ఒక ఫిఫ్టీ బాదిన కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు.

రెండేళ్ల క్రితం వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ తర్వాత తొలిసారి టాస్ గెలిచిన భారత్.. బౌలింగ్ ఎంచుకుని ప్రత్యర్థిని 270కే కట్టడి చేసింది. అనంతరం ఛేదనలో ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(116 నాటౌట్), రోహిత్ శర్మ(75) పవర్ ప్లేలో వికెట్ పడకుండా ఆడారు. యశస్వీ కాస్త ఆచితూచి ఆడగా.. రోహిత్ తనదైన ఫుల్‌షాట్లతో రెచ్చిపోయాడు. ఈ ద్వయం.. తొలి వికెట్‌కు శతక భాగస్వామ్యంతో టీమిండియాను గెలుపు దిశగా నడిపించింది. అయితే.. 61వ హాఫ్ సెంచరీ తర్వాత శతకానికి చేరువైన హిట్‌మ్యాన్‌ను మహరాజ్ వెనక్కి పంపాడు. దాంతో.. తొలి వికెట్ పార్ట్‌నర్‌షిప్ 155 పరుగులకు తెరపడింది.

**కోహ్లీ విధ్వంసం..**


పవర్ ప్లే తర్వాత దంచేసిన రోహిత్ ఔటయ్యేసరికి భారత్ స్కోర్.. 155. అప్పటికి మ్యాచ్ టీమిండియా చేతుల్లోనే ఉంది. అనంతరం క్రీజులోకి వచ్చిన శతకాల వీరుడు విరాట్ కోహ్లీ(65 నాటౌట్) తనదైన స్టయిల్లో చెలరేగాడు. యాన్సెన్ ఓవర్లో బౌండరీతో తన విధ్వంసానికి తెరతీసిన విరాట్.. బాష్‌కు చుక్కలు చూపిస్తూ 34 ఓవర్లో 4, 6 బాదాడు. కాసేపటికే సింగిల్‌తో యశస్వీ వన్డేల్లో తొలి సెంచరీ సంబురాలు చేసుకున్నాడు. ఆ తర్వాత గేర్ మార్చిన కోహ్లీ ఫోర్లతో హోరెత్తించాడు. పవర్ ప్లేలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన బార్ట్‌మన్‌ను టార్గెట్ చేసిన రన్ మెషీన్ అతడి ఓవర్లో బౌండరీతో 76వ అర్ధ శతకం సాధించాడు. ఆ తర్వాత బంతిని సిక్సర్‌గా మలిచిన అతడు.. ఎంగిడి వేసిన 40 వ ఓవర్లో మూడు ఫోర్లతో మ్యాచ్‌ను ముగించాడు. విరాట్, యశస్వీ అజేయంగా నిలవగా 9 వికెట్లతో సఫారీలను ఓడించిన టీమిండియా.. 2-1తో సిరీస్‌ను



సొంతం చేసుకుంది.

**ప్రసిధ్, కుల్దీప్ షో**

రాయ్‌పూర్ వన్డేలో తేలిపోయిన భారత బౌలర్లు వైజాగ్‌లో చెలరేగారు. సిరీస్ విజేతను నిర్ణయించే ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా హిట్టర్ల జోరుకు కళ్లెం వేశారు. ప్రసిధ్ కృష్ణ(4-66) టాపార్డర్‌ను దెబ్బకొట్టగా.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్(4-41) మిడిలార్డర్‌ను పడగొట్టి సఫారీలకు షాకిచ్చాడు. ఒకే ఓవర్లో డేంజరస్ డెవాల్డ్ బ్రెవిస్(29), మార్కో యాన్సెన్(17)లను ఔట్ చేసి భారీ స్కోర్ ఆశలపై నీళ్లు చల్లాడు కుల్దీప్. ఓపెనర్ క్వింటన్ డికాక్(106) సెంచరీతో కదంతొక్కగా.. కెప్టెన్ తెంబా బవుమా(48) రాణించగా ప్రొటీస్ టీమ్ 270కి ఆలౌటయ్యింది.



## ఆర్సీబీ కొనుగోలు రేసులో అమెరికన్ బిలియనీర్!

ఐపీఎల్‌లో అత్యంత ఆదరణ కలిగిన ఫ్రాంచైజీల్లో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వేలానికి సిద్ధమైంది. ప్రస్తుత యజమాని దయాజియో సంస్థ ఈ ఫ్రాంచైజీని విక్రయించాలని నిర్ణయించింది. ఇక ఈ ఫ్రాంచైజీని సొంతం చేసుకోడానికి పలలువురు ఆసక్తి చూపుతున్నారు. ఈ రేసులో అమెరికాకు చెందిన టెక్ బిలియనీర్ సంజయ్ గోవిల్ ముందున్నారు. ఈ విక్రయ ప్రక్రియను 2026 మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రముఖ మద్యం తయారీ సంస్థ దయాజియో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసింది. సంజయ్ గోవిల్ ఇప్పటికే క్రీడా రంగంలో, ముఖ్యంగా క్రికెట్‌లో అనుభవం ఉన్న వ్యక్తి. ఇంగ్లండ్‌లో జరిగే 'ది హండ్రెడ్' లీగ్‌లోని వెల్ష్ ÷ర్ ఫ్రాంచైజీకి, అమెరికా మేజర్ లీగ్ క్రికెట్ లోని వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుకు ఆయన సహ యజమానిగా ఉన్నారు. క్రికెట్ ఫ్రాంచైజీలలో పెట్టుబడులు పెట్టి, వాటిని విజయవంతంగా నడపడంలో ఆయనకు మంచి పేరుంది. ఇప్పుడు ఆయన బృందం ఆర్సీబీని సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. తాజా నివేదికల ప్రకారం, ఆర్సీబీ ఫ్రాంచైజీ విలువ దాదాపు 2 బిలియన్ డాలర్లు అంటే..సుమారు రూ.16,800 కోట్లు ఉంటుందని అంచనా. విరాట్ కోహ్లీ, ÷-లగెన్ మ్యాక్స్‌వెల్ వంటి స్టార్ ఆటగాళ్ల కారణంగా ఆర్సీబీకి విపరీతమైన అభిమానులు, బ్రాండ్ విలువ ఉన్నాయి. ఈ ఏడాదే తొలిసారిగా ఐపీఎల్ టైటిల్ గెలిచిన ఆర్సీబీ ఫ్యాన్ ఫాలోయింగ్ ను మరింత పెంచుకుంది. ఈ విక్రయ ప్రక్రియలో భారతీయ సంస్థలతో పాటు విదేశీ-యులు కూడా పాల్గొనడం ఐపీఎల్ అంతర్జాతీయ ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది.

## స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం ఎక్కడ?




భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉంది. అయితే, స్మృతి మంధానా తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో పలాష్ ముచ్చల్ గురించి చర్చలు జరిగాయి. ఈ మొత్తం వ్యవహారం తర్వాత స్మృతి మంధాన సోషల్ మీడియాలో మొదటి పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ పెళ్లి లేదా పెళ్లి తేదీకి సంబంధించినది కాదు, టూత్‌పేస్ట్ బ్రాండ్ కోసం చేసిన ప్రమోషనల్ వీడియో. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం లేదని కామెంట్స్ చేస్తున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉంది. అయితే, స్మృతి మంధానా తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో పలాష్ ముచ్చల్ గురించి చర్చలు జరిగాయి. ఈ మొత్తం వ్యవహారం తర్వాత స్మృతి మంధాన సోషల్ మీడియాలో మొదటి పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ పెళ్లి లేదా పెళ్లి తేదీకి సంబంధించినది కాదు, టూత్‌పేస్ట్ బ్రాండ్ కోసం చేసిన ప్రమోషనల్ వీడియో. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం లేదని కామెంట్స్ చేస్తున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్‌లో విజయం సాధించింది. దక్షిణాఫ్రికాను ఓడించి భారత మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించింది. ఆ విజయానికి సంబంధించి స్మృతి పోస్ట్ చేసిన వీడియోలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. డిసెంబర్ 21 నుంచి డిసెంబర్ 30 వరకు భారత మహిళా క్రికెట్ జట్టు, శ్రీలంక మహిళా క్రికెట్ జట్టు మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో స్మృతి మంధాన టీమ్ ఇండియా తరపున ఆడనుంది. ఆ తర్వాత జనవరిలో డబ్ల్యూపీఎల్ ప్రారంభం కానుంది. ఇందులో స్మృతి మంధాన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు నాయకత్వం వహిస్తుంది.

## ఇండిగో తప్పిదంతో బీసీసీకి చిక్కులు

దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో ఇప్పటివరకు 1000 కంటే ఎక్కువ విమానాలను రద్దు చేసింది. దీని కారణంగా దేశవ్యాప్తంగా వివిధ విమానాశ్రయాల్లో ప్రయాణికులు చిక్కుకుపోయారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేశంలోని ప్రతి విమానాశ్రయంలో ప్రయాణికుల ఆగ్రహం కనిపిస్తోంది. ఈ సంక్షోభంలోకి ఇప్పుడు భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా చిక్కుకుంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ మ్యాచ్‌లు ఇండోర్‌లో ఆడాల్సి ఉంది. అయితే ఇండిగో విమానయాన సంక్షోభం, ప్రయాణ సమస్యల కారణంగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి మొత్తం వేదికను మార్చడానికి కఠినమైన నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. హోల్కర్ క్రికెట్ స్టేడియం, ఎమరాల్డ్ హైస్కూల్ మైదానంలో జరగాల్సిన ఈ మ్యాచ్‌లు ఇప్పుడు పూర్తిగా పూణెళికు మార్చారు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ చివరి 12 మ్యాచ్‌లు, సూపర్ లీగ్ ÷నైల్ మ్యాచ్ డిసెంబర్ 12 నుంచి 18 వరకు ఇండోర్‌లో జరగాల్సి ఉంది. కానీ ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడటంతో ప్రయాణ వ్యవస్థ దెబ్బతింది. మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ రోహిత్ పండిట్ ఈ పరిస్థితిని ముందే తెలియజేశారు. ఆ తర్వాత అన్ని స్మాట్ మ్యాచ్‌లను పూణెళికు మార్చాలని నిర్ణయించింది. ఈ మార్పు కారణంగా జట్లు, సహాయక సిబ్బంది. అధికారులకు కొత్త ప్రయాణ ప్రణాళికను రూపొందించాల్సి ఉంటుంది. అయితే, వేదిక లభ్యత, ప్రయాణంలో తక్కువ అడ్డంకులు ఉన్నందున పూణెళి అత్యంత అనుకూలమైన ఎంపికగా మారింది. వేదిక మారిన తర్వాత అనేక లాజిస్టిక్ సమస్యలను ఎదుర్కొంటోంది. అహ్మదాబాద్, కోల్‌కతా, లక్నో, హైదరాబాద్ వంటి నాలుగు గ్రూప్-స్టేజ్ నగరాల నుంచి ఆటగాళ్ళు, కోచ్‌లు, అంపైర్లు, అధికారులను పూణెళికు తీసుకురావాలి. అదే సమయంలో, దేశంలో ఇతర దేశీయ పోటీలు కూడా జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో మహిళల అండర్-23 టీ20 ట్రోఫీ, పురుషుల అండర్-19 కూచ్ బిహార్ ట్రోఫీ. ఈ పోటీల కోసం జట్లు, అధికారుల నిరంతర ప్రయాణం అవసరం. ఇండిగో సంక్షోభం కొనసాగితే, ఎనిమిది జట్లతోపాటు అంపైర్లు, అధికారులను సకాలంలో పూణెళికు చేర్చడం ఒక పెద్ద సవాలుగా మారుతుంది. ఈ ప్రయాణ సంక్షోభాన్ని ఎలా నిర్వహిస్తుందో ఇప్పుడు అందరి దృష్టి. చాలా తక్కువ సమయంలో అన్ని జట్లను సురక్షితంగా, సులభంగా , ప్రణాళికాబద్ధంగా పూణెళికు తరలించడం బోర్డుకు పెద్ద పరీక్షగా ఉంటుంది. రాబోయే కొన్ని రోజులు భారతీయ దేశీయ క్రికెట్‌కు అతిపెద్ద పరీక్షగా మారవచ్చు.




## పీఎస్‌కే, ఆర్‌సీబీ, ముంబైని వెనక్కి నెట్టిన పంజాబ్ కింగ్స్!



ఏడాది(2025) నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేసిన అంశాల జాబితాను గూగుల్ ప్రకటించింది. క్రీడా జట్ల విభాగంలో ఐపీఎల్ నుంచి పంజాబ్ కింగ్స్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన ఆర్‌సీబీ కంటే.. పంజాబ్ కింగ్స్ గురించే నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేశారు. అత్యధిక టైటిళ్లు గెలిచిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఈ లిస్ట్‌లో వెనకబడ్డాయి. మొత్తం నాలుగు ఐపీఎల్ జట్లు టాప్ 10లో చోటు దక్కించుకున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఆర్‌సీబీకి బాగా కలిసొచ్చింది. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్‌సీబీ విజేతగా నిలిచింది. ÷నైల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్‌సీబీ తొలిసారి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది. అయినా ఆ జట్టు టాప్ సెర్చ్‌లో లేదు. విరాట్ కోహ్లీ, ధోనీ, రోహిత్ శర్మ వంటి బిగ్ స్టార్స్ ఉన్నప్పటికీ.. ఆర్‌సీబీ, సీఎస్‌కే, ముంబై ఇండియన్స్ అత్యధికంగా సెర్చ్ చేసిన జట్లలో టాప్-3లో లేకపోవడం అభిమానులు ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ మూడు స్టార్ టీమ్స్‌ను వెనక్కునెట్టి పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ అగ్రస్థానంలో నిలిచాయి. అత్యధికంగా సెర్చ్ చేసిన ఐపీఎల్ టీమ్స్‌లో ఈ రెండు జట్లు టాప్‌లో నిలిచాయి. ఐపీఎల్ అరంగేట్రం నుంచి ఉన్న పంజాబ్ కింగ్స్ ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. కానీ ఈసారి అద్భుత ప్రదర్శనతో నెటిజన్లు దృష్టిని ఆకర్షించింది. అత్యధికంగా సెర్చ్ చేసిన క్రీడా టీమ్స్ జాబితాలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగు, ఐదో స్థానంలో నిలిచాయి. 2008 నుంచి ఆడుతున్నా ఒక్క ట్రోఫీ కూడా గెలవని ఈ జట్లు నెటిజన్ల దృష్టిని ఆకర్షించాయి. గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ 6, 7 స్థానంలో నిలవగా.. ఫుట్‌బాల్ క్లబ్ పారిస్ సెయింట్ జెర్మైన్ టీమ్ టాప్‌లో నిలవగా.. పోర్చుగీస్ ఫుట్‌బాల్ టీమ్ ఎస్ఎల్ బెంఫికా రెండో స్థానంలో నిలిచింది.

నేటి సాక్షి TGTEL/25/A1737

కరీంనగర్ | ఆదివారం 7 డిసెంబర్ 2025

# ఆంధ్ర కింగ్ తాలుకా కలెక్షన్స్ జోరు



బాక్స్ ఆఫీస్ దగ్గర లాస్ట్ వీక్ లో మంచి అంచనాల నడుమ రిలీజ్ అయిన ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన ఆంధ్ర కింగ్ తాలుకా సినిమా మంచి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా అన్ని చోట్లా జోరు చూపెడుతుంది అనుకున్నా%ొ% కూడా ఓవరాల్ గా ఆ రేంజ్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఇంపాక్ట్ ని ఏమి చూపించలేక పోతున్న సినిమా మొదటి వీక్ ని ఎలాగోలా కంప్లీట్ చేసుకోగా రెండో వీక్ లో అడుగు పెట్టిన సినిమా మరింతగా డ్రాప్స్ ను అయితే కొనసాగిస్తూ ఉందని చెప్పాలి ఇప్పుడు.ఓవరాల్ గా 8వ రోజున 6 వేలకు పైగా టికెట్ సేల్స్ ను మాత్రమే సొంతం చేసుకున్న సినిమా తెలుగు రాష్ట్రలలో 25 లక్షల రేంజ్ లో షేర్ ని సొంతం చేసుకోగా వరల్డ్ వైడ్ గా 30 లక్షలకు పైగా షేర్ ని 60 లక్షలకు పైగా గ్రాస్ మార్క్ ని సొంతం చేసుకోగా%ొ% మొత్తం మీద సినిమా 28 కోట్ల రేంజ్ లో వాల్యూ బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలోకి దిగగా ఇప్పటి వరకు సాధించిన కలెక్షన్స్ కాకుండా ఇంకా 13.54 కోట్ల రేంజ్ లో షేర్ ని అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక ఈ వీకెండ్ లో సినిమా ఎలాంటి కలెక్షన్స్ ని అందుకుంటుందో చూడాలి.

## ధనుష్ 100 కోట్ల మార్క్



బాక్స్ ఆఫీస్ దగ్గర హిందీలో చాలా టైం తర్వాత మంచి బజ్ తో వచ్చిన కోలివుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన హిందీ సినిమా తేరే ఇష్క్ మే సినిమా డీసెంట్ రివ్యూలను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా మంచి జోరుని చూపెడుతూ ఉండగా సినిమా ఓవరాల్ గా వర్కింగ్ డేస్ లో కూడా మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండగా 5 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 69.35 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకోగా 6వ రోజున వర్కింగ్ డే లో మరోసారి ఎక్స్ లెంట్ గా హెూల్డ్ ని చూపించిన సినిమా...6.89 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకుంది. ఇక టోటల్ గా 6 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 76.24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా డబ్ వర్షన్స్ తో కలిపి సినిమా 79.75 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా%ొ%ఇండియాలో గ్రాస్ 93 కోట్ల రేంజ్ లో సొంతం చేసుకుంది. ఇక సినిమా ఓవర్సీస్ లో 1 మిలియన్ రేంజ్ లో వసూళ్ళని అందుకోగా ఓవరాల్ గా వరల్డ్ వైడ్ గా ఇప్పుడు 6 రోజుల్లో సాధించిన కలెక్షన్స్ తో 100 కోట్ల మార్క్ ని దాటేసి మాస్ రచ్చ చేయడం విశేషం.ధనుష్ కెరీర్ లో హిందీ లో ఇవి సెన్సేషనల్ కలెక్షన్స్ అని చెప్పాలి. ఓవరాల్ గా ఎక్స్ లెంట్ కలెక్షన్స్ తో కుమ్మేస్తున్న సినిమా హిందీ లో లాంగ్ రన్ లో 100 కోట్ల నెట్ కలెక్షన్స్ మార్క్ వైపు పరుగులు పెడుతూ ఉండటం విశేషం అని చెప్పాలి.ఇక సినిమా 7వ రోజున మరోసారి మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండటంతో మరోసారి 6 కోట్ల రేంజ్ కి అటూ ఇటూగా నెట్ కలెక్షన్స్ ని అందుకునే అవకాశం ఉండగా లాంగ్ రన్ లో సినిమా ఏ రేంజ్ లో మాస్ రచ్చ చేస్తుందో చూడాలి ఇప్పుడు.



## గ్లామర్ తో కట్టిపడేస్తున్న మానుషి చిల్లర్!

మానుషి చిల్లర్..ఈ పేరు చెబితే తెలుగు ప్రేక్షకులకు ఎక్కువగా తెలియ ఎకపోయినప్పటికీ వరుణ్ తేజ్ నటించిన ఆపరేషన్ వాలెంటైన్ మూవీ పీ ాహీరోయిన్ అంటే అందరికీ ఇట్టే గుర్తుకొస్తుంది. మానుషి చిల్లర్ తెలుగుల ో చేసింది ఒక్క సినిమానే అయినప్పటికీ తన అందాలతో ఎంతోమందిని ఆకట్టుకుంది. అయితే అలాంటి ఈ బ్యూటీ తాజాగా ఓ అవార్డ్స్ ఫంక్షన్ లో మెరిసింది. తాజాగా బాలీవుడ్ హంగామా అవార్డ్స్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ఈ అవార్డ్స్ ఈవెంట్ కి ఎంతోమంది తారలు పాల్గొని ఈవెంట్ ని సక్సెస్ చేశారు.

ఎంతోమంది సెలెబ్రిటీలకు బాలీవుడ్ హంగామా అవార్డ్స్ వరించాయి. అలా ఈ అవార్డ్స్ ఈవెంట్ లో మానుషి చిల్లర్ తన అందంతో అందరిని కట్టిపడేసింది.. మానుషి చిల్లర్ బాలీవుడ్ హంగామా అవార్డ్స్ ఈవెంట్ లో చాలా స్టైలిష్ గా కనిపించడంతోపాటు తాను వేసుకునే డ్రెస్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. మానుషి చిల్లర్ వేసుకున్న డ్రెస్ తో ఆమె అందం మరింత పెరిగింది. ముత్యాలు,చంకీలు, రత్నాలు పొదిగిన డ్రెస్ లా ఉండే ఈ డ్రెస్ లో మానుషి చిల్లర్ తళుక్కున మెరుస్తోంది. ముఖ్యంగా ఇప్పటి వరకు ఇలాంటి డ్రెస్ లో ఏ సెలబ్రిటీ కనిపించకపోయేసరికి అవార్డ్స్ ఈవెంట్ కి హాజరైన అందరి చూపు మానుషి చిల్లర్ డ్రెస్ మీదే పడింది. దీంతో ఒక్కసారిగా ఈ బ్యూటీ అవార్డ్స్ ఫంక్షన్లో వైరల్ గా మారింది.

# థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం



టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన అంశం అఖండ 2 విడుదల వాయిదా. మరికొన్ని గంటల్లో సినిమా థియేటర్లలోకి విడుదల కాబోతుండగా వాయిదా పడటం అందరికీ షాక్ ఇచ్చింది. నందమూరి అభిమానులు దీనిపై తీవ్రమైన అసంతృప్తిని సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తున్నారు. 'ఇంత పెద్ద ప్రాజెక్ట్.. ఇంత పెద్ద స్టార్ హీరో సినిమా.. ఎలాంటి ప్లానింగ్ లేకుండా ఇలాంటి తప్పులు ఎలా జరుగుతాయి?'అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖండ 2 నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ కీలక ప్రకటన చేసింది. బాలకృష్ణ–బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'అఖండ తాండవం' కోసం తెలుగు ప్రేక్షకులతో పాటు నార్త్ ఇండియా ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా, ఆది పినిశెట్టి విలన్‌గా నటించిన ఈ సినిమా డిసెంబర్ 4న ప్రీమియర్ షోలతో ప్రారంభమై, డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సింది. అయితే విడుదలకు కొన్ని గంటల ముందు అనుకోని పరిణామాలు చోటుచేసుకోవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అభిమానుల అంచనాలు, థియేటర్లలో ఏర్పాట్లు, బుకింగ్స్ అన్ని సిద్ధంగా ఉన్నా చివరి నిమిషంలో రిలీజ్‌పై సందిగ్ధత నెలకొనడంతో అందరూ నిరాశ చెందారు. అఖండ 2 తాండవం నిర్మించిన 14 రీల్స్ ప్లస్ సంస్థకు, హీరోస్ ఇంటర్నేషనల్ అనే సంస్థకు మధ్య ఉన్న పాత ఆర్థిక ఒప్పందాలు ప్రధాన వివాదంగా మారాయి. ఈ ఫైనాన్షియల్ అగ్రిమెంట్లపై తొలుత అంతర్గత చర్చలు జరిగినా, వివాదం పరిష్కారం కాకపోవడంతో హీరోస్ ఇంటర్నేషనల్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దాంతో కోర్టు సినిమా విడుదలపై స్టే విధించగా, ఇప్పటికే సిద్ధమైన దేశవ్యాప్తంగా ఉన్న షోలు, ఓవర్సీస్ స్క్రీనింగ్స్ అన్నీ నిలిచిపోయాయి. ఇండస్ట్రీ పరంగా, ప్రేక్షకులపరంగా ఇది చాలా అరుదుగా జరిగే పరిస్థితి. ముఖ్యంగా బాలకృష్ణలాంటి అగ్ర హీరో సినిమా పూర్తి స్థాయిలో ఆగిపోవడం ఇండస్ట్రీలో పెద్ద చర్చగా మారింది. అఖండ 2 విడుదలపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ఓ కీలక ప్రకటనను విడుదల చేసింది. 'అఖండ 2ని థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం. కానీ కొన్నిసార్లు ఊహించని పరిస్థితులు ఎదురవుతాయి. అందువల్ల సినిమా ఈరోజు విడుదల చేయడం సాధ్యం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు క్షమాపణలు తెలియజేస్తున్నాం. ఈ పరిస్థితుల్లో కూడా మాకు తోడుగా నిలిచిన బాలకృష్ణ గారికి, దర్శకుడు బోయపాటి శ్రీనుకు కృతజ్ఞతలు. అఖండ 2 ఎప్పుడెప్పుడు వచ్చినా బ్లాక్‌బస్టర్ అవడం ఖాయం. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం" అని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో అఖండ 2 మేకర్స్ సోషల్ మీడియాలో ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన రావడంతో అభిమానుల్లో మరోసారి కన్ఫ్యూజన్ మొదలైంది. ఈ పరిణామాలతో బాలయ్య అభిమానుల్లో తీవ్ర అసహనం నెలకొంది. సినిమా విడుదల వాయిదా పడటంతో వారికి తీవ్ర నిరాశను కలిగించింది. సోషల్ మీడియాలో నిర్మాతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు అందరి దృష్టి కొత్త రిలీజ్ డేట్‌పై ఉంది. అఖండ 2 ఇప్పటికే ఎన్నోసారి వాయిదా పడటంతో అభిమానుల్లో నిరాశ నెలకొంది. అఖండ 2 సినిమా ఎప్పుడు విడుదల అవుతుంది? చాలా మంది భావిస్తున్నట్లుగా ఈ సినిమా సంక్రాంతి రేసులోకి తీసుకువస్తారా? లేక మరింత ఆలస్యం చేస్తారా? అన్నది త్వరలోనే తెలుస్తుంది.



## సెట్స్‌లో అడుగుపెట్టిన సమంత.. !!

ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్ లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో-ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడించింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. తాజాగా సామ్ తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయినట్లు నందిని రెడ్డి ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఒక ఫొటోని షేర్ చేసింది. ఇంతకుముందు మహానటి కీర్తి సురేష్ కూడా ఇలానే కాళ్ల పారాణి ఆరకముందే సినిమా పనుల్లో బిజీ అయింది. మోడ్రన్ డ్రెస్సులు, మెడలో పసుపు తాడుతో 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఇప్పుడు సమంత సైతం పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే షూటింగ్ లో అడుగుపెట్టింది. తన బ్యానర్ లో రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం సామ్ – గుల్షన్ దేవయ్య పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నట్లు సమాచారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థ ప్రారంభించి సమంత.. తొలి ప్రయత్నంగా 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్ట్ లో రాజ్ నిడిమోరు కూడా భాగం పంచుకున్నాడు. ఇప్పుడు అదే బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.2గా 'మా ఇంటి బంగారం' చిత్రం తెరకెక్కుతోంది. దీనికి రాజ్ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. 'ఓ బేబి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కలిసి చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి ఏర్పడింది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా 'మా ఇంటి బంగారం' రూపొందుతోందని ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి సీతా మీనన్, వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సమంత ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

- బి. కొత్తకోటలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..
- ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ సిఐ గోపాల్ రెడ్డి..
- పార్టీలకతీతంగా తరలివచ్చి ఘన నివాళులు అర్పణ..



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :-: రాజ్యాంగ వ్యాహకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని శనివారం స్థానిక నియోజకవర్గ పరిధిలోని బి. కొత్తకోట నగర పంచాయతీ పట్టణ పరిధిలోని స్థానిక జ్యోతి బస్టాండ్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు యూనియన్ సభ్యులు పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా పట్టణ సి ఐ గోపాల్ రెడ్డి విచ్చేశారు. మాల మహానాడు యూనియన్ నాయకులు, సభ్యులు, పార్టీలకతీతంగా తరలివచ్చిన సభ్యుల సమూహంలో సీఐ గోపాల్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిఐ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 6 వ తారీఖున భారత రాజ్యాంగాన్ని రచించడంలో ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన అంకితభావం, కృషిని ఈనాటికి గుర్తు చేసుకుంటున్నామని వాడ వాడల ఆయన విగ్రహాలకు, ఫోటోలకు పూల హారాలు వేసి ఘన నివాళులు అర్పిస్తున్నామని ముఖ్యంగా రాజ్యాంగ రూపకర్తగా ఆయన సేవలు, ప్రాథమిక హక్కుల స్థాపనలో పాత్రను స్మరించుకుంటామని సిఐ గోపాల్ రెడ్డి తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర, సమానత్వం, స్వేచ్ఛ, వివక్షతను తొలగించడంలో ఆయన చేసిన ఎనలేని కృషి, ఆయన సిద్ధాంతాలు, సామాజిక న్యాయం, సమానత్వంపై అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాలను రూపకల్పన చేసిన గొప్ప మహనీయులని ఆయనను గుర్తు చేసుకుంటూ మనం జరుపుకునే వేడుకలు డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని, ఆయన ఆశయాలను భావి తరాలకు తెలియజేయడంలో ముఖ్య భూమిక పోషిస్తాయని సిఐ గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు వైసీపీ యువ నాయకులు హరికృష్ణ సబ్జీ, నక్క మహేష్, దార్ల నరసింహులు, రామాంజి, సురేంద్ర, రాంబాబు, శంకర, వెంకటేష్, నారాయణ, సచిన్, సింగన్న, వెంకటేష్, బాస్ నాయకులు, సీపీఐ నాయకులు, మైనార్టీ నాయకులు స్వచ్ఛందంగా పార్టీలకతీతంగా నాయకులు పాల్గొన్నారు..

# సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఆదర్శం

- డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరతరాలకు ఆదర్శం : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, డిసెంబర్ 6:** శనివారం ఉదయం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆర్టీసీ బస్ స్టాండ్ సర్కిల్ వద్ద వారి విగ్రహానికి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ మంత్రి వర్యులు పరసారత్న, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, పలు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొని పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తరం తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆయన నిర్దేశించిన ఆలోచనలను ఎప్పటికీ పాటిస్తూనే ఉంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయనను తరతరాలు స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో దేశాన్ని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. అలాగే, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అపోలోలో యుఎన్ తరహా దౌత్య సదస్సు



- వివిధ దేశాల దౌత్యవేత్తల్లా ప్రతిభ చాటిన విద్యార్థులు
- వారి గ్లోబల్ అవగాహనను అభినందించిన రిజిస్ట్రార్ పోతరాజు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** చిత్తూరు, డిసెంబరు 6: అపోలో యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన "ది అపోలో గ్లోబల్ డిప్లొమసీ మీట్-2025" ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఐక్యరాజ్యసమితి సమావేశాలను తలపించే వాతావరణంలో జరిగిన దౌత్య సదస్సులో విద్యార్థులు వివిధ దేశాల ప్రతినిధులుగా వ్యవహరిస్తూ అత్యున్నత స్థాయి దౌత్య ప్రతిభను ప్రదర్శించారు. వారి ఉపన్యాసాలు, వాదోపవాదాలు, డిప్లొమాటిక్ స్పందనలు హాజరైన వారిని మెప్పించాయి. ప్రపంచ శాంతి, మైనారిటీ హక్కులు, సూడాన్‌లోని ప్రస్తుత సంక్షోభం వంటి అంశాలపై విద్యార్థులు చేసిన లోతైన అధ్యయనం, గణాంకపరమైన విశ్లేషణ, సమతుల్య అభిప్రాయాలు అసలు యుఎన్ కమిటీ చర్చలను గుర్తు చేశాయి. హ్యూమన్ రైట్స్ డేను పురస్కరించుకుని అపోలో మోడల్ యునైటెడ్ నేషన్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు విద్యార్థుల గ్లోబల్ అవగాహన, దౌత్య నైపుణ్యాలను ప్రశంసించారు. అపోలోలో క్లబ్ వ్యవస్థను ఏర్పాటు చేసిన ప్రధాన ఉద్దేశ్యం కూడా ఇదేనని, విద్యార్థులలో ప్రపంచ దృక్పథం పెంచడం, వారి ప్రతిభకు అనువైన వేదిక కల్పించడం అని పేర్కొన్నారు. యూనివర్సిటీలో ప్రస్తుతం 28 క్లబ్‌లు విద్యార్థులే ముందుండి చురుకుగా నడుపుతున్న విషయాన్ని రిజిస్ట్రార్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "అకడమిక్ జ్ఞానంతో పాటు... డిప్లొమసీ, లీడర్షిప్, టీమ్‌వర్క్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రొఫెషనల్ నైపుణ్యాలు%-%ఇవన్నీ విద్యార్థులు అలవర్చుకోవడానికి క్లబ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రతి విద్యార్థి కనీసం ఒక క్లబ్‌లో చురుకుగా పాల్గొంటే భవిష్యత్తులో వారు ఏ వేదికలోనైనా ధైర్యంగా నిలబడగలరు" అని పిలుపు నిచ్చారు. క్లబ్‌ల ఏర్పాటులో మొదట ఇతర విశ్వవి ద్యాలయాలతో కలిసి కార్యక్రమాలు ప్రారంభించామని, భావాల మార్పిడికి అది అద్భుతమైన వేదికగా నిలిచిందని చెప్పారు. అనంతరం అపోలో విద్యార్థులే పూర్తి స్థాయి క్లబ్ వ్యవస్థను బలోపేతం చేసి, యూనివర్సిటీ క్యాంపస్‌లో సృజనాత్మకత, వైవిధ్యభరిత ఆలోచనలకు కొత్త ఊపును తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు ప్రొ. డి. జగదీశన్, డాక్టర్ రామయ్య ఇటుమల్ల, అపోలో మోడల్ యునైటెడ్ నేషన్స్ క్లబ్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధా పైపూరు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థులు ఉత్సాహంగా చర్చల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్లోబల్ ఇష్యూలపై అవగాహన, దౌత్యపరమైన ఆలోచన, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఈ వేదిక కీలకమైన అడుగుగా నిలిచింది.

# మదనపల్లి జిల్లా పాలనకు సర్వం సిద్ధం

- అన్నమయ్య జిల్లా కలెక్టర్ మదనపల్లిలో విస్తృత పర్యటన..
- సబ్ కలెక్టర్ తో కలిసి బీటీ కళాశాలను మరియు వివిధ భవనాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :-: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం మదనపల్లి లో విస్తృతంగా పర్యటించారు. సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి తో కలిసి తొలిగా జనగణమన గేయానికి రూపుదిద్దుకున్న బీటీ కళాశాల వద్దకు విచ్చేసి తనిఖీ చేపట్టారు. లైబ్రరీ, మరియు కళాశాలలోని వివిధ భవనాలను పరిశీలించారు. అనంతరం జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల, రెవిన్యూ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మదనపల్లి జిల్లా ను ప్రకటించిన నేపథ్యంలో కొత్త కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను ఈ నెలాఖరు లోపు ఏర్పాటు చేసి జనవరి 1 నుంచి మదనపల్లి జిల్లా కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్టు మీడియాకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, ఎలక్షన్ డ్యూటీ రాఘవ, ఆర్ఐ బాలసుబ్రమణ్యం, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## నగరపాలక సంస్థలో ఘనంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి.

నివాళులు అర్పించిన కమిషనర్ ఎన్.మౌర్య,



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి కమిషనర్ ఎన్. మౌర్య, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అధికారులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, సంఘ సంస్కర్తగా ఆయన అందించిన సేవలు అజరామరం అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పాటు పడిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక చట్టాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అటువంటి మహనీయుడు చూపించిన దారిలో నడిచి సమసమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డిసిపి ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, ఏసీపీ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## 111 జీవో నిబంధనలకు మంగళం

పేద్ద ఎత్తున కన్వెన్షన్ నిర్మాణం



**నేటి సాక్షి డిసెంబర్ 06: ప్రతినిధి :** రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపల్ జొన్నాడ గ్రామ పరిధిలో పేద్ద ఎత్తున కన్వెన్షన్ నిర్మాణ పనులు చక చక జరుగుతున్నాయి. నిబంధనలు ఏమాత్రం పట్టించు కోకుండా దర్జాగా కన్వెన్షన్ నిర్మాణం చేపట్టారు. ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా 111 జీవో అమలులో ఉంది. అయిన ఈ నిబంధనలు పట్టించు కోకుండా మున్సిపల్ అధికారులను ప్రసన్నం చేసుకుని నిర్మాణం చేపడుతున్నారు. ఈ నిర్మాణంపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందాయి అయినా ఇలాంటి చెల్లెలు చూసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కన్వెన్షన్ నిర్మాణం విషయంలో భారీగా ముడుకులు అన్యాయాన్ని విమర్శలు ఉన్నాయి. ఆమ్యామ్యాలకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని అక్కడి ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమ కన్వెన్షన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజల నుండి డిమాండ్లు వినిపిస్తున్నాయి.

## బి ఆర్ అంబేద్కర్ కి ఘనంగా నివాళులర్పించిన...

భారత సురక్ష సమితి నాయకులు



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా స్థానిక తహసిల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి భారత్ సురక్ష సమితి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు,ప్రధాన కార్యదర్శి న్యాయవాది అక్కినపల్లి కాశీనాథం,సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత, ఆర్థిక సామాజిక రాజకీయవేత్త అని ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మహిళల హక్కుల కొరకు కృషి చేశాడని ముఖ్యంగా దళితుల అభ్యున్నతి కొరకు పోరాటం చేసిన మహనీయుడని,ఆయన ఇచ్చిన నినాదాలు చదువు సమీకరించు పోరాడు నినాదాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కులరహిత సమాజం కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సింగం గంగాధర్,బిసి సంక్షేమ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు అరవ లక్ష్మి కే డి సి సి బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ కుర్షిత్ అలీ బండారి మల్లికార్జున్ నరేందుల శ్రీనివాస్ న్యాయవాది హనుమల్ల భుజంగం తునికి అంజన్న కొత్తకొండ బాలన్న గాదాసు భూమన్న ఎడమల వెంకట్ రెడ్డి బాసెట్టి ప్రభాకర్ సిరిపురం గంగారం రాయికల్ రామచంద్రం వడ్డేపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**నేటి సాక్షి, నారాయణపేట,డిసెంబర్ 6 :** నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ కె.రాములు, మండల్ కోఆర్డినేటర్ జే.మానస, యూత్ కోఆర్డినేటర్ ఏ.కవిత, బీఎస్పీ మండల్ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, ఏం.రాజు, ఉపాధి కూలీలు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొనారు.

# అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో జువ్వాడి నర్సింగ్ రావు

### సమానత్వ భావజాలాన్ని స్మరించిన కాంగ్రెస్ ఇంచార్జ్



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జువ్వాడి భవన్‌లో శ్రద్ధాంజలి కార్యక్రమం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మెట్ పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, న్యాయం మార్గాన్ని నేటి తరానికి చేరవేయడం కాలం తీరు అని ఆయన ఈ సందర్భం గా పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మెట్ పల్లిలో విగ్రహానికి నివాళులు

తరువాత నర్సింగ్ రావు మెట్ పల్లి పట్టణంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని అక్కడ కూడా పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి అర్పించారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలన్న అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజాకేంద్ర కార్యక్రమాల ద్వారా సాధిస్తామని నాయకులు భావ వ్యక్తం చేశారు. ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ తత్వాన్ని స్మరించుకున్నారు.

# అంబేద్కర్ వర్ధంతికి కోరుట్ల బీజేపీ నివాళులు

### రాజ్యాంగ నిర్మాత సేవలను స్మరించిన నేతలు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం భారత రాజ్యాంగ నిర్మాత, సమానత్వ శిల్పి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోరుట్ల బీజేపీ పట్టణ శాఖ తరపున శుక్రవారం ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు.

### ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి ప్రదాత

ఆయన చూపిన ప్రజాస్వామ్య స్ఫూర్తి, సామాజిక న్యాయ సిద్ధాంతాలు దేశాన్ని విశ్వవ్యాప్తంగా గౌరవనీయదేశంగా నిలబెట్టాయని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీనారాయణ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, ఫ్లోర్ లీడర్ మడవేని నరేష్, కౌన్సిలర్ పెండం గణేష్, ఇందూరి సత్యం, జిల్లా నాయకులు సూదవేని మహేష్, తిరుమల వాసు, పోతుగంటి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ, గుంటుక నాగరాజు పాల్గొన్నారు. అలాగే బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కళల సాయి చందు, నాయకులు రాగంశెట్టి సాయి, కంఠం శ్రీను తదితరులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి అర్పించారు.

# నిషేధిత మందులు, ఎరువులు విక్రయాలు అమ్మద్దు

- బి. కొత్తకోటలోని పలు ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ అధికారులు మెరుపు దాడి..
- నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత మందులు, ఎరువులు విక్రయాలు అమ్మద్దు..
- ఎక్కువ ధరలకు అమ్మితే దుకాణాలను సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తప్పవు.. రమణారావు



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :-: సామాజిక తనిఖీలల్లో భాగంగా శనివారం బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధి లోని పలు ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు పీలేరు ఏడీఏ రమణారావు, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ విచ్చేసి తనిఖీలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత మందులు, ఎరువులు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ అధికారి రమణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఏడీఏ రమణారావు మాట్లాడుతూ దుకాణదారులు ప్రతి ఒక్కరూ ఎరువులు, క్రిమిసంహారక మందులు అధిక ధరలకు అమ్మిన, నిషేధిత బయో మందులు, ఎరువులు విక్రయాలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని అధిక ధరలకు విక్రయాలు చేస్తున్న వారిపై ఫిర్యాదులు వస్తే అటువంటి వారి దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా దుకాణదారులు కొనుగోలు, అమ్మకాలు, ప్రస్తుత నిల్వ, రిజిస్టర్లలో కచ్చితంగా పొందుపరచాలని ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తే క్రమంగా బిల్లులు కూడా ఇవ్వాలని, తూకాలలో తేడాలు ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా అవగాహన పొంది రైతులు పంట మార్పిడి, ఆరుతడి పంటలు, ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏడీఏ వెంట బి. కొత్తకోట మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు..

# వావ్.! టేస్ట్..అదిరింది..సూపర్.!!

### కోరుట్లలో 'పచ్చటుకులు' తింటూ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే.!





- సాధారణ ప్రజల్లో కలిసిపోయిన విధానం స్థానికులను ఆకట్టుకుంది

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ఆయన నియోజకవర్గానికి ప్రథమ పౌరుడు.! కానీ..అతను చాలా సింపుల్.! అందరితో ఇట్టే కలిసిపోతారు.! 'సమస్య' ఎక్కడుంటే..అక్కడికి 'పరిష్కారం'గావెళ్లి ఓదారుస్తాడు.! నిత్యం జనాల్లో ఉంటూ..వారి సాదకబాధకాల్లో మమేకమవుతాడు.! ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ప్రకారం 'ముఖ్య అథితే' ఐనా..మిగితా సమయాల్లో.. సాధారణ పౌరుడిగా మసలుకుంటూ తన నిరాడంబరతను చాటుకుంటూ..'మా ఎమ్మెల్యే సాబ్..'! అనిపించుకుంటాడు. సరిగ్గా ఇలాంటి చిన్న ఘటనతో మరోసారి తన సింప్లిసిటీని చాటుకున్నారు.. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.! కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్‌పై, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న 'ఎఎన్ స్పెషల్ పచ్చటకుల పాయింట్' వద్ద శనివారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సాధారణ పౌరుడిలా 'పచ్చటుకులు' తింటూ స్థానికులతో మమేకమ య్యారు. రోజువారీ రాజకీయ కార్యక్రమాల్లో భాగంగా ఓ సాధారణ వ్యక్తిలా ప్రజలతో కలిసిపోయి.. వారితో నిల్చుని 'పచ్చటుకులు' తింటూ మాట్లాడిన తీరు అక్కడున్న వారిలో ప్రత్యేక ఆకర్షణగా మారింది.! అటుకులు.. మిరపకాయబజ్జి.. నిమ్మకాయపిండుకుని.. ఈ ప్రత్యేకమైన రుచిని ఆస్వాదిస్తూ.. ముచ్చటించిన వైనం ముచ్చటగొల్పిందనే చెప్పాలి.!

### ప్రజల సమస్యలు వింటూ.. అటుకులు ఆస్వాదిస్తూ..

ఎమ్మెల్యేను చూసిన స్థానికులు తమ సమస్యలు, అభిప్రాయాలు ముందుకు తెచ్చి చెప్పగా, సంజయ్ ఓర్పుగా విని స్పందించారు.! చిన్న చిన్న దుకాణాల్లోకే వెళ్లి వారి పరిస్థితిని తెలుసుకోవడం ద్వారా ప్రజా ప్రతినిధి ఎలా ఉండాలో మరోసారి చూపించారు. ఆయన తరచూ..నడుచుకుంటూ వెళుతూ దారినపోయే వారిని పలకరిస్తూ..రోడ్డుపక్కన దుకాణాల్లో కూర్చుని వారి వ్యాపార విషయాలు కనుక్కుంటూ.. అప్పుడప్పుడు.. అక్కడక్కడా హోటల్లలో కూర్చుని..జనం మధ్య చాయి తాగుతూ చర్చ పెట్టడం.. రాజకీయాలు.. బతుకుదెవుల గురించి డిస్కస్ చేయడం లాంటివి చేస్తూ..ప్రజల్లో తాను 'ఓ-ఫ్రెండ్'ననే ఫీల్ కల్పిస్తుండడం ఆయన ప్రత్యేకత.! ప్రజల్లో, ప్రజల కోసం, ప్రజల మధ్యే ఉండే తన స్వభావం మరోసారి ప్రదర్శించినట్లు అక్కడి ప్రజలు అభిప్రాయపడ్డారు.! ఇది కోరుట్లలో చర్చనీయాంశమైంది.!!

# అపోలోలో వరల్డ్ సాయిల్ డే

### ఫ్లవర్ గార్డెన్‌లో మొక్కలు నాటిన విద్యార్థులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, డిసెం. 6: వరల్డ్ సాయిల్ డేను పురస్కరించుకుని ది అపోలో యూనివర్శిటీ క్యాంపస్‌లో శనివారం మొక్కలు నాటారు. అపోలో ఎకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లాంటేషన్ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని ఫ్లవర్ గార్డెన్‌తో పాటు వివిధ ప్రాంగణంలో పెద్ద సంఖ్యలో పూల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి పూల మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణలో యువత ముందుండాలని, క్యాంపస్‌లో పచ్చదనాన్ని విస్తరించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని ఆయన అన్నారు. ఎకో క్లబ్ విద్యార్థులు కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకుని ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఫ్లవర్ గార్డెన్, మేరిగోల్డ్ గార్డెన్ ప్రాంతాల్లో విద్యార్థుల సందడి నెలకొంది. పూల మొక్కలను పెద్ద సంఖ్యలో నాటి ఆ ప్రాంగణాన్ని హరితవనంలా మార్చారు. గుంతలు త్రవ్వడం నుంచి నీరు పోయడం వరకు ప్రతి పనిలోనూ పాల్గొని పర్యావరణ పరిరక్షణలో తమ పాత్రను నిరూపించారు. పచ్చదనం పెరుగుదల క్యాంపస్ వాతావరణాన్ని శుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంలో ఎంత కీలకమో ఈ డ్రైవ్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అపోలో ఎకో క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. ఫిరోజ్ బేగం పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై ప్లాంటేషన్ డ్రైవ్‌ను విజయవంతం చేశారు.

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ నివాళులు



### అంబేద్కర్ సిద్ధాంతాలే సమాజానికి దారిదీపం

**నేటి సాక్షి - కోరుట్ల/మెట్ పల్లి రాధారపు నర్సయ్య :** డా. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మెట్ పల్లి, కోరుట్ల పట్టణాల్లోని ఆయన విగ్రహాలకు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారు శనివారం పుష్పమాలలు చేసి నివాళులు అర్పించారు.

### అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు..శక్తి.!

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, భారత ప్రజాస్వామ్యానికి దృఢమైన పునాది వేసిన మహానుభావుడ'ని పేర్కొన్నారు. అణగారిన వర్గాలు, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి సమాన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యం కోసం ఆయన చూపిన దిశ నేటికీ మార్గదర్శకమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంబేద్కర్ ఆలోచనలు యువతలో స్ఫూర్తిని నింపేలా అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### పల్లె ప్రజల కోసం కట్టుబడి పని చేస్తామన్న ఎమ్మెల్యే

'న్యాయం -సమానత్వం -స్వేచ్ఛ - సోదరభావం- అంబేద్కర్ ఇచ్చిన ఈ విలువలే మన దేశ ప్రగతికి మూలాధారం' అని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు. పేదల కోసం, పల్లె ప్రజల కోసం, విద్యావంతమైన సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొని అంబేద్కర్ తత్వాన్ని స్మరించుకున్నారు.

ఋ-

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
7 డిసెంబర్ 2025


# ఏపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మరో వెసులుబాటు

- ఇకపై ప్రజలకు భారముండదు..
- వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం..




**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :-: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు మరో వెసులుబాటు తీసుకొచ్చింది. రాష్ట్రంలో వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసింది. నామమాత్రపు స్టాంపు డ్యూటీతో రిజిస్ట్రేషన్లు చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కొత్త నిబంధనల ప్రకారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం ఆస్తి విలువ రూ.10 లక్షల లోపు ఉంటే రూ.100, అంతకంటే ఎక్కువ ఉంటే రూ.1000 స్టాంపు డ్యూటీగా వసూలు చేస్తారు. భూ యజమానులు మ-రణించిన తర్వాత వారసులకు సంక్రమించే ఆస్తులకు మాత్రమే ఈ ఫీజులు వర్తిస్తాయి. తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా వచ్చే భూముల విషయంలో ఇబ్బందులు ఉండేవి. గతంలో వారసులు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని కేవలం కాగితాలపై రాసుకునేవారు. కానీ ఈ మ్యుటేషన్లు (యాజమాన్య మార్పులు) సకాలంలో జరగడం లేదు. తహసీల్దార్ కార్యాలయాల్లో ఇబ్బందులుపడుతున్నారు. ఈ అంశంపై భారీగా ఫిర్యాదులు రావడంతో ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఒక వేళ వీలునామా రాయకుండా తల్లిదండ్రులు చనిపోతే వారి వారసులు ఆ ఆస్తుల్ని పంచుకుని, లిఖితపూర్వకంగా ఏకాభిప్రాయానికి వస్తే సరిపోతుంది. అలాంటి వారికి ఆస్తుల్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రూ.100 లేదా రూ.1000కే రిజిస్ట్రేషన్ చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారసత్వ వ్యవసాయ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను తగ్గించింది. గతంలో 2021లో విధించిన ఫీజులను ఇప్పుడు సవరించారు. ఆస్తి విలువ రూ.10 లక్షల లోపు ఉంటే కేవలం రూ.100 స్టాంపుడ్యూటీ చెల్లిస్తే సరిపోతుంది. అదే ఆస్తి విలువ రూ.10 లక్షలు దాటితే రూ.1,000 స్టాంపుడ్యూటీగా చెల్లించాలి. 2021కి ముందు వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములను కుటుంబ సభ్యులు భాగపంపిణీ చేసుకునేటప్పుడు, రిజిస్ట్రేషన్ విలువలో అత్యధిక వాటా ఉన్న ఒక సభ్యుడికి మినహాయింపు లభించేది. మిగిలిన ఇద్దరు సభ్యుల వాటాకు మాత్రం, ఆస్తి విలువలో 1% స్టాంపుడ్యూటీ వసూలు చేసేవారు. ఉదాహరణకు, రూ.15 లక్షల విలువైన ఆస్తిని ముగ్గురు కుటుంబ సభ్యులు సమానంగా పంచుకుంటే, రూ.5 లక్షలు మినహాయించి, మిగిలిన రూ.10 లక్షలపై 1% చొప్పున రూ.10,000 స్టాంపు రు-సుము చెల్లించాల్సి వచ్చేది. వారసత్వ ఆస్తిని కుటుంబ సభ్యుల్లో ఒకరు ఎక్కువగా, మిగిలినవారు తక్కువగా తీసుకుంటే, ఎక్కువగా పొందిన విలువపై 3% స్టాంపు రుసుము వసూలు చేయాలని ఆదేశించింది. ఇప్పుడు ఈ నిబంధనలను సరళతరం చేశారు. గతంలో నిబంధనల వల్ల రిజిస్ట్రేషన్ రుసుములు చిన్న, సన్నకారు రైతులకు భారంగా మారాయి. దీంతో వారు అధికారికంగా భూముల యాజమాన్యాన్ని మార్చుకోలేకపోతున్నారు. కేవలం 100 రూపాయల స్టాంపు పత్రాలపై ఒప్పందాలు చేసుకోవడం వల్ల, భూముల రికార్డులలో మార్పులు (మ్యుటేషన్) జరగడం లేదు. దీని వల్ల రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు కూడా రావడం లేదు. ఈ పరిస్థితి తరచుగా సివిల్ వివాదాలకు దారితీస్తోంది. ఉదాహరణకు, ఒక రైతు తన భూమిని అమ్మినప్పుడు, కుటుంబ సభ్యులందరూ వచ్చి సంతకాలు చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు కూడా సమర్పించాల్సి వస్తుంది. ఇది రైతులకు అదనపు భారం అవుతోంది. రైతులు తమ భూమిని తామే స్వాధీనంలో ఉంచుకున్నప్పటికీ, దాని రిజిస్ట్రేషన్ విలువపై మళ్లీ 1%, 3% చొప్పున స్టాంపు రుసుము ఎందుకు చెల్లించాలనేది వారి ప్రశ్న. ఈ అధిక ఖర్చుల వల్లనే వారు అధికారిక రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టలేకపోతున్నారు. అందుకే ఏపీ ప్రభుత్వం వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లపై కీలక నిర్ణయం తీసుకుంది. 'రిజిస్ట్రేషన్ విలువ రూ.10లక్షల వరకు ఉంటే స్టాంపు రుసుముగా రూ.100 తీసుకుంటారు. రిజిస్ట్రేషన్ విలువ రూ.10లక్షలకు మించితే రూ.1,000 చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రైతులు తమకు వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకుంటే, ఆటోమేటిక్‌గా ఆ భూముల యాజమాన్యం వారి పేరు మీదకు వస్తుంది. దీనివల్ల వారికి పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయబడతాయి. ఈ పాసుపుస్తకాలతో, ఆ భూములపై రైతులకు పూర్తి హక్కులు లభిస్తాయి. ఒకవేళ కుటుంబ పెద్ద వీలునామా రాయకుండానే మరణిస్తే, అప్పుడు ఆయన పేరు మీద ఉన్న ఆస్తులను ఆయన భార్య, పిల్లలు కలిసి పంచుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి సందర్భాలలోనే ప్రస్తుత ఉత్తర్వులు వర్తిస్తాయి. అయితే, ఈ ఉత్తర్వులు కేవలం వ్యవసాయ భూములకు మాత్రమే వర్తిస్తాయని స్పష్టం చేయబడింది. ఇతర ఆస్తులకు ఇవి వర్తించవు..

# కనివిని ఎరుగని రీతిలో అయ్యప్ప గ్రామోత్సవం





- వెల్లుబురిసిన భక్తజన సందోహం..
- శాంతికి, సౌభ్రాతృత్వానికి సరికొత్త అధ్యాయం..!
- హిందూ - ముస్లిం ఐక్యత చరిత్రలో ఓ అధ్యయనం
- జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :-: జిల్లా కేంద్రమైన రాయచోటి వేదికగా శుక్రవారం జరిగిన అయ్యప్ప స్వాముల గ్రామోత్సవం చరిత్రలో నిలిచిపోయే రీతిలో ఎక్కడా చిన్న అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎక్కడ గొడవలకు తావివ్వకుండా ఆదర్శవంతమైన శాంతియుత వాతావరణంలో హిందూ ముస్లిం ఐక్యతతో సజావుగా సాగిందని జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి శనివారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ ఆధ్యాత్మిక శోభాయాత్రలో దాదాపు 1500 నుండి 2000 మంది అయ్యప్ప స్వాములతో పాటు 3200 మందికి పైగా భక్తులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. పట్టణమంతా భక్తి పార్వస్యం లో తరించిందని ఎస్పీ పేర్కొన్నారు.

### ఎక్కడ అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ కట్టుదిట్టమైన ఏర్పాట్లు..

గత అనుభవాల దృష్ట్యా, ఈ గ్రామోత్సవాన్ని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి బృందం ఒక సవాలుగా స్వీకరించి, అత్యంత ప్రతిష్టాత్మకంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. జిల్లా అదనపు ఎస్పీ, రాయచోటి, మదనపల్లె డీఎస్పీల పర్యవేక్షణలో, 13 మంది సీఐలు, 28 మంది ఎస్ఐలు, స్పెషల్ పార్టీలు మరియు 340 మందికి పైగా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా పని చేసింది. భక్తుల భద్రతను, ట్రాఫిక్ నియంత్రణను పర్యవేక్షించడానికి డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ, రెవిన్యూ యంత్రాంగం మరియు అధికారుల సహకారం సమన్వయంతో సమ-ర్థవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

### అత్యంత హైలైట్ అయిన విషయం హిందూ - ముస్లిం ల మధ్య ఐక్యత.

ఈ గ్రామోత్సవంలో అత్యంత కనుచూపైన అందరినీ ఆకర్షించే దగ్గర విషయం చోటు చేసుకుంది. ఊరేగింపు మార్గంలో ముస్లిం సోదరులు స్వచ్ఛందంగా స్వాగత వేదికలను ఏర్పాటు చేశారు. వారు అయ్యప్ప స్వాములకు మంచినీరు, పండ్ల రసాలు (జ్యూస్), అరటి పండ్లను పంపిణీ చేసి తమ లోని భక్తిని చాటుకున్నారు. ఇరు వర్గాల మత పెద్దలు, యువకులు పరస్పరం గౌరవించుకుంటూ, మత సామరస్యాన్ని మాటల్లోనే కాకుండా చేతల్లో చూపించి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచారు.

### ఎస్పీ అభినందనలు..

ఈ చారిత్రక కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు, పగలు రాత్రి అనకుండా అంకితభావంతో పనిచేసిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని ఎస్పీ కొనియాడారు. ప్రశాంత వాతావరణాన్ని కాపాడి, ఐక్యతా భావాన్ని ప్రదర్శించిన రాయచోటి ప్రజలు, అయ్యప్ప స్వాములు, ముస్లిం మత పెద్దలు, యువకులు, మరియు భక్తులందరికీ జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

# ఇప్పపల్లి రైతుల ఆవేదన..అరణ్య రోదన





- సూరమ్మ ప్రాజెక్టు భూ సేకరణపై 50 లక్షల పరిహారం డిమాండ్
- చిన్న-సన్నకారు రైతుల జీవనాధారంపై ఆందోళన

**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** సూరమ్మ ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పపల్లి గ్రామంలో భూముల సేకరణ ప్రారంభం కావడంతో, తమ జీవనాధారం కోల్పోయే పరిస్థితుల్లో ఉన్న చిన్న, సన్నకారు రైతులు ఎకరాకు 50 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### భూ కోల్పోతున్న రైతుల బాధ.!

సూరమ్మ ప్రాజెక్టు కింద ఇప్పపల్లి గ్రామం నుంచి విస్తృత భూములు సేకరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు వేగవంతం చేస్తోంది. ఈ నేపథ్యంలో తమ కుటుంబాలు పూర్తిగా వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నామని, భూములు కోల్పోతే బతుకుదెరువు దెబ్బతింటుందని రైతులు వేదన వ్యక్తం చేస్తున్నారు. 'రెక్క ఆడనిది- డొక్కా ఆడదు.. మా పొలాలే మా ప్రాణం..అవి పోతే మా పిల్లల భవిష్యత్తు చీకట్లోకి నెట్టబడుతుంది.. అంటూ పలువురు రైతులు ఆవేదనతో చెప్పారు. గ్రామంలో భూములు పోతున్న వారిలో దాదాపు అందరూ చిన్న, సన్నకారు రైతులే కావడం పరిస్థితికి మరింత తీవ్రతను తెచ్చిపెట్టింది.

సాధారణ భూమి ధరలు మాకు నష్టం భర్తీ చేయవు

ప్రభుత్వం నిర్ణయించే సాధారణ భూమి ధరలు తమ నష్టాన్ని తీర్చలేవని రైతులు స్పష్టం చేస్తున్నారు. దశాబ్దాలుగా సాగు చేస్తూ వచ్చి ఇప్పుడు ఆకస్మికంగా భూములు కోల్పోవడం తమకు తీవ్ర వెన్నుతోలు అవుతుందని వారు తెలిపారు. 'భూమి ఒకసారి పోయిందంటే తిరిగి సంపాదించడం సాధ్యం కాదు. మా కుటుంబాలను నిలబెట్టే మార్గం ఉండాలంటే ఎకరాకు కనీసం 50 లక్షల రూపాయలు ఇవ్వాలి. అప్పుడే కొంత భరోసా కలుగుతుంద'ని రైతులు చెబుతున్నారు. సూరమ్మ ప్రాజెక్టు నిర్మాణం అవసరమన్న భావన ఉన్నప్పటికీ, రైతుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సరైన పరిహారం ఇవ్వాలని వారు కోరుతున్నారు.

### గ్రామ రైతుల ఏకగ్రీవ వినతి

భూముల సేకరణపై గ్రామంలో రైతులంతా ఒకే తీర్మానానికి వచ్చారు. ఎకరాకు 50 లక్షల పరిహారంపై రాజీ లేదు అని స్పష్టం చేశారు. రైతుల తరఫున మాట్లాడిన యాగండ్ల రమేష్ గౌడ్, 'ప్రాజెక్టు అభివృద్ధి కోసం కావచ్చు- కానీ మేము రైతుల భవిష్యత్తు కూడా అంతే ముఖ్యమని ప్రభుత్వం గుర్తించాలి. మా గ్రామ రైతన్నలందరం కలిసి ఎకరాకు 50 లక్షలు ఇస్తేనే భూముల ఇవ్వడానికి సిద్ధమంటున్నాం. ఇది మా సమగ్ర వినత'ని తెలిపారు. రైతులు తమ కుటుంబాలు, పంటలు మరియు భవిష్యత్తు కోసం ఈ డిమాండ్ న్యాయసమ్మతమైందని ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నారు.

# ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



**నేటి సాక్షి, ధర్మారం (డిసెంబర్ 6) :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో శనివారం భారత రాజ్యాంగ పితామహుడు సామాజిక సంఘసంస్కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను దళిత బహుజన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... దేశానికి ఆదర్శ ప్రాయుడు భీమ్రావు అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగాలన్నారు. సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్ర వేసిన అంబేద్కర్ ఈ దేశ సామాజిక వ్యవస్థ ఆధారంగా నిరూపమాన అధ్యాయనంతో జాతియోద్యమ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే రాజ్యాంగాన్ని అందించాడని అన్నారు. అంబేద్కర్ సేవలు ఆలోచనలు మానవ మర్యాద కోసం అంతరాలు లేని సమాజం కోసం దోపిడీపీడనలు లేని వ్యవస్థ నిర్మాణం కోసమనే సృహలు భారతీయ సమాజం కలిగి ఉన్నందు వల్లే ఆయన దూరమై దశాబ్దాలు దాటిన ప్రజలు ఆయన జయంతులు, వర్ధాంతు లు జరుపుకుంటున్నారని అన్నారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ పై అంబేద్కర్ అభిప్రాయాలు ఏర్పాటు చేసిన ప్రకరణ మూడు తెలంగాణ రాష్ట్ర పోరాటానికి తాత్విక సమర్థతను ఇచ్చాయన్నారు. ఆధునిక భారతీయ పునర్జీవ ఉద్యమ వెలుగుగా కొనసాగిన అంబేద్కర్ చేసిన సేవలు ఘననీయమన్నారు. ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యంలో అందరూ సమానమేనని నిరూపించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జాతీయ నాయకులు బొల్లి స్వామి, మాజీ ఎంపీటీసీ కాంపల్లి చంద్రశేఖర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ లు కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశం గౌడ్, నాయకులు దేవి రాజలింగయ్య, మేడవేణి తిరుపతి, ద్యాగేటి ఉదయ్, మాజీ ఎంపీటీసీ తుమ్మల రాంబాబు- మానస, పుస్కూరి రామారావు, సుంచు మల్లేశం, దేవి లావణ్య, బొల్లి నందయ్య, మద్దునాల రాజమల్లు, బొమ్మగాని సతీష్ కుమార్, రామిళ్ళ బాపు, దేవి రాజారాం, నారా ప్రేమ్ సాగర్, కరేటి వేణు, పెరుమాండ్ల ప్రసాద్, రాచమల్ల సత్యనారాయణ, దేవి కిషోర్, దేవి అజయ్, దాసరి శారద, విద్యామారి రాజేందర్, గుండేటి శ్రీనివాస్, గుంటుకు శ్రీనివాస్, సంభోజి రవీందర్, ముల్కాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వర్తించాలి



**నేటి సాక్షి - భీమారం ( రాధారపు నర్సయ్య ) :** భీమారం మండలంలో పీఓల కు నిర్వహించిన ఎలక్షన్ ట్రైనింగ్ కార్యక్రమాల్లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ట్రైనింగ్‌లో పాల్గొన్న పీఓలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలకమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు.ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో ఎన్నికల నిబంధనలు అనుసరించి నిర్వహించాలనే బాధ్యత పీఓలకు ఉందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి కె. రాము, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు గుర్తులు కేటాయింపు

### ఎన్నికల అధికారి పాలెం శివయ్య...



**నేటి సాక్షి నారాయణపేట, డిసెంబర్ 6 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రామ సర్పంచ్, ఆయా వార్డు సభ్యుల ఎన్నికల గుర్తులు కేటాయించడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాలెం శివయ్య, జి. లక్ష్మయ్య లు తెలిపారు. శనివారం మరికేలో స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థులు చెన్నయ్య కు గుర్తు, జోగు రామ స్వామికి కత్తెర గుర్తు, బ్యాగరి రవికి బ్యాట్ గుర్తు, సీమ శివకుమార్ కు బ్యాట్ గుర్తు లను కేటాయించడం జరిగిందని వారు వివరించారు. అదేవిధంగా మరికల్ గ్రామంలోని ఆయా వార్డులలో నామినేషన్ వేసిన సభ్యులకు గుర్తులు కేటాయించడం జరిగిందని వారు వివరించారు. ఈ సమావేశంలో మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మిథున్ రెడ్డికి బెయిలొచ్చిన శుభ సందర్భంలో...

**కుమార్ గిరి కొండపై ప్రత్యేక పూజలు..**

**కావడీ మోసి మొక్కు తీర్చుకున్న జీడీ నెల్లూరు వైసీపీ సమన్వయకర్త**



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :–: లోక్ సభ ప్యానల్ స్పీకర్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి కి బెయిల్ వచ్చిన శుభ సందర్భంగా జీడీ నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో కఠోర ఉపవాస దీక్షతో కావడీ మోస్తూ తమలోని భక్తిని చాటుకున్నారు. కార్వేటి నగరంలోని సుబ్రహ్మణ్యస్వామి కి భక్తిశ్రద్ధలతో కావడి చెల్లింపు కార్యక్రమం శనివారం వందలాది మంది భక్తుల ఐక్యతలో నడక బాటు చేపట్టి సుబ్రహ్మణ్యస్వామి వారి చెంతకు కావడీతో వచ్చి వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి బెయిలు రాకముందు వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారిని వేడుకవడం జరిగింది. మిథున్ రెడ్డికి త్వరగా బెయిల్ రాగానే స్వామి వారి చెంతకు కామెడీ తో వస్తానని వేడుకున్నామని ఆయనకు బెయిల్ వచ్చిన శుభ సందర్భంగా కార్వేటి నగరం మండల కేంద్రమైన కుమార గిరి పైవలసిన శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారికి అత్యంత భక్తిశ్రద్ధలతో కావడీ చెల్లింపు కార్యక్రమాన్ని పూర్తి చేసామని కృపా లక్ష్మీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు..

# ఆశీర్వదించండి..గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**ముంజపల్లి సర్పంచ్ అభ్యర్థి మందపెల్లి శ్రీనివాస్**



**నేటి సాక్షి, ఎండపల్లి:** స్థానిక ఎన్నికల పోరులో సర్పంచ్ అభ్యర్థులు ప్రజాదరణ పొందేందుకు తమదైన శైలిలో ప్రచారం సాగిస్తున్నారు. మండలంలోని ముంజంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మందపెల్లి శ్రీనివాస్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పలు హామీలను ప్రకటించారు. గ్రామ ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటి సత్వర పరిష్కారమే తన ముఖ్య ధ్యేయమని తెలిపారు. గ్రామం లో బోటి గడ్డ వరకు కొత్త రహదారి నిర్మాణం, గ్రామ దేవతల అభ్యుదయానికి పోచమ్మ గుడి, ఎల్లమ్మ గుడి అభివృద్ధి, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి గెలిచిన వారంలో రూ.2,01,116 విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు. సర్వజన సదుపాయాల మెరుగుదల కోసం రేకులతో నూతన బస్టాండ్ నిర్మాణం, ఎస్సీ కాలనీ వరకు విద్యుత్ దీపాల ఏర్పాటు, ప్రతి ఇంటికి సీసీ రోడ్లు నిర్మాణం, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేశారు. సామాజిక సేవలో భాగంగా గ్రామంలో ఆడబిడ్డ పుడితే రూ.5,000 కానుక, గ్రామంలో ఎవరు మరణించినా కుటుంబానికి రూ.5,000 పరామర్శ సహాయం అందిస్తానని చెప్పారు. సర్పంచ్ పదవి గ్రామాభివృద్ధికి వినియోగిస్తానని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని, గ్రామ సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటానని శ్రీనివాస్ అన్నారు. ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపించాలని గ్రామస్థులను ఆయన ఓటు అభ్యర్థిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ .శ్రీ రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని సుభాష్ చంద్ర బోస్ నగర్ –బి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ఆకర్షితులై మహమ్మద్ హనీఫ్ గారి ఆధ్వర్యంలో లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి సమక్షంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేవ–ంమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలియచేసారు. పార్టీ లో చేరిన వారు నవీన్ గౌడ్, కృష్ణ గౌడ్, ప్రభు గౌడ్, ప్రశాంత్ కుమార్, మహమ్మద్ జైబుయిన్ , విష్ణు వర్ధన్, ఎల్లయ్య, రాములు, వెంకటయ్య, మధు–సూదన్ గౌడ్, ప్రభావతి , వెంకటమ్మ , హాలీ బేగం, నాగరాణి, అరుణ , లావణ్య, రాణి, పద్మమ్మ, యాదమ్మ, వనిత గార్లు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# 63వ హోం గార్డుల రైజింగ్ డే ఘనంగా నిర్వహణ

- విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోం గార్డులకు ప్రశంస పత్రాలు
- హోంగార్డ్ వ్యవస్థ పోలీస్ శాఖలో అంతర్భాగమే వారి సంక్షేమానికి కృషి
- పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నేటి సాక్షి,నారాయణపేట డిసెంబర్ 6 :**నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 63వ హోం గార్డుల (ఆవిర్భావ దినోత్సవం) రైజింగ్ డే ను శనివారం రోజు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పరేడ్ అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో హోం గార్డులతో ఇంటరాక్ట్ అయిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌లి వారి సమస్యలను వివరంగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...**

ప్రజా భద్రత, విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ వంటి కీలక రంగాల్లో హోం గార్డులు పోలీస్ శాఖలో అంతర్భాగంగా కలిపి పనిచేస్తూ, నిష్ఠ, నిబద్ధతతో అద్భుత సేవలు అందిస్తున్నారని అన్నారు. నేరాల నివారణలో, కమ్యూనిటీ పోలీసింగ్‌లో, అత్యవసర సేవల్లో హోం గార్డుల పాత్ర అపారమైందన్నారు. హోం గార్డుల సంక్షేమంపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు. రోజువారీ వేతనం ₹921 నుండి ₹1000 కు ప్రభుత్వం పెంచిందని, హోం గార్డు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే యాక్సిస్, హెచ్డీఫ్సీ బ్యాంకుల ద్వారా ₹30 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుందని, ఔట్ పేషెంట్ చికిత్సకు ₹10,000 సహాయం, సహజ మరణం / ప్రమాద మరణాలకు యాక్సిస్ బ్యాంక్ ద్వారా 5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు పరిశీలనలో ఉందని, కొత్త హోం గార్డ్ పోస్టులు రిక్రూట్మెంట్ పరిశీలనలో ఉంది అని తెలిపారు.

**ఎస్పీ వినీత్ మాట్లాడుతూ...**

హోంగార్డ్ వ్యవస్థ పోలీస్ శాఖలు అంతర్భాగంగా పనిచేస్తుందని వారి అసాధారణ కర్తవ్యనిర్వహణ చేసే ప్రతి ఒక్క హోం గార్డు అధికారికి నా ప్రత్యేక సెల్యూట్. మీ సేవలకు పోలీస్ శాఖ తరపున పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది బాగా పని చేసిన హోంగార్డులకు ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగిందని, పోలీసులతో పాటు నన్ను సౌకర్యాలు కల్పించడంతోపాటు విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. హోం గార్డుల ఆరోగ్యం, ఫిట్నెస్, టీమ్ స్పిరిట్ పెంపునకుగాను వాలీబాల్, కబడ్డీ, 100 మీటర్ల రన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించామని, క్రీడలలో గెలుపొందిన వారికి, పోలీసు శాఖలో బాగా పని చేసిన హోం గార్డులకు ఎస్పీ మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్,డీఎస్పీ నల్లపు లింగయ్య,హోం గార్డ్స్ ఇన్చార్జ్ మద్దయ్య, శ్వేత, జిల్లాలోని హోం గార్డులు పాల్గొన్నారు.

# హోంగార్డుల సేవలు వెలకట్టలేనివి.!






- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్
- ఘనంగా 63వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం
- నిస్వార్థ సేవతో పోలీసు వ్యవస్థకు బలమైన తోడ్పాటు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో 63వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పరేడ్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు.

**శాంతిభద్రతల పరిరక్షణలో హోంగార్డుల పాత్ర కీలకం**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హోం గార్డ్స్ నేడు దేశవ్యాప్తంగా పోలీస్ శాఖకు బలమైన సహాయక శక్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, ఉత్సవాలు, ఎన్నికల బందోబస్తు, నైట్ పెట్రోలింగ్, నేరాల నిరోధం వంటి కీలక బాధ్యతల్లో హోం గార్డ్స్ నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల భద్రత కోసం చేస్తున్న సేవలు అపూ–ర్వమని ఎస్పీ అభినందించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ విధుల్లో నిజాయితీతో వ్యవహరిస్తున్న హోంగార్డుల కృషిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.

**కళాబృందం చైతన్య స్రవంతి..సైబర్ మోసాల నుండి బాలికల భద్రత వరకు అవగాహన**

జిల్లాలో హోంగార్డుల కళాబృందం సామాజిక సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో విశేషపాత్ర పోషిస్తున్నదని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాలు, మూఢనమ్మకాల నిర్మూలన వంటి అంశాలపై కళారూపంలో ప్రజలకు చైతన్యం తీసుకువస్తున్న కళాబృందం సేవలను ఆయన మెచ్చుకున్నారు. షీ టీమ్స్‌తో కలిసి పాఠశాలలు, కళాశాలల్లో బాలికల భద్రతపై సదస్సులు నిర్వహిస్తూ మహిళల రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో విజేతగా నిలిచిన హోం గార్డులకు బహుమతులు పంపిణీ చేయడంతో పాటు, కళాబృంద సభ్యులను ఘనంగా సన్మానించారు.

**సంక్షేమ చర్యలు..అలవెన్సుల పెంపు నుండి వైద్య సదుపాయాల వరకు**

హోంగార్డుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పలు చర్యలను ఈ సందర్భంగా ఎస్పీ వివరించారు. డ్యూటీ అలవెన్స్‌ను రూ.921 నుండి రూ.1,000కి పెంపు, ట్రాఫిక్ విధుల్లో 30% ప్యాల్యూషన్ హజార్డ్ అలవెన్స్, పరేడ్ అలవెన్స్‌ను రూ.100 నుండి రూ.200కి పెంపు వంటి ప్రయోజనాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. అదనంగా, సహజ మరియు ప్రమాద మరణాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, వూలెన్ జాకెట్లు, రెయిన్‌కోట్లు పంపిణీ, వైద్య సేవల కోసం హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకుల సహకారంతో ప్రత్యేక మెడికల్ బీమా పథకం అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. కొత్త నియామకాలు, ఆరోగ్యశ్రీ సదుపాయాలు, 2 బిహెచ్కే గృహ కేటాయింపులు వంటి ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. చివరిగా, హోంగార్డులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా భద్రత కోసం ఇదే సేవా భావంతో కొనసాగాలని ఎస్పీ కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి ఐపీఎస్, రిజర్వ్ సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

# ఎన్నికల దుష్ప్రవర్తనపై జీరో టాలరెన్స్

- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్
- చెక్ పోస్టులు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం
- జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు




నేటి సాక్షి – జగిత్యాల ( రాధారపు నర్సయ్య )

సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపట్నం చెక్‌పోస్ట్‌ను పరిశీలిస్తూ తనిఖీ వ్యవస్థను సమీక్షించారు. ప్రతి వాహనాన్ని పకడ్బందీగా చెక్ చేయాలని, అక్రమ నగదు, మద్యం, బహుమతుల రూపంలో జరిగే ఎలాంటి ఎన్నికల ప్రలోభాలకూ తావులేకుండా కఠిన నిఘా కొనసాగుతున్నట్లు తెలిపారు.

**ఎన్నికల వాతావరణంలో పర్యవేక్షణ బలోపేతం**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అవసరమైన పత్రాలు లేకుండా పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్తే సీజ్ చేయడం అవశ్యమవుతుంది. ప్రజలు మరియు నాయకులు చట్టం ప్రకారం పత్రాలు వెంట ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై ఎలాంటి మినహాయింపు లేకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పోలింగ్ కేంద్రాల భద్రత పరిశీలన..మౌలిక సదుపాయాలపై దృష్టి**

అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిషన్ రావ్ పేట గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రహరీ గోడ, విద్యుత్ సరఫరా, తాగునీరు, ప్రవేశ ద్వారాల వంటి మౌలిక వసతులను పరిశీలించి ఎన్నికల రోజున ఎలాంటి అంతరాయం లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయి–ంలో సిద్ధంగా ఉన్నదని తెలిపారు.ఎస్పీతో ధర్మపురి సీఐ రాం నరసింహ రెడ్డి, ఎస్ఐలు మహేష్, ఉదయ్, చెక్‌పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిసిల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన అమరుడు సాయి ఈశ్వర్ చారి

- 'ఇకనైనా బిసిలు ఏకం కావాలి' టీఆర్‌పీ, ప్రజా సంఘాల పిలుపు
- 42% రిజర్వేషన్ల కోసం పోరాడిన అతని త్యాగం వృర్థం కాకూడదన్న సంకల్పం
- అమరుడి అంతిమయాత్ర వైపు జనం రద్దీ



**నేటి సాక్షి - జగద్గిరిగుట్ట :** బిసిల 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రాణత్యాగం చేసిన సాయి ఈశ్వర్ చారి అంతిమ యాత్ర హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్ట వద్ద ఆయన నివాసం నుంచి ప్రారంభమైన సందర్భంగా విరాళ్లు, ఆవేదనల నడుమ వేలాది మందికిపైగా ప్రజలు హాజరయ్యారు. 'అమరహే సాయి ఈశ్వర్ చారి' నినాదాలతో ప్రాంతమంతా మార్మోగింది. బిసిల హక్కుల కోసం ఇంతటి త్యాగం చేసిన నాయకుడి మరణం మొత్తం బిసి సమాజాన్ని విషాదంలో ముంచింది.

### ఇప్పటికైనా బిసిలు ఏకం కావాలి- ప్రజా సంఘాల నాయకుల పిలుపు

టిఆర్పీ, బిసి సంఘాలు, ప్రజా సంఘాల నేతలు అంతిమయాత్రలో పాల్గొని బిసి సమాజం ఇకనైనా చైతన్యంగా, ఏకమై తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈశ్వర్ చారి పోరాట స్ఫూర్తి బిసిలను ఏకం చేసే శక్తిగా మారాలని ఆకాంక్షించారు. ఈశ్వర్ చారి కుటుంబ సభ్యుల రోదనలు అంతిమయాత్రలో హృదయాలను పగిల్చాయి. వారి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని నేతలు కోరారు. అంతిమయాత్రలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఆకుల హన్మాండ్లు, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్, తెలంగాణ శ్యాం, టిఆర్పీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బాస రమేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల సందీప్ పటేల్, మెట్‌పల్లి మండల-పట్టణ అధ్యక్షులు గొర్రె భీమన్న, హైమద్ పాషా, దికొండ మురళి తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు పరామర్శ తెలిపారు. అమరుడు ఈశ్వర్ చారి చూపించిన మార్గం బిసి సమాజ హక్కుల కోసం మరింత పటిష్టమైన ఉద్యమానికి దారితీయాలని అందరూ ఏకగ్రీవంగా అభిలషించారు.

# కోరుట్లలో..'ఆరాట్టు ఉత్సవం-ఆధ్యాత్మిక శోభ'



- శరణం అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన మహాదేవ స్వామి ఆలయం
- ఆలయాభివృద్ధికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్లలో ప్రతి సంవత్సరం వైభవంగా జరిగే అయ్యప్ప స్వామి ఆరాట్టు ఉత్సవం ఈసారి మరింత ఘనంగా నిర్వహించారు. శ్రీ మహాదేవ స్వామి ఆలయం ప్రాంగణం భక్తుల సందోహంతో కిటకిటలాడగా, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

### భక్తి శ్రద్ధల నడుమ జరిగిన ఆరాట్టు మహోత్సవం

కోరుట్లలోని శ్రీ మహాదేవ స్వామి వారి ఆలయంలో ఆద్యంతం ఆధ్యాత్మికంగా జరిగిన అయ్యప్ప ఆరాట్టు ఉత్సవం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్దఎత్తున ఆలయానికి చేరుకుని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పల్లకీ సేవ, మేళతాళాలు, భజన బృందాల సంకీర్తనలు ఆలయవాతావరణాన్ని మరింత భక్తిమయంగా మార్చాయి. అయ్యప్పమాలధారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక దర్శనాలు చేసుకున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్నివయసుల భక్తులు ఉత్సాహంగా పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి స్వామి చరణాల్లో భక్తి నివేదనలు సమర్పించారు.

### పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే. సంకల్పాల కోసం ప్రార్థన

ఆరాట్టు ఉత్సవం సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారికి హారతులు ఇచ్చి, నైవేద్యాలు సమర్పించిన తర్వాత ఆయన భక్తుల సంకల్పాలు నెరవేరాలని ప్రార్థించడం జరిగింది. అనంతరం ఆయన ఆలయ పురోహితులతో మాట్లాడి ఇప్పుడున్న సౌకర్యాలు, భక్తుల రాకపోకల విషయాలను పరిశీలించారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఎమ్మెల్యే నమస్కారాలు తెలియజేసి, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, ఐక్యతను అందిస్తాయని పేర్కొన్నారు.

### ఆలయాభివృద్ధికి నూతన ప్రణాళికలు : ఎమ్మెల్యే హామీ

భక్తుల సంఖ్య నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో ఆలయంలో మరిన్ని వసతులు కల్పించే అవసరాన్ని ఎమ్మెల్యే సంజయ్ ప్రస్తావించారు. పార్కింగ్ స్థలం విస్తరణ, తాగునీటి సదుపాయాలు, రహదారి మరమ్మతులు, దీపాలంకరణ, ఆవర్తనం అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఆలయ ఆవరణ అభివృద్ధికి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా కోరుట్ల ప్రాంతం రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# పెద్దపులి నాగారంలో వేడెక్కిన రాజకీయం

### ఈ గట్టునుంటావా == ఆ గట్టునుంటావా..???



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 06:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... రోజురోజుకు వేడెక్కుతున్న రాజకీయం... పోటాపోటీన ప్రచారాలు... బిజెపి పార్టీ తరపున కుండే కుమార్ బరిలో ఉండగా.. కాంగ్రెస్ పార్టీ తరఫున కుండే ఈశ్వరయ్య, టిఆర్ఎస్ పార్టీ తరఫున బండారి లింగం ముదిరాజ్, స్వతంత్ర అభ్యర్థులుగా.. పాతర్ల సత్యనారాయణ, పల్నాటి యాదయ్య నేత, పల్నాటి అశోక్ నేత, సర్పంచ్ బరిలో ఉన్నారు... గ్రామంలో హామీల వర్షం కురిపిస్తున్న నాయకులు... గ్రామం లో మొత్తం ఒక పండుగ వాతావరణం నెలకొంది.. మహేశ్వరం నియోజకవర్గం లో మూడో విడత రావడంతో.. నాయకులు.. ఆలోచించి అడుగులు వేయడం జరుగుతుంది ప్రచారంలో భాగంగా సోషల్ మీడియాను వాడుకుంటున్న నాయకులు.. వార్డు మెంబర్లు సైతం.. పెద్ద ఎత్తున హామీలు వార్డు సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది డిసెంబర్ 17వ తారీఖున జరిగే పోలింగ్లో మరి విజేతగా ఎవరు ఉండబోతారు అని ఆసక్తికరంగా గ్రామ ప్రజలు వేచి చూడడం జరుగుతుంది.. ఈ విషయం అలా ఉండగా.. ప్రజలు మాత్రం.. అభివృద్ధి ఎవరైతే చేస్తారో.. ప్రజల సమస్యలు.. తీర్చే వ్యక్తి గ్రామంలో ఎప్పుడు అందుబాటులో ఉండే వ్యక్తి కావాలని అలాంటి వారికే ఓటు వేస్తామని స్పష్టంగా ఉన్నట్లు అర్థమవుతుంది ఇప్పటివరకు 9 మంది సర్పంచులు మాజీలుగా మిగిలిపోవడం జరిగింది..10వ సర్పంచ్ గా వస్తారో అని వేచి చూస్తున్నా గ్రామ ప్రజలు

# సూర్యకిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి



**శీ సాక్షి తిరుపతి(బాదూరు బాల) తిరుపతి రూరల్ :** భారతదేశానికి ఆత్మగా నిలిచి రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న డియర్ అంబేద్కర్ వర్ధంతి తిరుపతి రూరల్ ఓటేరులో ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షులు సూర్య కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ముందుగా ఓటేరు కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సూర్యకిరణ్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆ మహనీయుని స్మృతికి ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు నేడు సమాజంలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందంటే వారి స్వరం బలంగా వినిపిస్తుందంటే వారు తగిన రక్షణ గౌరవం పొందుతున్నారంటే దానికి కారణం డా. బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అణగాగారిన వర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన పూర్తి ప్రదాత అంబేద్కరని ఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందాం, రాజ్యాంగం హక్కులతోపాటు బాధ్యతలనూ పాటించడమే ఆయన మనకు ఇచ్చిన గొప్ప వరమని అన్నారు ప్రముఖ స్వాతంత్ర యోధులు రామకృష్ణారావు జ్ఞాపకార్థం ఓటేరు కూడలిలో అంబేద్కర్ విగ్రహం స్థాపించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ & ఎస్టి హక్కుల సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షులు సూర్యకిరణ్, టిడిపి నాయుకులు ఇస్మాయిల్ భాయ్, టీడీపీ అధ్యక్షులు మోహన్, మహేష్, గోపాల్, మురుగయ్య, ఏసురత్నం, సుదర్శన్, రంగయ్య,సిద్ధారెడ్డి, విశ్వనాథ్ గ్రామస్థులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

### జగిత్యాల ఆర్డీవో మధుసూదన్



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** వయోవృద్ధులైన తల్లిదండ్రులను పోషించాల్సిన భాద్యత పిల్లలదేనని విస్మరిస్తే జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి. మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వృద్ధుల నిరాధరణ కేసులను విచారించారు. జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామానికి చెందిన గుర్రాల రాజవ్వ, గొల్లపల్లి మండలం మల్లన్నపేట్ కు చెందిన శేకుట గంగన్న, రాయికల్ మండలం అల్లీపూర్ కు చెందిన దాసరి లక్ష్మీబాయి,కొడిమ్యాల మండలం పూడూర్ కు చెందిన బేతేల్లి వసంత ల కొడుకులు, కోడళ్ళు, కూతుర్లను ఆర్డీవో విచారించారు. వయో వృద్ధుల తరపున సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తన వాదనలు వినిపించారు. ఈ విచారణ ల్లో ఏ. వో. రవికాంత్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ అధికారులు పి. హన్మంత్ రెడ్డి, వెల్ ముల ప్రకాష్ రావు, ఎఫ్. ఆర్. వో. కొండయ్య, సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణార్చన, తదితరులు పాల్గొన్నారు.


# అందరికీ అందుబాటులో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**నేటి సాక్షి:** ఈరోజు 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న..

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ సింహపురి కాలనీ బీఆర్ఎస్ నాయకులు మణి వారి స్వగృహంలో ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ బెంబడి బుచ్చిరెడ్డి, నాయకులు అశోక రెడ్డి, అంజి రెడ్డి, రాజీ రెడ్డి, దుర్గారావు మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

# ప్రతి ఒక్కరు అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలి



## సామాజిక వేత్త.. డాక్టర్. నాగన్న......

**నేటి సాక్షి. పాములపాడు 06 :** మండల కేంద్రమైన పాములపాడులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సామాజిక వేత్త డాక్టర్ డి.నాగన్న, భామ్సెప్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కంచర్ల హరిప్రసాద్, ఎస్ఐ-కే.సురేష్ బాబు, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల అబ్రహం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గట్టు శంకర్ గౌడ్, బీసీ సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తుల. సంజీవరాయుడు, డీవీఎంసీ మెంబర్ లింగాల. నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్ సయ్యద్.ముర్తుజా అలీ, ప్రజాసంకల్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భముగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఈరోజు డిసెంబరు 6వ తేదీకి చాలా ప్రాముఖ్యత వుంది.బాబా సాహెబ్ అంబేద్కర్ అమరుడయిన రోజు 6 డిసెంబరు 1956 కనుక ఆయన దళిత, గిరిజన, శ్రమ జీవుల, స్త్రీల బానిస విముక్తి, హక్కులు కల్పించిన మహనీయుడు, మైనారిటీ,సమస్త పీడిత ప్రజల హక్కులకై రాజ్యాంగ బద్దంగా ఆయన పోరాడడమే గాక ఆ హక్కులను రాజ్యాంగంలో పొందుపరచిన మహనీయుడు అంబేద్కర్.ఫూలే ప్రారంభించిన సామాజిక న్యాయ సిద్దాంతాన్ని అభివృద్ధి చేసి కొనసాగించడంతో పాటు, తాను రూపొందించిన,కుల నిర్మూలనా సిద్ధాంతాన్ని సామాజిక న్యాయ సిద్ధాంతంతో జోడించి కృషి చేసిన సిద్దాంత వేత్త అంబేద్కర్.మన దేశ ప్రజల బాధలకు కారణం అయిన మనుస్మృతిని దహనం చేసినవాడు అంబేద్కర్. డిసెంబరు 6వ తారీఖుననే 1992లో మనువాద,మతోన్మాద శక్తులు బాబ్రీ మసీదుని కూల్చారు. అంబేద్కర్ ప్రారంభించిన మనువాద వ్యతిరేక పోరాటం ఆపవలసింది కాదని మరింత శక్తివంతంగా కొనసాగించ వలసి వుందని డిసెంబరు ఆరవ తేదీ మనకు చాలా బలంగా గుర్తింప చేస్తున్నది.కావున రానున్న రోజుల్లో ఆయన ఆశయం ఒక్కటే బహుజనులు రాజ్యాధికార దిశగా నా ప్రజలు ఎదుగుతారో అప్పుడు నాకు సంతోషం అని ఆనాడే అన్న మహనీయుడు బాబాసాహెబ్ అంబెద్కర్ గారు రాసిన రాజ్యాంగం ను బాగా చదివి అందులోని హక్కులు,ఆర్థికల్స్,సెక్షన్లు పరిపాలన వ్యవస్థ ను గూర్చి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కలబండి. నాగరాజు సోషల్ మీడియా ప్రతినిధి, నల్లమల అబ్రహం, కలబండి.అంకన్న.సీ. పి. యం. స్వామన్న, బీ. సి. సంఘం నాయకుడు గట్టు. శంకర్, శెట్టి శివ లింగం వై ఎస్ ఆర్ , నాయకులు కో ఆప్షన్ మెంబర్. మూర్తుజావలి, డక్కా.శ్రీకాంత్, సోషల్ మీడియా ప్రతినిధి టీడీపీ. నాయకులు, వెంకటస్వామి, ప్రభుత్వ కాలేజీ విద్యార్థులు, కలబండి. నాగన్న, గోవిందు ప్రజా ప్రతినిధి, వడ్డెర. రాష్ట్ర. అధ్యక్షుడు బత్తుల. సంజరాయుడు, దామోదర రెడ్డి. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ కలిసిన బిజెపి నాయకులు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6 :** మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కలిసి హుజురాబాద్ బయలుదేరిన లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి లి తదితర బిజెపి నాయకులు

# శ్రీరామ్ లైఫ్ భీమా.. భవిష్యత్ ధీమా

## పెద్దపల్లి బ్రాంచిలో నామినికి చెక్కు అందజేత




**నేటి సాక్షి, ఎండపల్లి(రియాజ్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన మాదాసు మల్లయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా డివో డాక్టర్ చంద్రమౌళి సూచనతో ఏఐపి ప్లాన్ కింద రూ.32,705 ప్రీమియంతో పాలసీ తీసుకున్నారు. కాగా పాలసీ పొందిన ఏడునెలల్లోనే ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి కంపెనీ మంజూరు చేసిన రూ.5,73,750 బీమా మొత్తానికి సంబంధించిన చెక్కును నామిని మాదాసు సునీతకు పెద్దపల్లి బ్రాంచ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కంపెనీ డీజీఎం గంగుల సతీష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మల్లయ్య కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేసి.. ఇన్సూరెన్స్ భద్రత ప్రాధాన్యతను వివరించి భీమతో భవిష్యత్తుకు ధీమా లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం వెంకట్రాజం, బ్రాంచ్ మేనేజర్ మహేందర్, సేల్స్ మేనేజర్ నరేష్, డెవలప్మెంట్ ఆఫీసర్లు చంద్రమౌళి, నరసింహం, సేల్స్ ఆఫీసర్లు సింహాచలం జగన్, మోతె వెంకటేష్, క్యాతం యోనా, సిగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తూ వలలో పడి వ్యక్తి మృతి..

**నేటి సాక్షి పాలేరు ,డిసెంబర్ 06 :** ప్రమాదవశాత్తూ వలలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం మండలంలో జరిగింది.. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా గ్రామానికి చెందిన బానోత్ వాల్య (62) . గ్రామ శివారులో పాలేరు రిజర్వాయర్ లో చేపలకు వల వేయగా ప్రమాదవశాత్తు నీటిలో పడిపోవడంతో కాళ్లకు వల చిక్కుకొని మృతి చెందాడు.. మృతి కుమారుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

## కుల్చారం మండలం వరిగుంతం గ్రామం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల



**నేటి సాక్షి మెదక్ జిల్లా. కొల్చారం ( భూమయ్య ) :** డా. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా , వరిగుంతం లో శనివారం పుష్పమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు..శక్తి.! ఈ సందర్భంగా ఆయన వరిగుంతం గ్రామ పెద్దలు మాట్లాడుతూ 'అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు, భారత ప్రజాస్వామ్యానికి దృఢమైన పునాది వేసిన మహానుభావుడ'ని పేర్కొన్నారు. అణగారిన వర్గాలు, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి సమాన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యం కోసం ఆయన చూపిన దిశ నేటికీ మార్గదర్శకమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంబేద్కర్ ఆలోచనలు యువతలో స్ఫూర్తిని నింపేలా అందరూ కలిసి కృషి చేయాలని 'న్యాయం – సమానత్వం – స్వేచ్ఛ– సోదరభావం అంబేద్కర్ ఇచ్చిన ఈ విలువలే మన దేశ ప్రగతికి మూలాధారం' అని. పేదల కోసం, పల్లె ప్రజల కోసం, విద్యావంతమైన సమాజ నిర్మాణం కోసం నిరంతరం కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొని అంబేద్కర్ తత్వాన్ని స్మరించుకున్నారు. జై భీమ్ జై భీమ్ జై భీమ్

# రాయికల్ పోలీస్ స్టేషన్‌లో అదనపు ఎస్పీ ఆకస్మిక తనిఖీ

- ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తత తప్పనిసరి
- శాంతి భద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించాలి: అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి




**నేటి సాక్షి - రాయికల్ :** గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్‌ను అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల కాలంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

## స్టేషన్ రికార్డులు, కేసుల పురోగతి పర్యవేక్షణ

ఆకస్మిక తనిఖీల్లో భాగంగా అదనపు ఎస్పీ స్టేషన్ పరిసరాలు, భద్రతా నిర్వహణ, రిజిస్టర్లు, పెండింగ్ కేసుల పురోగతిని ఖచ్చితంగా పరిశీలించారు. ప్రజలకు తక్షణ స్పందన, పోలీస్ సేవల పారదర్శకతపై అధికారులు మరింత దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం, సమయానుకూల సహాయం పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచుతుందని పేర్కొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తత-మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి

గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా మండల పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించాల్సిన అవసరాన్ని అదనపు ఎస్పీ గుర్తు చేశారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో నిర్లక్ష్యం ఉండకూడదని, వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛిత పరిణామాలు చోటు చేసుకోకుండా గ్రామాల్లో పరిస్థితులను సమీక్షిస్తూ, శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించాలని సూచించారు. అనంతరం అల్లిపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని కూడా పరిశీలించి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు.అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితో పాటు డిఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్, ఎస్.ఐ సుధీర్ రావు తనిఖీల్లో పాల్గొన్నారు.

# అంబెడ్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు



- అంబేడ్కర్ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరు అనుసరించాలి. ఎస్. ఐ.. కె. సురేష్ బాబు.

**నేటి సాక్షి 06 పాములపాడు :** మండల కేంద్రమైన పాములపాడులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సామాజిక వేత్త డాక్టర్ డి.నాగన్న, భామ్సెప్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కంచర్ల హరిప్రసాద్, ఎస్ఐ-కే.సురేష్ బాబు, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల అబ్రహం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గట్టు శంకర్ గౌడ్, బీసీ సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తుల. సంజీవరాయుడు, డీవీఎంసీ మెంబర్ లింగాల. నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్ సయ్యద్.ముర్తుజా అలీ, ప్రజాసంకల్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భముగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఈరోజు డిసెంబరు 6వ తేదీకి చాలా ప్రాముఖ్యత వుంది.బాబా సాహెబ్ అంబేద్కర్ అమరుడయిన రోజు 6 డిసెంబరు 1956 కనుక ఆయన దళిత, గిరిజన, శ్రమ జీవుల, స్త్రీల బానిస విముక్తి, హక్కులు కల్పించిన మహనీయుడు, మైనారిటీ,సమస్త పీడిత ప్రజల హక్కులకై రాజ్యాంగ బద్దంగా ఆయన పోరాడడమే గాక ఆ హక్కులను రాజ్యాంగంలో పొందుపరచిన మహనీయుడు అంబేద్కర్.ఫూలే ప్రారంభించిన సామాజిక న్యాయ సిద్దాంతాన్ని అభివృద్ధి చేసి కొనసాగించడంతో పాటు, తాను రూపొందించిన,కుల నిర్మూలనా సిద్ధాంతాన్ని సామాజిక న్యాయ సిద్ధాంతంతో జోడించి కృషి చేసిన సిద్దాంత వేత్త అంబేద్కర్.మన దేశ ప్రజల బాధలకు కారణం అయిన మనుస్మృతిని దహనం చేసినవాడు అంబేద్కర్. డిసెంబరు 6వ తారీఖుననే 1992లో మనువాద,మతోన్మాద శక్తులు బాబ్రీ మసీదుని కూల్చారు. అంబేద్కర్ ప్రారంభించిన మనువాద వ్యతిరేక పోరాటం ఆపవలసింది కాదని మరింత శక్తివంతంగా కొనసాగించ వలసి వుందని డిసెంబరు ఆరవ తేదీ మనకు చాలా బలంగా గుర్తింప చేస్తున్నది.కావున రానున్న రోజుల్లో ఆయన ఆశయం ఒక్కటే బహుజనులు రాజ్యాధికార దిశగా నా ప్రజలు ఎదుగుతారో అప్పుడు నాకు సంతోషం అని ఆనాడే అన్న మహనీయుడు బాబాసాహెబ్ అంబెద్కర్ గారు రాసిన రాజ్యాంగం ను బాగా చదివి అందులోని హక్కులు,ఆర్థికల్స్,సెక్షన్లు పరిపాలన వ్యవస్థ ను గూర్చి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది అని చెప్పడం జరిగింది.

# అంబేద్కర్ కు నివాళులర్పించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు..ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కే దక్కుత ందని కొనియాడారు.ఆ మహనీయుల పుణ్యఫలమే నేడు దళిత వర్గాల వారు అన్నీ రంగాలలో అడుగు పెట్టగలుగుతున్నారని తెలియ జేశారు.అన్ని రకాల ఉద్యోగాల్లో రాణిస్తున్నారు అంటే నాడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితులకు ఇచ్చిన హక్కుని తెలియజేశారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గోపి నాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు శివశంకర్ రెడ్డి, కార్యదర్శి మౌనిక,టిడిపి నాయకులు మధు, ఎస్సీ ఎస్టీ సంక్షేమ నాయకులు యం లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# సమాజ స్థాపనకు అంబేద్కర్ ఆశయాలు ముఖ్యం

- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత వర్ధంతి ఘనంగా నిర్వహణ



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 6 :** కాగజ్ నగర్. టౌన్ న్యూస్ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కాగజ్ నగర్ పట్టణంలో నివాళులర్పించే కార్యక్రమం ఘనంగా జరిగింది. కాగజ్ నగర్ రిజిస్టర్డ్ ప్రెస్ క్లబ్ (రి.సం.259) అధ్యక్షులు అహ్మద్ పాషా ఆధ్వర్యంలో పాత్రికేయులు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి శనివారం రోజున ప్రెస్ క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అహ్మద్ పాషా మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ కేవలం భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశానిర్దేశం చేయడమే కాకుండా, దళితులు, అణగారిన వర్గాల సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. సామాజిక అసమానతలను రూపుమాపి, ప్రతి పౌరుడికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం లభించే ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించాలనేదే అంబేద్కర్ ప్రధాన ఆశయం. ఆయన చూపిన మార్గంలో పయనించడం ద్వారానే మనం ఆయనకు నిజమైన నివాళి అర్పించగలం.అని పేర్కొన్నారు. పాత్రికేయులుగా అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగ విలువలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వడ్నాల వెంకన్న, ఉపాధ్యక్షులు దుర్గం నిరంజన్, ప్రెస్ క్లబ్ సభ్యులు వంగరి ప్రవీణ్, తాజ్ ఖాన్, ఈర్ల సునీల్ కుమార్, వెంకటేష్, ఫారూఖ్, రమేష్, హర్షద్, షేక్ ఇంతియాజ్ తదితర పాత్రికేయులు పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

# అంబరానంటిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు





- వాడ వాడల దళిత సోదరుల ఐక్యతలో పండుగ వాతావరణం లో..

**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :-: తంబళ్లపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా దళిత సోదరుల ఐక్యతలో రాజ్యాంగ వ్యూహకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు అంబరాన్నాంటాయి. వాడ వాడలా ఆయన వర్ధంతి వేడుకలను కుల మతాలకతీతంగా అందరీ సమన్వయంతో పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి నివాళులర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బాలింతలకు పండ్లు పాలు పంపిణీ చేశారు. ములకల చెరువు మండల కేంద్రమైన స్థానిక వినాయక నగర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు తంబళ్లపల్లె నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ఆర్ అధ్యక్షులు ప్రతాప్ కుమార్, నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపాల్ మాదిగలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప్ కుమార్, తిరుపాల్ మాదిగలు మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత విద్యాభ్యాసం అభ్యసించి, రాజ్యాంగ నిర్మాతగా పేరు పొంది, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసి రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ టీచర్ ఆదినారాయణ, తంబళ్లపల్లి మండల ఇంచార్జ్ వేట మల్లికార్జున, అధ్యక్షులు గంగాద్రి, పిటిఎం మండలం సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ గూటం ఈశ్వరప్ప, జిల్లా నాయకులు గొందిపల్లె వెంకటప్ప, అధ్యక్షులు మబ్బు రామచంద్ర, ములకలచెరువు మండల అధ్యక్షులు మల్లికార్జున, గౌరవాధ్యక్షులు తుడుం శ్రీరాములు, ఆంజనేయులు, రవి, కురబలకోట ఎంఆర్పీఎస్ నాయకులు తెట్టు కుమార్, దేగాని కుమార్, బి కొత్తకోట మండల ఎంఆర్పీఎస్ ఇన్చార్జ్ చౌడప్ప, సీనియర్ నాయకులు భవాని వెంకటేష్, మండల అధ్యక్షుడు రఘు, పెద్దమండెం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకురాలు జయమ్మ, రాములమ్మ, నాయకులు అంజి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని అరెస్టు చేయాలి

- నాయి బ్రాహ్మణులను కించపరిచి మాట్లాడిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని అరెస్టు చేయాలి:-నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు



**నేటి సాక్షి పాములపాడు(డిసెంబర్-6) :** నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజవర్గం, పాములపాడులోని, సేవా భారతి (వై.ఆర్.డి.ఎస్) కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ సేవా సమితి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎం.వెంకట రమేష్ మాట్లాడుతూ మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రతిపక్ష పార్టీ కోటి సంతకాల సేకరణ గురించి మాట్లాడుతూ పనిలేని మంగలోడు అనే పదం మాట్లాడి నాయి బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించిన ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గత రెండు నెలల కిందట ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి పార్టీ చలో మెడికల్ కాలేజీ గురించి మాట్లాడుతూ బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కూడా నాయి బ్రాహ్మణులకు కించపరుస్తూ మాట్లాడడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులను కించపరుస్తూ మాట్లాడుతున్న ఎమ్మెల్యేలను చూసి చూడనట్టుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లు ఉండడం ఎంతవరకు సమంజసమన్నారు. తెలుగుదేశం పార్టీ పార్టీ గెలవడానికి నాయి బ్రాహ్మణుల ఓట్లు అవసరం, పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి ఎమ్మెల్యేలు నాయి బ్రాహ్మణ కులాన్ని కించపరుస్తూ మాట్లాడుతుంటే మా మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఇటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేసే ఎమ్మెల్యేలపై, నాయకులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాగే మళ్లీ జరిగిందంటే ఆ ఎమ్మెల్యేలకు ఓట్లతో బుద్ధి చెబు తామని వారు హెచ్చరిం చారు.ఈ కార్యక్రమ ంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రసాద్, శ్రీరాములు, వెంకటకృష్ణ, శేషన్న, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్



- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి



- నివాళులర్పించిన అధికారులు,గిరిజన సంఘాల నాయకులు

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా (కర్లపాలెం) :**ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుంది అధికారులు అన్నారు. బాపట్ల నియోజకవర్గం లోని గల కర్ల పాలెం మండలంలో గల ఎండిఓ రెవిన్యూ కార్యాలయంలో,సెంటర్లో పలు గ్రామాల్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మాట్లాడుతూ పేదలకు ఓటు హక్కు కల్పించిన మహా నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేర్కొన్నారు.ఎంపీడీవో మాట్లాడుతూ ఉద్యోగ వ్యవస్థలో ప్రాతినిత్యం కల్పించి అందరికీ సమానమైన హెూదా కల్పించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందన్నారు.పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ కూల్చారని, కుల నిర్మూలన కోసం, అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటము చేయడమేకాకుండా పేద, ప్రజలకు, ఆర్థిక, రాజకీయ రిజర్వేషన్లు సాధించి సమాజంలో గౌరవ ప్రదమైన స్థానం కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ ను స్మరించుకోవడం అంటే ఆయన చూపిన మార్గంలో కుల నిర్మూలన కోసం కృషి చేయడమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధికారి ,నాయకులు పాల్గొన్నారు..

# డిప్యూటీ సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి అలా మాట్లాడటమేంటీ..

## నారా చంద్రబాబు నాయుడు తన ఇల్లు, వ్యాపారాలను ఆంధ్రకు ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్న.. ఉండవల్లి అరుణ్ కుమార్



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :-: కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందన్న జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ పొలిటీషన్, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ తప్పుబట్టారు. శనివారం రాజమండ్రిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం స్థాయి వ్యక్తి ఇలాంటి కామెంట్స్ చేయడం సరికాదని ఉండవల్లి అరుణ్ అన్నారు. పవన్ కల్యాణ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏంటని ఉండవల్లి వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ లో సీఎం లక్షణాలున్నాయని నేను నమ్మిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యకరమేసిందని డిప్యూటీ సీఎం హెూదాలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఒక హుందాగా ఉన్న వ్యక్తి కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని వ్యాఖ్యానించడం సరికాదన్నారు. ఇక, ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ఇల్లు, వ్యాపారాలు ఎందుకు ఆంధ్రకు తీసుకురావడం లేదని ఉండవల్లి ప్రశ్నించారు. మరోవైపు, బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తు ఎంత కాలం కొనసాగుతుందో చూడాలన్నారు. అయితే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడించాలన్న లక్ష్యంతోనే టీడీపీ – జనసేన – బీజేపీ జత కలిసాయని ఏం జరిగిందో తెలియదు కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. తాజాగా పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్లపై తెలంగాణ నేతలు ఫైర్ అవుతున్న విషయం అందరికీ తెలిసిందే..

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 6 :** చౌడేపల్లి మండలం స్థానిక ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి, తిరుమల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది అందరు మండలంలోని దివ్యాంగ పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలు ఆత్మస్థైర్యంతో చదువుకుని ముందుకు వెళ్లాలని తెలియజేశారు, అదేవిధంగా తిరుమల మాట్ల

# ఐకానిక్ బ్రిడ్జిల పేరుతో చంద్రబాబు నాయుడు హంగామా

## బ్రిడ్జిల నిర్మాణమంటే పంట కాలువల పై చెక్క వంతెనలు కట్టినంత సులభమా..!-వడ్డే శోభనాద్రీశ్వరరావు



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :-: రెండవ విడత భూ సమీకరణ పై వారం అమరావతి వేదికగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. అభివృద్ధి వికేంద్రీకరణ చర్చా వేదిక ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహణ జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత వడ్డే శోభనాద్రీశ్వరరావు, రిటైర్డ్ ప్రొఫెసర్ – డా.సి.రామచంద్రయ్య, రాష్ట్ర అభివృద్ధి కమిటీ సామాజిక కార్యకర్త వసుంధర, అమరావతి రైతు బుచ్చి తిరుపతిరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబు రావు, వివిధ ప్రజాసంఘాల నేతలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ లోగడ భూములిచ్చిన రైతులకు నేటికీ ఇంత వరకు న్యాయం జరగలేదన్నారు. మళ్లీ రెండో విడత భూ సమీకరణ పేరుతో భూములు తీసుకోవడం సరికాదన్నారు. అమరావతి రైతుల పై పెట్టిన కేసులు ఇంకా ఎందుకు తీసేయలేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు పగటి కలల కోసం కోట్లాది మంది ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదని వడ్డే శోభనాద్రీశ్వరరావు చురకలాంటించారు. 24 ప్లాట్ ఫామ్‌లతో రైల్వేస్టేషన్ కడతానంటున్నాడు. రెండు లక్షలు జనాభా కూడా లేని అమరావతికి అంత పెద్ద రైల్వేస్టేషన్ అవసరమా. 5వేల ఎకరాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు కడతానంటున్నారు. 2500 ఎకరాల్లో స్పోర్ట్ సిటీ కడతానంటున్నారు. అన్ని ప్రాంతాల ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత చంద్రబాబుకి లేదా. చంద్రబాబు ఆలోచనలు చూస్తుంటే అమరావతి వ్యయం ఎక్కడికి వెళుతుందో అనే భయం కలుగుతోంది. ఐకానిక్ బ్రిడ్జిల పేరుతో హంగామా చేస్తున్నాడు. బ్రిడ్జిల నిర్మాణమంటే పంట కాలువల పై చెక్క వంతెనలు కట్టినంత సులభం అనుకుంటున్నాడు. మన జనాభా ఎంత. అప్పుడు అవుటర్ రింగ్ రోడ్డు అవసరమా అంటూ ఆయన చంద్రబాబుపై మండిపడ్డాడు.

# పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట

- గ్రామగ్రామాలకు ప్రభుత్వ వైద్య సేవలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి (అద్దంకి) :** పేదల వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. చిలకలూరిపేట లోని క్యాంప్ కార్యాలయంలో 43 మంది లబ్ధిదారులకు శనివారం నాడు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎంఆర్ఎఫ్ కింద కోట్లాది రూపాయిలతో పేదల జీవితాలకు అండగా నిలిచిందని అన్నారు. దీంతో సామాన్యులు కూడా నాణ్యమైన కార్పొరేట్ వైద్యాన్ని పొందగలుగుతున్నారని తెలిపారు. దీనితో పాటు కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కూడా వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తోందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు మారుమూల చిన్న గ్రామాలలోనూ సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అన్ని వ్యవస్థలతో పాటు వైద్య వ్యవస్థనూ గత వైసీపీ పాలకులు భ్రష్టు పట్టించారని ఈ సందర్భంగా మంత్రి విమర్శించారు.



**మంత్రికి పుష్పగుచ్చాలు ఇచ్చిన విద్యార్థినులు....**


అద్దంకి నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాల, ఇంటర్ విద్యార్థులకు వేలాది సైకిళ్లను దాతల సహాయంతో ఉచితంగా అందిస్తున్న మంత్రి గొట్టిపాటికి విద్యార్థుల సర్ప్రైజ్ ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేసి నియోజకవర్గంలో పలు పరామర్శలకు వెళ్తున్న సమయంలో మంత్రి వాహనాన్ని మార్గ మధ్యంలో విద్యార్థులు నిలిపి... కొందరు విద్యార్థినిలు మంత్రికి పుష్పాలను అందించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దూరాభారంతో పాటు సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో కొన్ని సార్లు తరగతులకు గైర్హాజరవుతున్నామని, సైకిళ్లు అందుబాటులోకి రావడంతో తమ హాజరు శాతంతో పాటు మార్కులు కూడా మెరుగయ్యాయని మంత్రి గొట్టిపాటికి వివరించారు. దీనితో మంత్రి గొట్టిపాటి కూడా సదరు విద్యార్థులను అభినందించారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు..

## కార్యనిర్వహణాధికారి ప్రకాష్ కు అభినందనలు తెలిపిన నాయకులు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** కలెక్టర్ కార్యాలయ కార్యనిర్వహణాధికారి ప్రకాశ్ కు పూల గుచ్చం అందించి శాలువా కప్పి అభినందనలు తెలిపిన నాయకులు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు కార్యనిర్వహణాధికారి గా బండి ప్రకాష్ ను నియమించిన సందర్భంగా శనివారం కలెక్టరేట్ లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, రామగుండం నగర సమితి ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ లు పూల గుచ్చం అందించి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ డిపార్ట్మెంట్ లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నుంచి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా అంచెలంచెలుగా ఎదిగి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు కార్యనిర్వహణాధికారి గా బాధ్యతలు స్వీకరించిన ప్రకాశ్ ప్రజలకు మెరుగైన సేవలు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

## క్రిస్మస్ సంబరాల్లో 95వ పుట్టినరోజులు వేడుకలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** విశాఖపట్నం సుందర్ నగర్, సెవెంత్ డే అడ్వెంటిస్ట్ చర్చి నందు క్రిస్మస్ సంబరాల్లో భాగంగా 94 సంవత్సరాలు పూర్తిచేసుకుని 95వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా జిల్లెల్ల వరప్రసాద్ ఆనందమేరి పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి బిషప్స్ డయాసిస్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ , అమెరికా దేశం నుండి డాక్టర్ ఆనంద్ ప్రసాద్, డైజీ లాజరస్, డనీ లాజరస్, జాస్మిన్ మేసారపు, అతిథులుగా విచ్చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రవీణ్ గారు మాట్లాడుతూ ఆమె దేవుని భక్తి మెండుగా కలిగినటువంటి వారిని అలాగే చాలా మందిని చేరదీసి వారికి జీవితంలో స్థిరపడేందుకు సహాయపడ్డారని, ముఖ్యంగా ప్రవీణ్ గారికి వారి కుటుంబానికి ఎంతో చేదోడు వాదోడుగా ఉండి కుటుంబాన్ని ఆదుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆమె నిర్వహించిన ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో చిత్త శుద్ధితో నిర్వహించడమే కాకుండా కుటుంబంలో పలువురిని క్రమశిక్షణలో పెట్టారని. ఈ కాలంలో కూడా కంటికి రెప్పల కాపాడుకునే కూతుర్లు మరియు కొడుకు కలిగి ఉ ఒడడం ఎంతో అరుదని వారి వల్లనే 95 సంవత్సరాలు బ్రతికారిని తప్పకుండా 100 జరుపుకుంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నీతి పూడి స్టీవెన్సన్, డాక్టర్ జగన్నాథ రావు, నీతి పూడి జాకబ్ చిత్తరంజన్, జె అనిల్ మనోహర్, తరాల ఉదయ సాగర్,కొడమంచిలి మధు ప్రకాష్,, బండి శంకర్, టీవీఎస్ థామస్, ఝాన్సీ , రాణి జూలీ తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్న వారికి భరోసా కలిపిస్తున్న నిజామ్

**శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు చేసే సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న నిజామ్**



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి :** చందోలు గ్రామంలో పేదలకు సాయం చేయాలని సంకల్పం ను శాసన సభ్యులు నరేంద్ర వర్మ రాజు చేసేసేవను ఆదర్శంగా తీసుకొని నిజామ్ ముందుకు సాగుతున్నారు. ఆయన చేసే సేవలు చూసి చందోలు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చందోలు గ్రామంలో నజీముద్దీన్ అనే వ్యక్తి నిత్యం దర్జీగా జీవనం సాగిస్తూ ఉండేవాడు. గత నెలలో దర్జీ కి పక్షవాతం వచ్చింది. అప్పటి నుండి తన కుటుంబ జీవనం గడవటమే కష్టంగా మారింది. వీరి విషయం తెలుసుకున్న నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నిజామ్ వారికి వచ్చిన కష్టాన్నీ మార్చుటానికి తన వంతు సాయం ఇష్టంగా చేశారు. వీరికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆయన చేసిన సేవకు అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నిజామ్ మాట్లాడుతూ మనం ఏ పని చేసిన కష్టం భావించకుండా ఇష్టంగా చేయాలి అన్నారు. పేదలు కష్టాలు తెలుసుకొని ఇలా సేవ చేయటం ఇక అదృష్టం అన్నారు. ఇలా ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు స్వార్థం కోసం కాకుండా నిస్వార్థంగా ప్రతి ఒక్కరూ సాయం చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో చందోలు జిల్లా పరిషత్ చైర్మన్ అన్వర్ బేగ్, సలీం, సయ్యద్ జునైడ్,సలాం, అహందుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యను ఆయుధంగా చేసుకొని ఎదిగిన వ్యక్తి అంబేద్కర్



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 6 :** చౌడేపల్లి భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించింది-జూనియర్ కళాశాల లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి గౌరవ నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జయప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించి చిన్నతనం నుంచి తీవ్రమైన సామాజిక వివక్షను ఎదుర్కొన్నప్పటికీ, విద్యను ఆయుధంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించారని చెప్పారు. బరోడా మహారాజు సాయా జీరావు గైక్వాడ్ సహాయంతో కొలంబియా విశ్వవి ద్యాలయం లో ఉన్నత విద్యను అభ్యసించి పీహెచ్డీ పట్టా పొందారు. అనంతరం బరోడా సంస్థానంలో మిలిటరీ కార్యద ర్శిగా పనిచేస్తున్నప్పుడు కూడా భేద భావాలను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటం అంటరానితనం, సామాజిక వివక్ష నిర్మూలన తన జీవిత లక్ష్యమని భావించిన అంబేద్కర్ 1931లో మహాత్మా గాంధీజీని కలుసుకొని స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారు. రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొని అణగారిన వర్గాల తరఫున బలమైన వాదనలు వినిపించి ప్రత్యేక హక్కులను పొందగలిగారని అన్నారు. భారత రాజ్యాంగ రూపకర్తగా మహోన్నత సేవలు అందించారు స్వాతంత్ర్యం తర్వాత రాజ్యాంగ రచనా బాధ్యతలు అప్పగించబడగా, అంబేద్కర్ అత్యంత ప్రామాణికంగా, సమానత్వం, న్యాయస్థాపన, రక్షణలను ప్రధానంగా తీసుకుని రాజ్యాంగాన్ని రూపొందించారు. అలాగే స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా దేశ నిర్మాణంలో అనన్య సేవలు అందించారని తెలిపారు. 1956 డిసెంబర్ 6న ఆయన పరమ పదించారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని, దేశానికి చేసిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ గౌరవ నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సుబ్రమణ్యం, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బాలాజీ, రవికుమార్, బాల్ పోల్ రెడ్డి, సురేష్, శాంతమ్మ, రెడ్డెమ్మ ,ఆదినారాయణ రెడ్డి,నౌషద్ ఖాన్, రెడ్డిభాషా, నాగార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

# వివిధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి డిసెంబర్ 6 :** భారతరత్న , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలను శనివారం వివిధ సంఘాల నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలో పుంగనూరు రోడ్డులో గల అంబేద్కర్ భవనంలో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి అంబేద్కర్ భవనంలో వివిధ సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , భారత ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని 70వ పరినిర్యాణ దివస్ గా ప్రకటించగా ,దేశం యావత్తు ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఎస్సీ, ఎస్టీలు అంటరానివారుగా పరిగణించబడుతున్న తరుణంలో ఆయన ఎదుర్కొన్న ఎన్నో అవమానాల మూలంగా రాజ్యాంగ రచనకు బీజం పడిందన్నారు. సమ సమాజ స్థాపన కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగం అనిర్వచనీయమని తెలిపారు . రాజ్యాధికారం కోసం పోరాడితే రాజులవుతారని, ఉపాధి కోసం పోరాడితే సేవకులుగా మిగిలిపోతారని చెప్పిన ఆయన సిద్ధాంతాన్ని పరిగణలోకి తీసుకొని రాజ్యాధికారం కోసం ఎస్సీ, ఎస్టీలంతా పాటు పడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రాజ్యాంగం అమలులో కొంత నిర్లక్ష్య ధోరణి కనిపిస్తోందని ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలోనూ జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసుల పరిష్కారం విషయంలో 41 నోటీసులు జారీ చేసేందుకు ఒక కమిటీని నియమించుకొని కార్యాచరణ తెలియ జేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకంగా రాజ్యాంగంలో ఎలాంటి సవరణలు చేసినా పెద్ద ఎత్తున అడ్డుకుం టామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో అంబె డ్కర్ భవనం అధ్యక్షులు బ్యాంకు రెడ్డెప్ప, బహుజన సేవాసంఘం వ్యవస్థాపకులు గుండ్లూరు కృష్ణ మూర్తి,సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్, బహుజన్ సమాజ్ పార్టీ పుంగనూ రు నియోజక వర్గ అధ్యక్షులు వసంతపల్లి సురేష్, మండలాధ్యక్షులు శ్రీరాములు, మాలమహానాడు మండలాధ్యక్షులు కొత్తపల్లి మణి, ఆమిణిగుంట మణి, రెడ్డి, నక్కల సురేష్, నాయకులు బస్టాండ్ శేఖర్, సమతా సైనిక్ దళ్ మహెష్, పొదలపల్లి రమణ, కేవిపియస్ మండలాధ్యక్షులు వాసు, ఆమిణిగుంట వేణుగోపాల్, కూరపర్తి శ్రీనివాసులు, చారాల వెంకట్రమణ, కాటిపేరి గోవిందు, హరి,పలువురు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, మాలమహానాడు కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పతకాల పంట పండిస్తున్న ఫైసల్ నియాజి

- చందోలు గ్రామ వాసి ప్రతిభ బాపట్ల కు కీర్తి పతాకం
- మట్టిలోని మాణిక్యంగా క్రీడలో అత్యున్నత ప్రతిభ చాటిన ఫైసల్ నియాజి
- తన తాత పేరుకు కీర్తి తెచ్చి మన రాష్ట్రం లో పతకాలు పొందుతున్న నియాజి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పిట్టల వాని పాలెం) :** మనం ఇప్పుడైనా, ఎప్పుడైనా గన్ అంటే పోలీస్ శాఖ లో గాని లేక సైనికులు వద్ద కానీ చూసి ఉంటాం. ఇలాంటి పేరు చందోలు గ్రామంలో ఒక వ్యక్తికి మాత్రం ఉంది. ఆయనే గన్ పంతులు. ఈయన చిన్న నాటి నుండి విద్య అవకాశాలు, ఉద్యోగం అవకాశాలు ఎందరో పేదలకు అందించి ఉన్నత కార్యక్రమాలు చేశారు అంటే అతిశయోక్తి కాదు .ఇప్పుడు ఆయన పెద్ద కుమారుడు పుత్రుడు ఫైసల్ నియాజి తన తాత పేరు లో ఉన్న గన్ తో పతకాలు సాగిస్తున్నాడు. ఎన్నో క్రీడా పోటీలలో పాల్గొని గోల్డ్, సిల్వర్, బ్రాస్ పతకాలు సాధించి మన రాష్ట్ర కీర్తిని ఉన్నత స్థానంలో కి తీసుకు వెళ్ళాడు. గత నెలలో తెలంగాణ లో జరిగినరాష్ట్ర స్థాయి25మీటర్ ల స్పోర్ట్స్ పిస్టల్ పోటీలో సిల్వర్ మెడల్,25మీటర్ లస్టాండర్డ్ పిస్టల్ పోటీలో సిల్వర్ మెడల్ సాధించాడు. అంతే కాకుండా కేరళ లో సౌత్ జోన్ షూటింగ్ ఛాంపియన్ షిప్ లో బ్రాంజ్ పతకం సాధించాడుఫైసల్ నియాజి. ఈ పతకాలను ఐటీసీ వెల్కమ్ హొటల్ నందుఫైసల్ నియాజి కిసోషల్ వెల్ఫేర్ ప్రిన్సిఫుల్ సెక్రటరీ నాయక్ చేతుల మీదుగా అందుకున్నాడు. అంతే కాకుండా గత నాలుగు సంవత్సరాలు గా రాష్ట్ర స్థాయిలో ఎన్నో పతకాలు సాధించి తన తాత పేరును తన పేరుగా మార్చుకొని ప్రతి ఒక్కరితో ఫైసల్ నియాజి అభినందనలు పొందుతున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
7 డిసెంబర్ 2025
17

# అన్ని వర్గాల కోసం పనిచేసిన మహనీయుడు అంబేద్కర్

- గుంటూరు పశ్చిమ టీడీపీ కార్యాలయంలో డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు
- అర్పించిన ఎస్సీ సెల్ నేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు



**నేటి సాక్షి,గుంటూరు జిల్లా ప్రతినిధి :** అంబేద్కర్ అన్ని వర్గాల, మతాల, కులాల కోసం పనిచేసిన మహనీయుడు అన్నారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి గల్లా మాధవి గారి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, దళిత రత్నం డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్సీ సెల్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ఎస్సీ సెల్ నేతలు మానుకొండ శివ ప్రసాద్, దాసరి రమణ, దర్శనపూ యాకోబు, పప్పుల దేవదాసు మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల, మతాల, కులాల కోసం పనిచేసిన మహనీయుడు అని, దళితులు మాత్రమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాలు కలిసి ఆయనకు ఘనంగా నివాళి అర్పించడం ఆయన మహోన్నత సేవలకు నిదర్శనం అన్నారు. భారత ప్రజాస్వామ్య అభివృద్ధి, పేదల సంక్షేమం రాజ్యాంగంలో పొందుపరిచిన అంబేద్కర్ దిశా నిర్దేశమేనని, “పొలిటికల్ పవర్ ఈజ్ మాస్టర్ కీ” అన్న ఆయన ఆలోచనలను స్వర్గీయ ఎన్టీ రామారావు గారు అవలంబించి తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి చంద్రబాబు నాయుడు జిఎంసి బాలయోగి, ప్రతిభా భారతి, జస్టిస్ పున్నయ్య, సీఎస్ కాకి మాధవరావు వంటి ఎన్నో వెనుకబడిన వర్గాల ప్రతిభావంతులను అత్యున్నత పదవులకు చేర్చిన విషయాన్ని గుర్తుచేశారు. అంబేద్కర్ అత్యంత ప్రాధాన్యంగా చెప్పిన విద్యా సాధనను నిర్విరామంగా అమలు చేస్తూ పేదలకు నాణ్యమైన విద్య అందిస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని, ఈ దిశలో నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలు అభినం దనీయమన్నారు. అదేవిధంగా బీసీ మహిళ ఎమ్మెల్యేగా గల్లా మాధవి పనిచేయడమే కాకుండా ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి సేవ చేస్తున్న తీరు అంబేద్కర్ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లామ్ వర్ధన్ రావు, నవమి, మార్క్, గాడిదపాటి కోటేశ్వరరావు, సాల్మన్ రాజు, మార్క్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అణచివేత వ్యతిరేకంగ్గా నయుద్ధం చేసిన యోధుడు

- అంబేడ్కర్ వర్థంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన ఆరెస్పి
- డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**నేటి సాక్షి కొమరం భీమ్ అసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 6 :** భారతదేశంలోని అణచివేత, ఆధిపత్యం,అసమానతలకు వ్యతిరేకంగా జీవితకాలమంత్ణన యుద్ధం చేసి ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందించిన మహనీయులు డా. బి ఆర్ అంబేడ్కర్ అంటూ బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కొనియాడారు. ఈ రోజు బాబాసాహెబ్ అంబేడ్కర్ 69వ వర్థంతి సందర్భంగా కాగజ్ నగర్ పట్టణం,చింతగూడ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని ఘన నివాళి అర్పించారు.భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలోని సబ్బండ వర్గాలకు సర్వ హక్కులు అందించారని గుర్తు చేశారు.ఈ రోజు కాంగ్రెస్ మరియు ఇతర పార్టీలు భారత రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూనే,మరో పక్క రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.తెలంగాణలో త్వరలో జరుగనున్న పంచాయితీ సర్పంచ్ ఎన్నికల్లో,రాజ్యాంగాన్ని గౌరవించి, రాజ్యాంగ బద్ధంగా పనులు నిర్వహించే వారినే ఓట్లు వేసి ఎన్నుకో వాలని తెలిపారు. అంబేడ్కర్ ఇచ్చిన ఓటు హక్కు ను అమ్ముకోకుండా,ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, కాగజ్ పట్టణ కన్వీనర్ మిన్హాజ్, తన్నీరు పోషం, మహిళ నాయకురాలు వరలక్ష్మి, కమల, పర్వతి అంజన్న,వెంకటేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

- ప్రజలందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని జిల్లా. ఎస్పీ సూచన.




**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి డిసెంబర్ 6 :** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతి-భద్రతల పరిరక్షణను మరింత బలపరచే లక్ష్యంతో నేడు కాగజ్‌నగర్ పట్టణంలో పోలీసు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ .పాల్గొన్నారు.ఫ్లాగ్ మార్చ్‌లో కాగజ్‌నగర్ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ ల పోలీస్ అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పట్టణంలోని ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాల్లో మార్చ్ కొనసాగించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియు తంగా జరగడానికి పోలీస్ భద్రత పూర్తిచే సినట్లు ఎస్పీ తెలిపారు.ప్రజల్లో నమ్మకం పెంపొం దించడం, శాంతి పరిస్థితులను పర్యవేక్షించడం మరియు ఎన్నికల సమయంలో అసాంఘిక.అవాంఛనీయ చర్యలను అరికట్టడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్ధేశ్యం అని జిల్లా.ఎస్పీ తెలిపారు. ఎవరైనా గందరగోళం సృష్టించడం, బెదిరింపులకు పాల్పడటం, అక్రమ ప్రవర్తనలు చేయడం లేదా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు నిర్వహించరాదని అన్నారు.ప్రజలు ఎన్నికల నియమాలను పాటించాలని, డబ్బులు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 3 ప్రధాన చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజ భద్రతలకు భంగపరిచే ఏ చర్యలకైనా జిల్లా పోలీసులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొల్పి, ప్రజలు భయభ్రాంతిలేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తారని పేర్కొన్నారు.ఈ ఫ్లాగ్ మార్చ్ నందు కాగజ్నగర్ డిఎస్పి వాహీదుద్దీన్, కాగజ్నగర్ టౌన్ సి ఐ.ప్రేమ్ కుమార్, కాగజ్నగర్ రూరల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, సబ్ ఇన్స్పెక్టర్లు సుధాకర్,కళ్యాణ్, సందీప్, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి ఈశ్వర్ చారికి కోరుట్లలో ఘన నివాళులు



- స్వర్ణకార యువజన వ్యాపార సంఘం ఆధ్వర్యంలో సంతాపం
- 42% బీసీ రిజర్వేషన్ కోసం అమరుడైన యువకుడి త్యాగాన్ని స్మరించిన నాయకులు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్లలో స్వర్ణకార యువజన వ్యాపార సంఘం ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం ప్రాణత్యాగం చేసిన సాయి ఈశ్వర్ చారికి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు నేతలు, సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి మౌన వ్రతం పాటించారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసగించిందన్న ఆరోపణ

ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ చారిలా ఇప్పుడు బీసీ హక్కుల కోసం సాయి ఈశ్వర్ చారి తన ప్రాణాలర్పించాడు. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం తప్పించి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వం ప్రజల మనోభావాలను గౌరవించి, బీసీల అభ్యున్నతికి సరైన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సంతాప కార్యక్రమంలో వ్యాపార సంఘం అధ్యక్షుడు బెజ్జరపు పెద్దోళ్ల శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షుడు దురిశెట్టి కర్ణాకర్, స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరాముల ప్రశాంత్, రాష్ట్ర నాయకులు పబ్బోజి లక్ష్మినారాయణ, మండలోజు రవీందర్, కార్యదర్శి తొగిటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. సాయి ఈశ్వర్ చారి కుటుంబానికి సంఘాలు అండగా ఉంటాయని, బీసీ హక్కుల కోసం అన్ని సంఘాలు ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, వ్యాపార వర్గాలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా డా. భీం రావు అంబేద్కర్ వర్ధంతి



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** భారత రాజ్యాంగ నిర్మాత విజ్ఞాన సంపన్నుడు భారతరత్న డా. భీం రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ SC మోర్చా జిల్లా నాయకులు మచ్చ విశ్వాస్ ఆధ్వర్యంలో ఆ మహనీయుడికి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అథితులుగా రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేర్గు హన్మంత్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ...మానవాళి ఉన్నంత వరకు అంబేద్కర్ ఆశయాలు కొనసాగుతాయి, బడుగు బలహీనవర్గాల సమాజంలో తలెత్తి బ్రతుకుతు న్నారంటే, అణగారిన వర్గాలు వాళ్ల హక్కులు దక్కించుకుంటున్నారంటే అది అంబేద్కర్ కృషి అని కొనియాడారు.. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ, జిల్లా నాయకులు జక్కుల నరహరి,అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్, మండల అధ్యక్షులు భూమన్న, అపర్ణ, సీనియర్ నాయకులు జనగామ శివరాం, పంగ రవి,కండె సాగర్, బుంగ మహేష్, దళిత సంఘాల నాయకులు( రెల్లి) ధనాల ప్రకాష్, జక్కుల పద్మ, రాజ్ కుమార్ చారి, కదాసి శంకర్, సాయి పవన్, సునీల్, దిలీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు యూరియా ఎరువులు పంపిణీ

**రామచంద్రపురం మండలం చిట్టత్తూరు కాళేపల్లి, సి కె పల్లి రైతు సేవ కేంద్రంలో రైతులకు యూరియా ఎరువులు పంపిణీ కార్యక్రమం**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని కృషితో ఈరోజు సి కె పల్లి రైతు సేవా కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం. తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు యూరియా ఎరువులు పంపిణీ చేయడం అయింది. ప్రతి రైతుకు ఎరువులు ఇప్పించే బాధ్యత ఎమ్మెల్యే పులివర్తి నాని తీసుకున్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి జిల్లా అధికార ప్రతినిధి బి. కోటేశ్వర్ రెడ్డి, అగ్రికల్చర్ అధికారి నిత్య, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి, ఉ ప సర్పంచ్ డి. ఢిల్లీ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు నాదముని రెడ్డి, బిజెపి మండల ఉ పాధ్యక్షులు రాజీవ్ రెడ్డి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్, కుప్పారెడ్డి, బాబయ్య, శివారెడ్డి, రైతులు పాల్గొన్నారు

# వైద్య ఆరోగ్య శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :–: ప్రజలకు మె- రుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను అధిగమించవచ్చని వైద్య ఆరోగ్య శాఖకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో అందించే వైద్య సేవలు, ఐ ఎం ఆర్, ఎం ఎం ఆర్ ప్రమాణాలు, వివిధ రకాల వైద్య పరీక్షలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించే రక్త పరీక్షలలో కొన్ని ఆరోగ్య కేంద్రాలలో గర్భవతుల హిమోగ్లోబిన్ శాతం తక్కువగా నమోదు కాబడుతోందని దీనిపై ఆరోగ్య అధికారులు దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలతో సమన్వయం చేసుకొని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. స్క్రబ్ టైపస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. కొన్ని ఆరోగ్య కేంద్రాలలో ఐఎమ్ఆర్, ఎమ్ఎమ్ఆర్ లు నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవడం లేదని, సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు మరియు ఏఎన్ఎంలు దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఇటీవల జరిగిన మృతులపై సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. సంక్షేమ హాస్టళ్లు పాఠశాలలు గురుకులాలు కస్తూరిబా గాంధీ పాఠశాలలలో ఆరోగ్యశాఖ అధికారులు మరియు ఏఎన్ఎంలు తరచూగా పరీక్షలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
18
ఆదివారం
7 డిసెంబర్ 2025

# తిరుపతిలోని నేషనల్ సాంస్కృతిక యూనివర్సిటీలో దారుణం..

## ఫస్టియర్ విద్యార్థినిని గర్భవతి చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్..




**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :–: తిరుపతి నేషనల్ సాంస్కృతిక యూనివర్సిటీలో దారుణం జరిగింది. ఫస్టియర్ విద్యార్థినిని ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగికంగా వేధించి లోబరచుకున్నాడు. ఆమెను గర్భవతిని కూడా చేశాడు. ఈ విషయం తెలిసిన మరో ప్రొఫెసర్ ఆమెకు అండగా నిలబడాల్సిందిపోయి బ్లాక్‌మెయిల్ చేసి లైంగికంగా వేధించాడు. వివరాల్లోకి వెళ్తే ఒడిశాకు చెందిన ఓ యువతి నేషనల్ సాంస్కృతిక యూనివర్సిటీలో ఫస్టియర్ చదువుతోంది. ఆమెపై అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్‌కుమార్ కన్నేశాడు. ఆమెను లైంగికంగా వేధించిన ప్రొఫెసర్ కొంతకాలం మాయమాటలు చెప్పి లోబరచుకున్నాడు. ఈ క్రమంలోనే సదరు విద్యార్థి గర్భం కూడా దాల్చింది. కాగా ఇటీవల ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్ వేధింపులు ఎక్కువ కావడంతో తట్టుకోలేకపోయిన విద్యార్థిని వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు చర్యలకు ఉపక్రమించిన వీసీ ప్రొఫెసర్ లక్ష్మణ్‌కుమార్‌ను సస్పెండ్ చేశారు. ఈ ఘటన జరిగిన తర్వాత సదరు విద్యార్థిని ఒడిశాకు వెళ్లిపోయింది. అయితే అసిస్టెంట్ ప్రొఫెసర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన తోటి అధ్యాపకులు తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. కానీ బాధిత విద్యార్థిని ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. దీంతో ఈ విషయంలో సందిగ్ధత నెలకొంది. ఇదిలా ఉంటే ఒడిశాకు చెందిన విద్యార్థినిని మరో ప్రొఫెసర్ కూడా లైంగికంగా వేధించినట్లు తెలిసింది. లక్ష్మణ్ కుమార్‌తో ఏకాంతంగా గడిపిన దృశ్యాలను రికార్డు చేసిన మరో ప్రొఫెసర్ ఆమెను లైంగికంగా లోబరచుకునేందుకు ప్రయత్నించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపైనా విచారణ జరపాలని యూనివర్సిటీ విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు..

# శ్రీనివాస కల్యాణంకు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఎర్రావారిపాళెం మండలం కోటకాడపల్లి ఎస్టీ కాలనీలో శనివారం సాయంత్రం జరిగిన శ్రీనివాస కల్యాణంకు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. పీలేరుకు చెందిన గురుస్వామి రమణరాజు ఆధ్వర్యంలో గోవింద మాల దారణ చేసిన 50మంది భక్తులు స్వామి వారికి కల్యాణం జరిపించడంతో పాటు అఖండ భజన చేయడంతో వారి ఆహ్వానం మేరకు హర్షిత్‌రెడ్డి అక్కడకు వెళ్లి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. గోవింద మాల దారణ చేసిన భక్తులతో కలసి కొంత సమయం దేవుడి నామాలు జపిస్తూ భజనలో పాలు పంచుకున్నారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ గోవింద భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశికి ముందుగానే మాల దారణ చేసి స్వామి దర్శనార్థం వెళ్లడం అదృష్టమన్నారు. దేవదేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని, యువతలో భక్తితత్వం పెరగడం వల్ల చెడుకు దూరమై మంచి మార్గంలో నడిచేందుకు అవకాశం కలుగుతుందని సూచించారు. గోవింద మాల దారణ చేసిన భక్తులు అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన 10.17 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

## పేట రూరల్ ఎస్సై రాముడు



**నేటి సాక్షి, నారాయణపేట, డిసెంబర్ 6 :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు సాయంత్రం 6 గంటల సమయంలో బొమ్మను పాడు గ్రామంలో బుడ్డ నోళ్ళ చిన్న బుడ్డప్ప ఇంట్లో అదే గ్రామానికి చెందిన బాలప్ప అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్కా సమాచారంతో రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించగా అట్టి పిడిఎస్ రైస్ 10.17 క్వింటాళ్ల ఉన్నదని బాలప్ప పై డిటి పంచనామానంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్సై రాముడు తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఇతరులు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించారు.

# భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- ప్రజా జీవితంలో ఒక మహోన్నత నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. వైయస్ జగన్



**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :–: భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. నిజమైన దేశ నిర్మాణమంటే ప్రజలకు అవకాశాలు, హక్కులు, గౌరవం ఇవ్వడమని వాటిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితో అణగారిన వర్గాల ఆశలను రాజ్యాంగంగా మలిచిన దార్శనికుడంటూ అంటూ వైఎస్ జగన్ కొనియాడారు. ప్రజా జీవితంలో ఒక మహోన్నత నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడనీ, ఆయన "భారతరత్న" భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి ఆయన ఉన్నత ఆశయాల నెరవేర్పు కై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైయస్ జగన్ కోరారు. బీఆర్ అంబేద్కర్‌ను సమానత్వం, సాధికారత, సామాజిక న్యాయంకు ప్రతీకగా భావిస్తూ వైయస్ఆర్‌సీపీ హయాంలో వైఎస్ జగన్ గౌరవిస్తూ పలు కార్యక్రమాలు చేపట్టారు. అంబేద్కర్ స్ఫూర్తిని ప్రతిబింబించే విధానాలను ఏపీలో అమలు చేశారు. విజయవాడలో స్వరాజ్ మైదానంలో స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ పేరుతో ఏకంగా 206 అడుగుల ఎత్తైన భారీ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించారు. ప్రపంచంలోనే ఇది అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం కావడం గమనార్హం. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ స్మృతి వనాన్ని నిర్లక్ష్యం చేస్తూ అంబేద్కర్‌ను అవమానిస్తోంది. నిర్వహణ భారం పేరిట ప్రైవేట్‌వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలు చేస్తోంది.

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**నేటి సాక్షి,నారాయణపేట డిసెంబర్ 6 :** భారత రాజ్యాంగ రూపశిల్పి ప్రపంచ మేధావి దేశం గర్వించదగ్గ మహో న్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మరికల్ మండలం కోఆర్డినేటర్ జే.మానస అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జే.మానస మాట్లాడుతూ భారత రాజ్యాంగం వ్యక్తిగత పౌరులకు విస్తృత శ్రేణి పౌర స్వేచ్ఛలకు హామీ ఇస్తుందని అన్నారు. వాటిలో మత స్వేచ్ఛ, అంటరానితనాన్ని నిర్మూలించడం మరియు అన్ని రకాల వివక్షతలను నిషేధించడం వంటివి ఉన్నాయని తెలిపారు. మహిళలకు విస్తృతమైన ఆర్థిక మరియు సామాజిక హక్కుల కోసం వాదించిన మంత్రులలో అంబేద్కర్ ఒకరు, మరియు షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర వెనుకబడిన తరగతుల సభ్యులకు పౌర సేవలు, పాఠశాలలు మరియు కళాశాలలలో ఉద్యోగాల రిజర్వేషన్ల వ్యవస్థను ప్రవేశపెట్టడానికి అసెంబ్లీ మద్దతును పొందారని అన్నారు. ఈ చర్యల ద్వారా భారతదేశ శాసనసభ్యులు భారతదేశంలోని అణగారిన వర్గాలకు సామాజిక-ఆర్థిక అసమానతలను మరియు అవకాశాల కొరతను నిర్మూలించాలని ఆశించారు అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ కె.రాములు, మండల్ కోఆర్డినేటర్ జే.మానస, మరియు యూత్ కోఆర్డినేటర్ ఏ.కవిత, బీఎస్పీ మండల్ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, ఏం.రాజు, ఉపాధి కూలీలు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొనారు.

# ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి పాదయాత్ర

- ఆకేపాడు నుండి ఒంటిమిట్ట వరకు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి పాదయాత్ర..
- సంఘీభావం తెలిపిన యాంకర్ శ్యామల..




**నేటి సాక్షి పత్రిక పాత్రికేయులు శర్మ, అన్నమయ్య జిల్లా, డిసెంబర్ 06 :** అన్నమయ్య జిల్లా :–: ఆకేపాడు నుండి ఒంటిమిట్ట వరకు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి పాదయాత్ర చేపట్టిన సందర్భంగా ఆయన చేస్తున్న పాదయాత్రకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి శ్యామల సంఘీభావం తెలిపారు.

## అన్నమయ్య కాలిబాటను నిషేధించిన కూటమి ప్రభుత్వంపై శ్యామల కామెంట్స్..

అన్నమయ్య కాలిబాటను నిషేధించిన కూటమి ప్రభుత్వంపై శ్యామల కామెంట్స్ చేశారు. 23 సంవత్సరాల నుండి అన్నమయ్య నడియాడిన కాలిబాట ద్వారా తిరుమలకు ఎన్నో మార్లు రాజంపేట శాసనసభ్యులు ఆకెపాటి అమర్ నాథ్ రెడ్డి పాదయాత్ర చేపట్టిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని 23 సంవత్సరాలుగా అమర్ నాథ్ రెడ్డి చేస్తున్న పాదయాత్రకు ఏ పార్టీ అడ్డు చెప్పలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టిన ఏడాదిన్నరలోనే తిరుమల పాదయాత్రకు అడ్డు చెప్పడం ఎంతవరకు సబబని ఆమె ప్రశ్నించారు.

## అన్నమయ్య నడక మార్గంలో ఆంక్షలు..

ఈ అన్నమయ్య నడకమార్గంలో ఆంక్షలు విధించడం హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని ఆమె ఆరోపిస్తూ ఒక్క అమర్ నాథ్ రెడ్డికే కాకుండా, అన్నమయ్య మార్గంలో వెళ్లే భక్తుల మనోభావాలను కూడా దెబ్బ తీస్తోందని శ్యామల మండిపడింది. గత ఎన్నికల ప్రచారంలో అన్నమయ్య కాలిబాటను అభివృద్ధి చేస్తానన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ రాజంపేట వాసులకు ఓ మాట ఇచ్చారు. అధికారంలోకి రాగానే అన్నమయ్య నడియాడిన కాలిబాటను అభివృద్ధి చేస్తానని చెప్పిన పవన్ కళ్యాణ్ అభివృద్ధి చేయకపోగా చెప్పిన వాగ్దానాలు ఊసే లేకుండా చేశాడని ఆమె మండిపడ్డారు. ఎన్నికల ప్రచారమప్పుడు దేవుడు కావాలి. ఎన్నికల అనంతరం దేవుడు అవసరం లేదా..కూటమి నాయకులు ఎన్నికల్లో గెలవడానికి దేవుడిని ఉపయోగించుకుంటారు గెలిచిన తర్వాత తమ రాజకీయాల కోసం దేవుడిని వాడుకుంటారు. కేవలం అమర్ నాథ్ రెడ్డి తిరుమల పాదయాత్ర ఆపేందుకే పులుల వంక సాకు చూపి అన్నమయ్య కాలిబాటకు ఆంక్షలు విధించారని శ్యామల మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ కొమరం పులి సినిమాలు చేసి ఉండొచ్చు గాని, అన్నమయ్య కాలిబాట విషయంలో పిఠాపురం పిల్లిగా హరిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. ఇప్పటికే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి కీర్తిని, పవిత్రతను అనేకసార్లు దెబ్బతీస్తున్న కూటమి నేతలు ఈ పాదయాత్రను ఆపి హిందువుల మనోభావాలను మరింత దెబ్బతీశారని ఆమె మండిపడ్డారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కక్షతో అన్నమయ్య కాలిబాటను కూడా కూటమి ప్రభుత్వం నిషేధించిందని హైందవ ధర్మంపై వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డికి అపారమైన నమ్మకముందని దీనిని నిదర్శనంగా చూపిస్తూ వైఎస్ఆర్ సీపీ హయాంలో అనేక హిందూ దేవాలయాలను నిర్మించి, పునరుద్ధరించిన ఘనత కేవలం ఒకే ఒక వ్యక్తి ఆ వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డినని శ్యామల అన్నారు. దేవుడు ఎక్కడైనా ఉంటాడనే నమ్మకంతో అమర్ నాథ్ రెడ్డి గోవింద దీక్షను విరమించేందుకు, ఒంటిమిట్ట కోదండ రామస్వామి సన్నిధికి పాదయాత్ర చేస్తున్నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# మండల అభివృద్ధి కోసం ఒకటైన ఆయా గ్రామాలు

## రెండో విడత ఏకగ్రీవాలు 18..

**నేటి సాక్షి,నల్లబెల్లి, డిసెంబర్ 06:** నల్లబెల్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండో విడత సర్పంచ్ బరిలో ఉండేటోళ్లు, ఏకగ్రీవల రూపంలో పల్లె పీఠం దక్కించుకున్నోళ్లు ఎవరన్నది క్లారిటీ వచ్చింది. పంచాయతీ ఎలక్షన్లో భాగంగా రెండో విడత సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్ ప్రక్రియ నవంబర్ 30 నుంచి ప్రారంభమైంది. స్క్రూటీంగ్, ఉపసంహరణ అనంతరం శనివారం రాత్రి ఫైనల్ బరిలో ఉండే వారేఎవరో అధికారులు తెలిపారు. నల్లబెల్లి మండలం లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మొత్తం 18 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ పదవికి మొత్తం 172 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, అందులో 82 మంది అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 90 మంది అభ్యర్థులు సర్పంచ్ పదవికి బరిలో నిలిచారు. మండల పరిధిలోని 252 వార్డులలో 18 వార్డులు ఏకగ్రీవం కాగా, మిగిలిన 234 వార్డులలో 99 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 546 మంది అభ్యర్థులు వార్డు సభ్యుల ఎన్నికల్లో పోటీలో కొనసాగు తున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన 18 వార్డుల వివరాల్లో నల్లబెల్లి మండల కేంద్రంలో 12వ వార్డు,మూడు చెక్కలపల్లి గ్రామంలోని మొత్తం 10 వార్డులు ఏకగ్రీవం కావడం విశేషం. రామతీర్థం గ్రామంలో 3, 5, 7వ వార్డులు, గుండ్లపహాడ్‌లో 3వ వార్డు, బజ్జి తండాలో 5వ వార్డు, కొండాపూర్‌లో 2వ మరియు 8వ వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఈసారి నల్లబెల్లి మండలంలో అధిక సంఖ్యలో ఏకగ్రీవాలు నమోదవడంతో గ్రామీణ ప్రజల్లో ఎంపికైన ప్రజాప్రతినిధులపై నమ్మకం స్పష్టమవుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.